(Registered No. 1118)

విడిపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder
K. NAGESWARA RAO

ANDHRA PATRIKA

Editor
S. SAMBHU PRASAD

Vol. 28 ★ మదరాసు 4-6-41 బుధవారము MADRAS, WEDNESDAY JUNE 4, 1941 ★ No. 64

314958

కావలెను

కృష్ణాజిల్లాలో రూ 30-2½-50 ల జీతము పై 30 మంది కాన్వాసింగు ఏజంట్లు కావలెను. రూ 50/-లు ఖాతాలపూర్వముగా పెట్టబడిపెట్టవలెను. వివరములకు సుబ్రహ్మణ్యంగారు బి. ఎ. బ్రాంచిమానేజరు ఇండియన్ ఇన్వెస్ట్‌మెంటు ట్రస్టు లిమిటెడ్, ఎలకుర్రుపోస్టు, (Via) గుడివాడ వల్లేరునకుగాని, ఒట్టపాలెం హెడ్డాఫీసునకుగాని, రెండణాలచీట్లతో వ్రాసుకొనుడు.

నోటీసు

"లోబ్యాక్ వార్డ్సు మేనేజిమెంటులో నున్న విశాఖపట్నం జిల్లా సాలూరు యెస్టేటు యిలాకా ఫారెస్టు రైట్సు, సంతలు సత్తన్న 1351 ఫసలీకి పార్వతీపురం సబ్‌కలక్టర్ & యెస్టేటు కలక్టరువారివలన తే 15-6-41 దీని మధ్యాహ్నము 3 గంటలకు సాలూరులోను తే 16-6-41 దీని మధ్యాహ్నము రెండుగంటలకు మస్కువ మకాంలోను వేలం వేయబడును. గాన కావలసినవారువచ్చి సాధ వచ్చును. వివరములకు, యెస్టేటు మేనేజరు: సాలూరు— అని వ్రాయవలెను.

ప్రకటన

బెంగాల్ నాగిపూర్ రైల్వే కంపెనీ లిమిటెడ్.

(ఇంగ్లండులో ఇన్‌కార్పొరేటు కాబడినది)

టిక్కెట్లు లేకుండ ప్రయాణము చేయుట

టిక్కెట్లుగాని, సరియైన టిక్కెట్లుగాని లేకుండ ప్రయాణముచేయు ప్రయాణీకుల విషయములో 1890 యిండియన్ రైల్వే ఆక్టు 9 కి సంబంధించిన సవరణలు, కొత్త నిబంధనలు యిప్పుడు చట్టములుగా చేయబడినవని ప్రజలకు యిందుమూలమున ప్రత్యేకముగా తెలుపడమైనది. అట్టి నేరములకు యిప్పుడు యెక్కువ శిక్ష విధించుటకు వీలుకలదు.

మార్పులను తెలియజేయు కాగితములు (పోస్టర్లు) అందరికి తెలియునటుల స్టేషనులయందు ప్రదర్శింపబడినవి.

చట్టమున కొత్తగా సవరించిన సెక్షనుల అచ్చుప్రతి కావలసియున్నవారు రిజిస్ట్రిక్టు ఆఫీసులకు దరఖాస్తులు పంపినచో కంపెనివారు సంతోషపూర్వముగా సప్లయిచేయగలరు.

శ్రీదుర్గాకళామందిరము

బెజవాడ.

30-5-41 శుక్రవారం

మొదలు

శ్రీ రాజరాజేశ్వరీ వారి

క్రొత్త మొదటి తెలుగు టాకీ

తల్లిప్రేమ

మిస్ పి కన్నాంబ, సి. యస్. ఆర్. ఆంజనేయులు, ఎ. హేమలత, వగైరా.

బ్రిటిషు మూవీటోను వారి తెలుగు వార్తాఫిల్ము చూపబడును.

MENSO

మెన్‌సో ఎంతకాలము నుంచి బహిష్టకాకుండిననుసరే, చక్కపరచును. రూ 2/-లు, లిబర్టీ—సుఖదాయకమైన సంతాన నిగ్రహము. రూ. 2/-

Dr. C. Bhattacharjee H. M. D.
40 యేండ్ల అనుభవము
122, Harish Mukherjee, Road,
Calcutta. Phone—South—2467.



శ్రీమదాంధ్రవాల్మీకిరామాయణము

టీకాతాత్పర్యసహితవ్యాఖ్య

మందరము.

రచయిత
ఆంధ్రవాల్మీకి శ్రీ వానిలికొలను సుబ్బారావుగారు

బాల కాండ	క్యాలికోబైండు	6-8-0
అయోధ్యకాండ	,,	7-8-0
అరణ్యకాండ	,,	4-0-0
కిష్కింధకాండ	,,	3-8-0
సుందరకాండ	,,	4-0-0
యుద్ధ కాండ	,,	5-0-0
ఉత్తర కాండ	,,	4-0-0

వేంకట్రామ అండ్ కో.
బుక్‌సెల్లర్సు & పబ్లిషర్సు మొగల్రాజపురం—బెజవాడ.

"HERMES"
SACCHARINE
In its New Patent Package

స్టాకు సిద్ధముగానున్నది.
వివరములకు వ్రాయుడు
సోల్ యేజంట్లు
దాదా సేట్, పాండుచేరి.

శ్రేష్ఠమైన
కాఫీ, కాఫీపొడరు,
టీ & నువ్వులనూనె.
వివరములకు వ్రాయుడు:—
పతి కాఫీవర్క్సు, గుంతకల్

వసంతకుసుమాకరము

రసాయనము. స్త్రీపురుషరోగములకుమంచిది
తు 1 కి రూ 30
ఆర్షరసాయనశాల, ముక్త్యాల

గుడ్డలు ఉతుకుటకు శ్రేష్ఠమైన సబ్బు

మైసూరు గుడ్డల సబ్బు

మైసూరు గుడ్డలసబ్బు అపాయము లేనిది. త్వరగా మురికిని పోగొట్టును, చౌకయైనది. అది బాసుగా శుభ్రము చేయును—ఆయినను, అది సున్నితమైన బట్టలకు సైతము అపాయము కలిగించదు. మరియు చాలా కాలము వరకు ఉపయోగపడును.

గుడ్డల సబ్బు

గవర్నమెంటు సోప్ ఫ్యాక్టరీ, బెంగుళూరు.

అశ్విన్

ఎల్లరకు సులభముగా తెలియునట్లు, ఇంగ్లీషు, తెనుగు, హోమియోపతి, బయోకెమిస్ట్రి, ప్రకృతి చికిత్సావిధానములనుగూర్చి విపులముగా వ్రాయబడిన వైద్యగ్రంథము. మూడుభాగములు కలసి రు 8-0-0 లు. తగ్గింపుధర రు 6-8-0 లు. ఒకరూపాయిని ముందుగా పంపువారికి వి. పి. చార్జీలు వుచితము. ఎడ్రస్సు:— డాక్టర్ బ్రదర్సు, చేబ్రోలు, C/o పోష్టుమాష్టరు, తాడేపల్లిగూడెంతాలూకా పశ్చిమగోదావరి.

జాతీయ భీమా కంపెనీలలో

మహాబీర్

ఇన్సూరెన్సు కంపెనీ లిమిటెడ్

(హెడ్డాఫీసు, కలకత్తా.)

భద్రమైన పంథ

తగ్గు ప్రీమియం రేట్లు,
బాలుర విద్య, బాలికల
వివాహమునకు
వలయు భీమాపద్ధతులు,

ఆర్గనైజర్లకు, ఏజెంట్లకు మంచి అవకాశములు కలవు.

మా బ్రాంచి మేనేజరుగారు జూన్ నెల రెండవ వారములో తెనుగు జిల్లాలలో కేంద్రస్థానములకు రానై యున్నారు. ఆర్గనైజర్లగా స్పెషల్ ఏజంట్లుగా చేరగోరువారు వెంటనే మాకు వ్రాయగోరెదము.

వివరములకు:

తూ॥ వ॥ గోదావరిజిల్లాల ఆర్గనైజరు,
అండే జేవరాయశెట్టిగారు,
పవరుపేట, ఏలూరు.

మద్రాసు బ్రాంచి మేనేజరు:—
అ॥ వెంకటనర్సు, బి. ఏ. బి. యల్.
6, సుంకురామశెట్టివీధి, జి.టి. మద్రాసు.

WANTED

WANTED AGENTS ON COMMISSION or pay Rs. 30/- for our renowned "JYOTSNA" Toilet Products, Swaraj Soap Factory, 16/2 G. Dover Lane, Calcutta.

ఘనసార చందిని

శరీరోగమునకు వజ్రాయుధము. ఎరుపు, తెలుపు, పసిమి మొదలగు అంటు శరీరోగములను స్త్రీల కుసుమవ్యాధులను ఖండించును, సీసా 1-కి రు. 1-4-0 పోస్టేజి. ప్రత్యేకం, ఆనుపానమునకుచందిని అత్తరుసీసా రు 0-8-0

పి. శి. ఏ. అండు కంపెని,
ఆయుర్వేదసమాజం పెరిదేపి, నెల్లూరుజిల్లా.
నెం. (8)

మద్రాసు కార్పొరేషన్

ఎన్నికలు – క్యాజుయల్ – జనరల్ సీట్లు – నామినేషనులు – ప్రకటన

నిబంధనలలోని 4-వ రూలుప్రకారము మద్రాసు కార్పొరేషనుకు 40 జనరల్ సీట్లయొక్కయు నిమ్నజాతులకు ప్రత్యేకింపబడిన 3 సీట్లయొక్కయు యెన్నికలను జరుపు విషయములో 2, 7, 8, 12, 14, 15, 16, 19, 26, 29, 33, 36, 37, 38, 39 డివిజనులకు 1941 సం॥రం జూన్ 23-వ తేదీ జరుగనున్న యెలెక్షనులలో సక్రమముగా నున్నట్లు కనపడుచున్న నామినేషనుల జాబితా దిగువ ప్రకటింపబడినది.

పూర్తిపేరు	తండ్రి, భర్త లేక కార్న్‌వాస్ పేరు, ఉద్యోగము.	నివాసము	నామినేటు చేయబడిన డివిజను	నామినేటు చేయబడిన సీటుయొక్క స్వభావము (జనరల్ లేక నిమ్నజాతులు)
దేవశిఖామణి	రావుసాహెబ్ వి. మన్మథం నాయకర్, అడ్వకేటు	46, మన్నార్‌సామికోయిల్ వీధి, రాయపురం	2	జనరల్
యస్. జేవరత్నం	నటేశచెట్టియార్ W. S.	7, మునియప్పచెట్టి లేన్ రాయపురం	2	జనరల్
యు. కృష్ణారావు	యు. రామారావు మెడికల్ ప్రాక్టీషనరు	69, లాడర్స్‌గేట్‌రోడ్	7	జనరల్
సి. పద్మనాభనాయుడు	సుబ్బాయులునాయుడు సి. ల్యాండ్‌లార్డు అండ్ మర్చంటు	93, కోరల్‌మర్చంటు వీధి	8	జనరల్
యం. యస్. సుబ్రహ్మణ్యఅయ్యర్	సుందరంఅయ్యర్, ఆథర్ అండ్ జర్నలిస్టు	160, తంబుచెట్టివీధి	8	జనరల్
పి. బి. కాళహస్తిచెట్టి	బాలసుబ్రహ్మణ్యంచెట్టి, ఆఫీసుయేటెడ్ ఏజన్సీస్ ఉద్యోగము	26, ఆదియప్పనాయక్‌వీధి (ప్రస్తుతము, 23, నారాయణ మొదలివీధి)	12	జనరల్
సత్రసాల వేంకటరామన్	యస్. వెంకటరాఘవులుచెట్టి, భూఖామధారు	10, గోవిందప్పనాయక్‌వీధి	12	జనరల్
సి. మోహనరంగ మొదలియార్	సి. టి. కూరేశమొదలియార్, జనరల్ కంట్రాక్టరు	16, పెరియనాయకర్‌వీధి	14	జనరల్
యం. రాధాకృష్ణన్	వెంకటరత్నంపిళ్లై, అడ్వకేటు	9, మౌలి ఫెంట్‌గేట్‌వీధి	14	జనరల్
పి. యస్. భాష్యంచెట్టి	పి. వి. కే. చెట్టి, కెమిస్టు	105, పైనియప్పనాయక్‌వీధి	15	జనరల్
హరిదాస్ గిర్ధర్‌దాస్	గిర్ధర్‌దాస్ చతుర్భుజదాస్, మర్చంట్ అండ్ బ్యాంకర్	459, మింటుస్ట్రీటు	15	జనరల్
యం. కే. మన్మథంచెట్టి	కృష్ణస్వామిచెట్టి, ఇంగ్లీషు లెక్చరర్, పచ్చయప్పాస్ కాలేజి, మద్రాసు.	318, తంబుచెట్టివీధి	15	జనరల్
లాల్‌దాస్ గోవిందదాస్	దివాన్‌బహదూర్ గోవిందాస్, మర్చంటు	459, మింటుస్ట్రీటు	16	జనరల్
రాజాబాదర్‌పిళ్లై	పరాంకుశపిళ్లై యస్. భూస్వామి అండ్ బ్యాంకరు	67, వరదాముత్తియప్పన్‌వీధి	16	జనరల్
టి. డి. కన్నయ్య	దొరసామి నాయుడు, చీఫ్ ప్రూఫ్ యెక్జామినర్, "స్వదేశమిత్ర"	1, అవధానం పాపియర్ సెకండ్ లేన్ చూళ	19	జనరల్
డి. కే. కన్నప్పమొదలియార్	డి. కన్నియప్ప మొదలియార్, మర్చంటు	13, వరదాచారి లేన్ చూళ	19	జనరల్
టి. సుందరరావునాయుడు	రావుబహదూర్ టి. వరదరాజులునాయుడు, అడ్వకేటు	47, హారిస్‌రోడ్, పురుస్వేట	26	జనరల్
టి. వెంగల్వరాయన్	టి. మాణిక్యవేలు మొదలియార్ అడ్వకేటు	11, నంబులియార్ స్ట్రీట్, (పాత అడ్రెసు 3, ముత్తుకృష్ణన్ స్ట్రీట్, జి. టి.)	29	జనరల్
సి. జి. రామచంద్రన్	సి. ఏ. గోవిందస్వామినాయుడు, కమీషన్ యేజంటు	17, మాంగాడుస్వామిఅయ్యర్‌వీధి	29	జనరల్
యస్. గణేశన్	పి. సుందరంఅయ్యర్, పబ్లిషర్ యెడిటర్, "స్వతంత్రసంగు"	8 సి. పైక్రాఫ్ట్సురోడ్	33	జనరల్
జగన్నాథదాస్	నరసింహదాస్, అడ్వకేటు	108, వీరరాఘవ మొదలిస్ట్రీట్	33	జనరల్
టి. ఏ. శ్రీనివాసాచారి	నరసింహాచారి, అడ్వకేటు	43, మాడవీధి స్ట్రీట్, ట్రిప్లికేన్	33	జనరల్
డాక్టర్ పి. మార్తాండంపిళ్లై	పి. కేశవపిళ్లై, మెడికల్ ప్రాక్టీషనరు	83, బజార్‌రోడ్, రాయపేట	36	జనరల్
కే. సుబ్రహ్మణ్య అయ్యర్	యస్. కృష్ణస్వామి అయ్యర్, జర్నలిస్టు అడ్వర్‌టైజుమెంటు కన్‌సల్టెంటు	8, లీనార్డువీధి, రాయపేట	36	జనరల్
యస్. వి. నారాయణఅయ్యర్	సీతారామన్, అడ్వకేటు	55, పిరపెరుమాళ్ మొదలిస్ట్రీట్	37	జనరల్
పి. బి. అనంగరాచారి	పి. బి. శఠగోప రామానుజాచారి, మెడికల్ ప్రాక్టీషనరు	8, సర్ మహమ్మద్ ఉస్మాన్‌రోడ్	38	జనరల్
కే. సోమసుందరం	కృష్ణపిళ్లై, లిథోగ్రఫీ పోస్టల్ ఆఫీషియల్	6, నానారావునాయుడు వీధి	38	జనరల్
టి. గురువప్పనాయుడు	టి. రామస్వామి నాయుడు, ఫర్నీచర్ సప్లయర్	7, అవధానం పాపియర్ సెకండ్ లేన్	39	జనరల్
యి. కృష్ణఅయ్యర్	ఈశ్వర అయ్యర్, అడ్వకేట్	26, చిత్రకులం ఈస్టువార్డ్ స్ట్రీట్	39	జనరల్

మద్రాసు కార్పొరేషన్
రివిన్యూ డిపార్టుమెంటు,
మద్రాసు, 4-6-1941.

సి. యస్. గోవిందపిళ్లై,
ఆఫీషియేటింగ్ కమీషనరు, సి. యం.

హిందూస్తాన్ యైర్‌క్రాఫ్టు, లిమిటెడ్.,

బెంగుళూరు.

నిపుణులగు పనివారలు కావలెను

యంత్ర కర్మాగారములలో అనుభవముగల అభ్యర్థులు, జూన్ నెల 7-వ తేదీ శనివారం, 8-వ తేదీ ఆదివారం, 9-వ తేదీ సోమవారం, ప్రతి రోజు ఉదయము 9 గంటలనుండి సాయంత్రము గం. 5 లవరకు మద్రాసు వై. యం. సి. ఎ. భవనమువద్ద ఎ. సి. మునిరత్నంగారిని కలిసికొనవచ్చును.

ప్రకటన

భీమవోలు, గుండుగొలను, పంగిడిగూడెం, ద్వారకా తిరుమల మరియు పరిసరగ్రామములలో మా ఆంధ్రదిన, సచిత్రవార, భారతీ మాసపత్రికలను వారి స్వంతబాధ్యతపై విక్రయించుటకు భీమవోలు కాపురస్తులైన శ్రీ పుసికిలి సీతారామరాజుగారిని మా న్యూస్ వెండరుగా 2-6-41 తేదినుండి నియమించినాము.

మేనేజరు,
ఆంధ్రపత్రిక.

Allenburys Glycerine & Black Currant PASTILLES

మీ గొంతుకకు అలెంబరీస్ పాస్టిలెస్ మీడుము.

P8. I. 37

చెవుడు

అద్భుతనూతన వైజ్ఞానిక శోధన

మా బధిరతాహరణ తైలము చెవికి సంబంధించిన అన్ని రకముల బాధలకు గుణమిచ్చును. చెవిపుండు, భయంకరమయిన పోటు, చీము, గుడుగుడు, నొప్పి, చెవుడు-సగముగాని పూర్ణముగా గాని—తీసివలన గాని, జ్వరమువలనగాని ఏర్పడినది - ఈ మొదలైనవి ఈ అద్భుతౌషధమువలన నివారణ అయి వందలకొలదిజనులు మొదటిమాదిరిగానే వినగలుగుచున్నారు. తృప్తిగాకపోతే డబ్బు వాపసు ఈయబడును. వెల రూ. 2

మూలవ్యాధి

ఒక యోగిపుంగవుని ఔషధరాజము

రక్తము కారుచున్నను, లేకపోయినను, కొత్తదైనను దీర్ఘకాలముదైనను, లేక లోపలి భాగములనున్నను ఎట్టిస్థితిలోనైన అర్శ-మూల ఒకసారి పూసినచో మూలవ్యాధికి పనిచేయును. బాగ, దురద, మంట, చీము, నెత్తురుకారుట ఆగిపోవును. మూడుదినములలో మూలశంఖు గాని, భగందరముగాని శస్త్రచికిత్మ లేకయే కుదురును. లేనిచో, సొమ్ము వాపసు. ఖరీదు రూ. 2

భగరోగము
(GONORRHEA)

మూత్రద్వారములో మంట, పోటు, భరింపరానిబాధ, బొట్టుబొట్టుగా మూత్రముపడుట, మూత్రముతో రక్తముపడుట, వాపు చీము కారుట, బట్టపైన ఎరుపు, పచ్చమరకలు, కొత్తగాగాని దీర్ఘకాలముగా గాని ఉన్నరోగము—వీటి అన్నిటికి 'గోనోకోహినూరు' దివ్యౌషధము. ఒక్క వారములో సంపూర్ణ గుణమిచ్చును. మొదటి సారికే అద్భుతమైన గుణము కనబడును. అట్లా లేకపోతే ఖరీదు వాపసు ఈయబడును. వెల రూ. 2

AROGYA SADAN,
Durga Devi Road (Kumbarwada) Bombay 4.

—సోపు—

చర్మపు మహత్యం ఇంటింటా తెలిసినగాని దేశానికి ముక్తి లేదు.

'చర్మపు సబ్బు' ఇంటింటా వాడినగాని దేశానికి మోక్షం లేదు.

South Indian SOAP WORKS MADRAS

Sole Agents: ఆంధ్ర పత్రికా కార్యాలయం
టి. నారాయణదాసు & సన్స్
ఫిబ్రవరి — [illegible]

నిజాంరాష్ట్రంలో ఆంధ్రోద్యమము

ఆంధ్రమహాసభవారు సాధించిన విషయాలు

చిలుకూరు మహాసభలో సన్మాన సంఘాధ్యక్షులు శ్రీ వేది గోపాలరెడ్డిగారి ప్రసంగం

నిజాంరాష్ట్ర రైతుసమస్యల వివరణ

చిలుకూరు, జూన్ 3:—

చిలుకూరులో నేటిదినము జరిగిన నిజాంరాష్ట్ర అష్టమ ఆంధ్రమహాసభ అధ్యక్షునకు ప్రతినిధులకు స్వాగతమొసగుచు సన్మానసంఘాధ్యక్షులు శ్రీ వేది గోపాలరెడ్డిగారు గావించిన ప్రసంగమునందలి ముఖ్యభాగములీ దిగువ ప్రకటింపబడినవి:

ఆంధ్రోద్యమము-మహాసభా ఉద్దేశములు

ఈ ఆంధ్రోద్యమము ఆరంభమై ఇప్పటికి ఇంచుమించు 20 సం॥ లైనది. అది మహాసభ రూపమున ప్రచారముజరుపుచుండి సుమారు 10 సం॥ లైనది. ఇట్టి ఉద్యమము ప్రథమమున రాజధానియందు ఆరంభమై రాయరాయ జిల్లా తాలూకా మరియు గ్రామాదులయందు స్థానమునొందినది. ఇప్పటికి మన ఆంధ్రదేశమునందు మొత్తం 42 ఆంధ్రజనసంఘము లేర్పడి ప్రచారముచేయుచున్నప్పటికి కూడ కొందరి మన ఆంధ్రులకు ఆంధ్రోద్యమము, ఆంధ్రమహాసభ యనగా నేమి? దాని ఉద్దేశ మేమి? తెలియకున్నయది. ఇది మిగుల శోచనీయము. మన ఆంధ్రసోదరులు కొందరు ఇంకను అజ్ఞానమను నిద్రనుండి మేలుకొనక పోవడము మన ఆంధ్రదేశముయొక్క దురదృష్టమని చెప్పవచ్చును. ఇట్టి అజ్ఞానమను నిద్రనుండి మేల్కొల్పి ఆంధ్రుల అన్ని తీరుల అభివృద్ధికి పాటుపడుటయే ఆంధ్రోద్యమముయొక్క ముఖ్య ఉద్దేశము. సంకుచిత భావమున కొందరు సరకులేక కొందరు ఆంధ్రోద్యమమువలన గల్గినలాభ మేమని నాతో ప్రశ్నించినారు. అందుకు ఈ ఆంధ్రోద్యమమున దేశమునకు కలిగిన కొన్ని లాభములను నాకు సర్తు ఉన్నంతవరకు వివరించుచున్నాను:—

ఉద్యమ ఫలితాలు

1. జేరుబావులి భూములకు 3 సం॥ ముల నుంచి రు 1 కి రు 0॥-2-0 వంతున మాఫీ ఏర్పడె యన్యబడుచున్నదో అది తప్పక ఈమహాసభ కృషిఫలిత మని యెంచవలసినది. ఈమాఫీ ముందు స్థిరరూపము దాల్చనున్నది.

2. మొత్తము భూములకు రు 1 కి రు 00 (0-4-0) చొ॥ ధారాతగ్గవలయునని ఈసభా పక్షమున ప్రయత్నము జరిగి యిప్పుడు దాని తీర్మానమును గురించి ప్రభుత్వపక్షమున ఒక కమిటి ఏర్పడి తీర్మానముచేయుచున్నది. అది అంగీకారమునకు రాగల ఆశ గలదు.

3. వర్గకసోదరులవంతు లాగిపోయినవి.

4. హరిజనులకు ప్రతిఫలములేని బేగారి తప్పినది.

5. జమాబంది రకాల మురాఫాకారకరసుము అదాలతు, తల్బాన, మరియు టప్పాటికట్లు తీసుకొనవలదని ఈ ఆంధ్రమహాసభ తీర్మానముచేసి చర్చజరపగ, ప్రస్తుతము టప్పాటికట్లుమాత్రము తీసుకొనవద్దని దయామయులగు ప్రభుత్వమువారు ఆజ్ఞ ఇచ్చియున్నారు. ముందు మిగత టికట్లుగురించికూడా అట్టి ఆజ్ఞ అగునని యాశగలదు. ఇంకా యిలాంటివెన్నో ప్రయత్నములు దేశక్షేమమునకై మహాసభ పక్షమున జరుగుచున్నవి.

ఆంధ్రుల అభివృద్ధిమార్గములు

ఆంధ్రుల అభివృద్ధికి యెన్నియో మార్గములు గలవు. అందు నా దృష్టికి దోచిన కొన్ని ముఖ్యమైన వాటిని వివరించుచున్నాను:—

1. విద్యాభివృద్ధి.
2. వినిమయము.
3. పరస్పరసహాయము.
4. సంఘ సంస్కరణ.
5. గ్రామ పునర్నిర్మాణము.
6. వ్యవసాయం నూతనపద్ధతిపైచేయుట.
7. వాణిజ్యము నభివృద్ధిపరచుట.
8. బావులక్రింది భూములకు తరిరకాలు తీసివేయబడుట.
9. మొత్తము భూములపైన ఇస్వరకతిపయనుసంధిబడిన ధారాలు రు 1 కి 0-4-0 వంతున తగ్గింపబడుట.
10. జమాబంది ప్రస్తుతవిధానమున మార్పు కల్పింపబడుట.
11. కల్లు, సారా, గంజాయి మొదలగు మత్తుపదార్థము లొదలుట.
12. పారిశ్రామికాభివృద్ధి.
13. ఖద్దరుప్రచారము.

గ్రామ పునర్నిర్మాణము

దేశాభివృద్ధికై గ్రామ పునర్నిర్మాణము మరియు మిక్కిలి అవసరమైనది. దాదాపు మన దేశమునందలి అన్ని గ్రామాదులయందు కల్లు అతిమితిలేకుండా నుండుట, పక్షపుల కొడుకు, చుట్టు బొంద వింటికుందరగా చేసిపెట్టుట, పీగులు నక్కగా అంటక సంకరగా మూలలు మూలలుగా నుండుటేకాక పన్నుగానుండుచున్నవి. లోపములు గలవు. పీటికంటి అనారోగ్యకత కలుగుటయేగాక ఆరోగ్యమునకు హానికలుగుచున్నది. గ్రామాదులయందు వైద్యశాలలు లేనికారణమున సకాలమున వైద్యసహాయము కూడా దొరకజాలదు. గ్రామ పునర్నిర్మాణమునకై మన ప్రభుత్వమువారు కూడా మిసల ప్రయత్నపడుచున్నారు. ఈ విషయమునుగూర్చి ఈ గ్రామమున ఈప్రదేశమందే ఇంచుమించు మాసముగోజుల క్రింద గ్రామ పునర్నిర్మాణసభ (తజ్జీమ్ దెహాజల్సా) జరిగియున్నది. గ్రామ పునర్నిర్మాణ విషయ మేలాంటిదిగదా యని, గ్రామస్థులు కొందరు శ్రద్ధగొనినయెడల యిట్టి గుర్తితాము స్వయముగా దూరము జేయవచ్చును. అందుకు ప్రభుత్వమువారుగూడా మనకు సహాయపడుచుండగా మనము దానిచే లాభపడకుండ నుండిన యింతకన్న నందమతి యింకేదియు యుండజాలదు. వైద్యశాలలు, పాఠశాలలు స్థాపించుటకు మాత్రము ప్రభుత్వమువారిచే సహాయము తీసుకొనవలసి యుంటుంది. గ్రామపరిశుభ్రత, పాఠశాల, వైద్యశాలలనుగురించి ఏ గ్రామము లోకల్ ఫండు నకు ఆ గ్రామమునకే వ్యయపెట్టుట న్యాయమైన విషయము. ఒకవేళ తాలూకా, జిల్లా స్థానిక నగరములకొరకు గూడా గ్రామాదుల లోకల్ ఫండు డబ్బునుంచి సహాయము కావలయునన్న ఏదో కొద్దిభాగము మాత్రము ఆస్థానములకై ఇచ్చి మిగత లోకల్ ఫండు డబ్బంతియు ఏ గ్రామముది ఆ గ్రామమునకే వ్యయపెట్టవలసి ఉంటుంది. ఈతీరున మనమందరము ప్రభుత్వమువారిని కోరవలసి యుంటుంది.

వ్యవసాయము

మన ఆంధ్రదేశమున వ్యవసాయమే ముఖ్యవృత్తి యైయున్నది. మన దేశీయుల జీవనములు ఎక్కువగా ఈ వృత్తిపైననే ఆధారపడియున్నవి. అందువలన ఈ వృత్తిని పెంపొందజేయుట ముఖ్యాతి ముఖ్యము. వ్యవసాయమునందు ఎన్నో విధముల అభివృద్ధిజేయుట కవకాశము కలిగి కూడా మన దేశపు రైతులు వెనుకబడుచున్నారు. యిందుకు కారణమేమన మన ఆంధ్రదేశపు రైతులు నూతన పద్ధతులపైన వ్యవసాయముచేయుట, ఎరువులు సిద్ధపరచుట ఎరుంగరు. అందు శ్రద్ధచేయరు. మన రైతులలో ఎక్కువసంఖ్య విద్యావిహీను లుండుట వలన ఆ నూతనవిధానముల గ్రహించు అవకాశము గూడా వారికి లేదు. యిదేగాక సాధారణముగ చిన్నరైతుకు భూమిలేకనో, తక్కువ ఉండినూ పెద్దపట్టేదారు గల వద్ద కౌలుకు తీసుకొనగోరువారు అధికమైనందునా ఘాతతో భూమి కౌలుకివ్వ, అందు సేద్యగాడిను రైతుకేమి మిసలజాలను. మరియు మన దేశపు రైతులు సాధారణముగ వ్యవసాయమునకు పెట్టుబడి అంత సాహుకారువద్ద వడ్డీకో, లేక సాహుకో లెచ్చిపెట్టుచుందురు. ఆ భారము కొంత వీరిని అణచివేయుచున్నది. మన ఆంధ్రదేశపు రైతులలో కొంత సోమరితనము మరియు అశ్రద్ధగూడా ప్రబలియున్నవి. మహారాష్ట్రదేశపు రైతులకలె మన దేశపు రైతులు శ్రద్ధతో కష్టంజేయరు. ఈ కారణమున కొంత మన దేశపు రైతులు వృద్ధికి రాజాలకున్నారు. ఇట్టి లోపములను నివారించుకొనిన మనరైతులు బాగుపడి యితర దేశ రైతులవలె వృద్ధికి రాగలుగుదురు. ఇది మన రైతులు తమ దృష్టియందుంచుకొనవలసిన విషయమైయున్నది. వ్యవసాయాభివృద్ధికొరకై దయామయులగు మన ప్రభుత్వమువారు పాటుబడుచున్నారు. దానితో రైతులు లాభపడుచు చాలని విషయములను హెచ్చించుటకై ప్రభుత్వమువారిని కోరవలసియుంటుంది.

వాణిజ్యము

వ్యవసాయవృత్తి తరువాత మనఆంధ్రదేశమున రెండవతరగతిలో చేరుచున్నది వాణిజ్యము. వాణిజ్యాభివృద్ధిగలదనే దేశాన్నత్య మని చెప్పవచ్చును. వాణిజ్యమునకు ఎక్కువ సంబంధ మితర దేశములతో నుండును. కావున యితర దేశ వాణిజ్య సూత్రము లెరింగి వాణిజ్యముజేయుటకై విద్య నుక్కిలి అవసరము కాని మన దేశపు వర్తకుల భాగము తమ కంటగా నిద్య అవసరములేదని కలదు. యిది వారల పొరపాటు. ప్రస్తుతము వారు ఎంతో వర్తకము చేయగలరనుచున్నారో వారు విద్యావంతులే వినయుల యితరా అంతకన్న మన్నగా చేయగలరును రవిన్నవా రుంగవలసిన విషయము.

బావులక్రింది భూముల తరిరేటు పల్లము రేటు

బావులక్రింది భూములకు తరిధారా తీసుకొనబడుటచే రైతుపైన పెద్ద భారము పడుచున్నది. ఈ భారముచే రైతు దినదినము క్రుంగిక్రృంచి పోవుచున్నాడు. ఈ విషయము గుర్తించి ఇదివరకు జరుగబడిన మహాసభలో విపులముగా చర్చింపబడి ఈ భారమును సత్వరముగా రైతులుండి తొలగింపవలయునని తీర్మానములద్వారా ప్రభుత్వమువారికి విన్నవించుకొనైనది. దయామయులగు ప్రభుత్వమువారును దానిని గ్రహించి ఇప్పటికి (3) సంవత్సరములనుంచి రు 1 కి 0-10-8 చొ॥ మాఫీ యిస్తుయున్నారు. ఇది ముందు శాశ్వతరూపమును దాల్చనున్నది. కాని ఈ విషయమున మనము ప్రభుత్వమును కోరవలసిన దేమనగా సన్ 1317 ఫసలీకి పూర్వపుబావులు ఆగూ కట్టుకు వెలుపల నున్నవాటికే మాఫీ యివ్వబడుచున్నది. అటులగాక ప్రతిజేగు బావులి భూమికి తరి ధారా తీసివేయవలసినది. బావి వపారకము, ముస్తరికా జరియూ ఉన్న భూముల ముస్తరికకు జరియబావి తీసివేసి ఆముస్తరికభూమికి కేవలము పారకం జరియ యేర్పాటుచేయవలసినది. ఈ తీర్పు అగునంత వరకు యిప్పుడిచ్చు మాఫీవిధానము రైతుకంత అనుకూలముగ లేదని చెప్పవచ్చును.

మొత్తము భూములపై రు 1 కి రు 0-4-0 తగ్గింపు

రైతుగుస్థితి దూరము కావలయునని ప్రభుత్వమువారు కడు ప్రయత్నము సలుపుచున్నారు. అందీవిషయము చేర్చి ప్రభుత్వమువారు రు 1-కి రు 0-4-0 చొ॥ ధారా మొత్తం భూములకు తగ్గించినయెడల రైతు తెప్పక బాగుపడును. ఈ విషయమున గత మహాసభలలో గావించిన తీర్మానము ప్రభుత్వమువారికంపగ ప్రజాహితపూర్వకులైన మన ప్రభుత్వమువారి సమస్యను ఒక కమిటీద్వారా విచారించుచున్నారు. దానివలన అనుకూల పర్యవసానము తేలునని ఆశలు కలవు.

ప్రస్తుత జమాబంది పద్ధతి మారుట

ప్రస్తుత జమాబంది విధానమున రైతు మిసల వ్యయ ప్రయాసలపాలగుచున్నాడు. మద్రాసుపద్ధతిప్రకారము మనరాష్ట్రమున గూడా పారకముక్రింది అన్నిభూములజారక (ఖుష్కి)లోచేర్చబడి పారకంతో (తరి)పల్లం అగు భూములపైన ఒక నిర్ణయస్కలప్రకారము తరి ధార తీసుకొనబడునెడల ప్రభుత్వమునకు కార్య సౌకర్యముకల్గుటేగాక రైతులకు క్షేమకరముగా నుండునని నొక్కి వక్కాణించవచ్చును.

కల్లు, సార, గంజాయి మొదలగు మత్తుపదార్థము లొదలుట

కల్లు, సార, గంజాయి మొదలగు మత్తుపదార్థములు మన దేశమున విస్తారముగా వాడు దురభ్యాస మొకటి మెండు కలదు. ఏ మతమునందును యిది ఒప్పదగినదికాదు. దీనివలన మన దేశీయులు పరమ దరిద్రులగుచుండుటేగాక పరుషహీనము, పాపము, మరియు ప్రయాసలకు పాలగుచున్నారు. ఈ దురభ్యాసమును విడనాడుటకు యితర సహాయమవసరము లేకుండ తమంతటతాము దానిని వదలివేయు అవకాశమున్నప్పటికి మన దేశీయులు వాటి దుర్గుణములన్నిటి నెరింగి కూడ వాటిని వదలనందుట దేశముయొక్క దురదృష్టమని నుబింపవలసియున్నది. ఈ దుర్వర్తనము నిరూపించుటకై ప్రభుత్వమువారును కడు ప్రయత్నము సల్పుచున్నారు. అందుపైన గూడా ప్రజలు ఈ పానమును పరిహరించుట లేదు. కావున ప్రజాహితమునుకోరు ప్రభుత్వమువారు వీటి వేలమును గూసివేసినయెడల వారి ప్రయత్నము ఫలితముగాంచి ప్రజా శ్రేయస్సును పొందగలదని నా దృఢవిశ్వాసము.

పరిశ్రమలు

పరిశ్రమలుగూడా దేశాభివృద్ధికి ముఖ్యమనుటకు సందియము లేదు. పూర్వకాలమున మన దేశీయులకవసరమగు వస్తువులన్ని ఇంచుమించుగా మనదేశమునందే సిద్ధమగుచుండెను. అప్పుడు మనదేశముయొక్క ఆర్థికస్థితి బాగుగా ఉండెడిది. ఎప్పుడయితే మన దేశీయులలో నవనాగరికత ఎక్కువై ప్రతివస్తువు విదేశమునది వాడబడెనో అప్పటినుండి ఈ దేశమునకు దీనిచే (3) లోటులు కల్గినవి.

1. పారిశ్రామికుల జీవనాధారము తొలగి వారు దరిద్రదశకు చేరిరి.
2. మనదేశము డబ్బంతా యితర దేశములకర్పితమాయెను.
3. మనదేశము దారిద్ర్య దేవతాధీనమాయెను.

ఇప్పటికిని మనదేశమున పారిశ్రామికులు లేనేలేరు అనుటకు అనేకప్రదేశములు అలాంటివి గలవు. ప్రభుత్వమువారును పారిశ్రామికాభివృద్ధికొయి పాటుపడుచున్నారు. యిట్టి సమయమున మనము ప్రభుత్వ ప్రయత్నమునకు సహాయపడి దేశీయవస్తువులవాడి నారంభించినయెడల ప్రభుత్వమువారి కృషిఫలితముగాంచును. అంతేకాక మనదేశదారిద్ర్యము మారమై ఆర్థికస్థితి బాగుపడి పారిశ్రామికులకు జీవనాధారము ఏర్పడును.

సుఖనిద్ర జెందుటకు రుచికరమైన "ఓవల్‌టిన్" సేవించుడు

పగలంతయు ఆరోగ్యముగా నుండుటకు, రాత్రులందు సుఖనిద్రజెందుటకు "ఓవల్‌టిన్" పుచ్చుకొనుడు. ప్రపంచములో నరముల బలహీనత పోగొట్టుటలోను మరియు మంచి నిద్రపట్టునట్లు చేయుటలోను, శరీర బలము బుద్ధి బలము నిచ్చుటలో "ఓవల్‌టిన్" కంటె ఇంకొకటి లేదని వేలకొలది మనుజుల అనుభవముచే రుజువుచేసి యున్నారు.

అందుచే మీరు భోజనవేళలలోను మరియు నిద్రపోవు ముందుగ ఒకకప్పు రుచికరమైన "ఓవల్‌టిన్" పుచ్చుకొనుడు. దాని యొక్క ఆనందకరమగు రుచిని, దాని పుష్టిగల పోషణను అనుభవింపుడు.

నానపోసిన బార్లీతోను మరియు శ్రేష్టమైన ఆవుపాలతోను, ఇంకా యితర ప్రకృతి సిద్ధమైన విటమిన్లు గల ఆహార పదార్థములతోను తయారుచేయబడిన "ఓవల్‌టిన్" ప్రకృతిసిద్ధమైన పానీయము. ఇతర పానీయములను పుచ్చుకొనకుడు.

"ఓవల్‌టిన్" పుష్టినిచ్చు రుచిగల పానీయము. వేడిగాగాని చల్లార్చిగానిపుచ్చుకొనవచ్చును. ఇంకా ఇది తయారుచేయుట అతి సులభము. ప్రతి టిన్నులోను తయారుచేయు విధములు కలవు. స్టోర్లలో కెమిస్టులవద్ద దొరకును.

'ఓవల్‌టిన్'
'OVALTINE బలము నొసంగు ఆహార పానీయము'

డిస్ట్రిబ్యూటర్లు:— గ్రహామ్స్ ట్రేడింగ్ కంపెనీ (ఇండియా) లిమిటెడ్., యిల్సన్ హౌస్, 310/311 లింగచెట్టివీధి, మద్రాసు, మరియు కలకత్తా, బొంబాయి, కరాచి, రంగూన్.

"ఓవల్‌టిన్" బిస్కట్లు:- రుచిగలవి. సులభముగా జీర్ణమగును. పుష్టినిచ్చు "ఓవల్‌టిన్" బిస్కట్లు శ్రేష్టమైనవి. మీరు కొనగలవి. వాటికి ప్రత్యేక విలువ నిచ్చు "ఓవల్‌టిన్" వాటిలో కలదు. 4 ఔన్సులు మరియు 8 ఔన్సుల, ప్యాకెట్లుగాను మరియు ఒకపౌను టిన్నులుగాను అమ్మబడును.

OV/34/40

కొలినాస్ రక్షణకు

వయోభేదము లేదు

దంతవైద్యులు వేలకొలదిమంది కొలినాస్ Kolynos, పెద్దలకే కాకుండా పెరిగే పిల్లల దంతముల రక్షణకు గూడ సిఫార్సుచేయుచున్నారు. కొలినాస్ Kolynos దంతములను సునాయాసముగా, సున్నితముగా పరిశుభ్రపరచును. దంతముల క్షీణదశకు కారణమైన అపాయకరమగు క్రిముల బారినుండి రక్షించును.

మీ పిల్లల దంతములను, నోటిని సునాయాసముగా కొలినాస్ Kolynos తో పరిశుభ్రపరచుకొనుడు. ప్రతిదినము ఉదయమున రాత్రి రెండుసార్లు దంతములను పరిశుభ్రము చేసుకొనవలెనని పిల్లలకు నచ్చచెప్పుడు. కొలినాస్ చల్లని అనుకూలమైన రుచి పిల్లలకు ఎక్కువ ఇష్టము.

కొలినాస్ Kolynos లో జంతు క్రొవ్వు లేదు. మానవహస్తముతో స్పృశింపబడదు.

పోడిమికి పెద్ద ట్యూబు కొనుడు.

KOLYNOS
the economical
DENTAL CREAM

ఖద్దరు ప్రచారము

ఖద్దరు ప్రచారము మన కతిముఖ్యమైనది. ఇది పరిశ్రమలలో ప్రథమ వస్తువు. దీనిప్రచారమున దేశమునకు ఎన్నియో లాభములు కలవు. ప్రతియింట విరివిగా రాట్నములు అమర్చి నూలువడికి బట్టలు నేయించినప్పుడు గాని దీనికి తగినంత ప్రచారము కలుగదు. విదేశవస్త్రములకై మనదేశమునుండి కోట్ల కొలది డబ్బు అన్యదేశములకు పోవుచున్నది. ఇది మిక్కిలి విచారణీయాంశము. దేశీయులందరు ఖద్దరు వస్త్రధారణకై కంకణబద్ధులై విదేశవస్త్రధారణ పూర్తిగా విసర్జించవలయును.

మీరు డబ్బు ఎట్లా దొరుకుతుందా అని వెదుకుతున్నారు

ఇంట్లో కూర్చొని నెలకు రు 300 లు సంపాదించుకోండి

అసలయిన అమెరికను క్రొత్తబంగారపు ఏజన్సీ తీసుకొని రు. 300 ల నెలజీతం సంపాదించుకొనండి. దీంతో గీటురాయిమీద అసలు బంగారపు రంగే పడుతుంది. అసలు బంగారాన్నిలాగే దీనిని, సాగగొట్టవచ్చు, కరిగించవచ్చు. దీని రంగు ఎప్పటికీ పోదు. నేటి కొత్తకొత్త ఫ్యాషనుల ప్రకారం దీనితో చేసిన అన్నిరకాల సామ్రులూ మా వద్ద స్టాకులో వున్నాయి. మీమీ పట్నాల్లోని ఏజన్సీల నిమిత్తం త్వర త్వరగా జాబు వ్రాయండి. తయారై విక్రయానికి సిద్ధగావున్న ఆభరణాల బృహత్ సూచీ, అసలైన అమెరికను క్రొత్త బంగారం మూడు తులాలూ, వక ఫ్యాన్సీ బంగారు గాజుల జతా, ఒక బాంబాయి ఫ్యాషను ఉంగరమూ, మొదలగు వాటిని సాంపిలులుగా పంపిస్తాము. అనుభవమూ, జాగరూకతా గల ఏజంట్లకు సమస్త ప్రకారాల సౌకర్యాలూ ఇవ్వబడుతాయి.

American Minerva Gold House P. B. No. 46 Amritsar.

ప్రచారమునకు నిర్మాణ కార్యక్రమమునకు ధనము కావలెను

విరాళము లొసగవలెనని నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ స్థాయిసంఘపు విజ్ఞప్తి

కడచిన సంవత్సరం కార్యనివేదికలోని విశేషాంశములు

నిజాంవారి రాజకీయ సంస్కరణముల విషయమై స్థాయిసంఘం వైఖరి

చిలుకూరు, జూన్ 3:—

చిలుకూరులో జరిగిన నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభ 8 వ సమావేశమున మహాసభ స్థాయిసంఘంవారు సమర్పించిన కార్యనివేదికయందలి ముఖ్యాంశము లీదిగువ ప్రకటింపబడినవి.

ఆరవ ఆంధ్రమహాసభ నిజామాబాదునందు ఈశ్వరనామ సం॥ మార్గశిర శుక్ల 3, 4, 5 కి సరియగు 3, 4. 5 బహమన్ 1347 ఫసలి సంవత్సరములలో శ్రీయుత మందుముల నరసింగరావుగారి అధ్యక్షతక్రింద జరిగెను. ఆమహాసభలలో ఎన్నుకొనబడిన 25 మంది స్థాయి సంఘ సభ్యులలోనుండి కార్యకారిణీ సభ అధ్యక్షులవారు నియమావళియొక్క 27 వ సూత్రము ననుసరించి ఈ క్రిందివారిని కార్యకారిణి సభ్యులుగ నియమించిరి.

కార్యవర్గము

1. అధ్యక్షులు: శ్రీయుత మందుముల నరసింగరావుగారు, 2. ఉపాధ్యక్షులు: శ్రీ మాదిరాజు రామకోటేశ్వరరావుగారు, 3 కార్యదర్శి: మందుముల రామచంద్రరావుగారు, 4. సంయుక్తకార్యదర్శి: రావి నారాయణరెడ్డిగారు, 5. కోశాధిపతి: అక్కిపల్లి జానకిరామారావుగారు, 6. బూర్గుల రామకృష్ణారావు, 7. కొండా వెంకటరంగారెడ్డి, 8. సురవరము ప్రతాపరెడ్డి, 9. మిట్టా లక్ష్మీనరసయ్య, 10. కైలా బలవంతరెడ్డి, 11. వెంకటనారాయణరెడ్డిగారు.

ఆ మహాసభలో మొత్తము 24 తీర్మానములు అంగీకరింపబడెను. అందులో రాజకీయ సంస్కరణములు స్థానిక స్వపరిపాలనము వ్యవసాయకుల స్థితిగతులు విద్యా సమస్యలు వీటికి సంబంధించిన తీర్మానములు ముఖ్యమైనవి.

రాజ్యాంగ సంస్కరణములు

ప్రభుత్వమువారు రాజ్యాంగ సంస్కరణలను ప్రవేశపెట్టదలచి అట్టి సంస్కరణలను రూపొందించుటకు ఒక కమిటిని 1347 ఫసలీలో ఏర్పరచిరి ... అట్టి సందర్భములో కార్యకారిణి సభవారు ప్రజాపక్ష సంస్థ నొకదానిని సమావేశపరచిరి. ప్రజలపక్షమున రాజ్యాంగ సంస్కరణల ప్రణాళిక నొకటి సిద్ధపరచుటకై ప్రయత్నములు సలుపుటకు శ్రీయుత కొండా వెంకటరంగారెడ్డిగారిని కోరిరి. తత్ఫలితముగా హైదరాబాద ప్రజా పక్షపరిషత్తు (Hyderadad People's Convention) స్థాపింపబడి ఆ పరిషత్తువారు తమ నివేదికను రాజ్యాంగ సంస్కరణల కమిటివారియెదుట పంపిరి.....గత మహాసభేవరు మాసములో ప్రభుత్వమువారు తమ లులో పెట్టబోవు రాజ్యాంగ సంస్కరణలను ప్రకటించిరి. కార్యకారిణీ సభవారును, మరియు జిల్లామహాసభలును ఈసంస్కరణలు అసంతృప్తికరముగా నున్నవని తీర్మానములు గావించిరి. స్థాయిసంఘమువారు ఈ క్రింది విధముగా తీర్మానించిరి.

స్థాయిసంఘపు తీర్మానము

"రాజ్యాంగ సంస్కరణల విషయమున ప్రభుత్వమువారు గావించిన ప్రకటనను కార్యకారిణీసభవారు తమ అభిప్రాయమునందు సూచించిన వివిధ కారణములకల్గి మిక్కిలి అసంతృప్తికరముగా నిరాశజనకముగా ఉన్నదని ఈ సభవారు అభిప్రాయపడుచున్నారు. నిజామాబాద మహాసభయందు గావింపబడిన తీర్మానమునందు సూచింపబడిన తత్వములకు విరుద్ధముగా నున్నందునను ముఖ్యముగా శాసనసభ యెదుట కార్యనిర్వాహకవర్గము బాధ్యత వహించవలెనను తత్వము నంగీకరింపబడనందున నూతన సంస్కరణలలో సాధారణ మార్పులవల్ల బాగుపడనట్టి పుట్టుదోషములనేకము లున్నందునను బహుసంఖ్యాకులను జేరియుండు ప్రాతినిధ్యము దొరకకుండ వృత్తి పూర్వకమగు విభాగముపై ప్రాతినిధ్యము చేర్పరచుటవల్లను, ప్రజలయొక్క పౌర స్వత్వ విషయమును స్థానిక సంస్థలయొక్క సంస్కరణల విషయమునకూడ లృప్తిపరమను ప్రకటన గావింపబడనందునను, సంస్కరణలు దేశీయులను తృప్తిపరుపజాలవని ఈ స్థాయిసంఘమువారు తీర్మానించుచున్నారు."

జిల్లా మహాసభలు

ప్రమాది సంవత్సరములో ముసలూరునగరము, మెదక్, నల్లకొండ జిల్లాలలో జిల్లా మహాసభలు జయప్రదముగా జరుపబడినవి. గత అష్టిలోహస్తులలో పరంగల్లు జిల్లా ప్రథమ మహాసభ మరియు ఖమ్మం జిల్లా ప్రథమ మహాసభ ఖమ్మం పట్టణమున జరిగినవి. జిల్లామహాసభలలో వైతులకు సంబంధించిన సమస్యలకు తగిన ప్రాముఖ్యత యివ్వబడినది.

బావులక్రింది భూములపై పన్ను

అనేకసారులు మహాసభలలోను, మరియు జిల్లా మహాసభలలోను భావులక్రింది భూములపై పన్నును తగ్గించవలెననిన్ని, మరియు బాగుకుక్రింది భూములపైనూడ పన్నులు అధికముగా నున్నవని నాటెనికూడ తగ్గింపవలెననిన్ని, ప్రభుత్వమువారికి తెలుపబడియుండెను. ఇంతవరకు రెండు సారులు ప్రభుత్వమువారి యెదుట ఈ సమస్యనుగూర్చి కార్యకారిణి సభవారు విజ్ఞప్తిని పంపియుండిరి. పూనునగరు మహాసభ తరువాత ఈ సమస్యలనుగూర్చి మద్రాస్, బొంబాయి, మైసూరు రాష్ట్రములలో నున్న విధానమును తెలుసుకొనుటకు స్థాయిసంఘము పక్షమున శ్రీ నాగులపల్లి కోదండరాంరావుగారు పంపబడియుండిరి. వారు అక్కడి పద్ధతులను పరిశీలించి ఒక నివేదికను సిద్ధముచేసి స్థాయిసంఘమునకు బంపిరి. 1348 ఫసలి ఆజూరు నెలలో శ్రీ అగ్యతులవారు అప్పటి కార్యదర్శియగు శ్రీ చిక్కెపల్లి రామచంద్రరావుగారును అదిలాబాదు జిల్లాలో పర్యటనము గావించి అదిలాబాదు జిల్లా సంఘము స్థాపించిరి. ఇప్పుడు అన్ని జిల్లాలలో జిల్లా సంఘము లేర్పడినవి.

గత బహమన్, ఇస్ఫందార్, ఫర్వర్దిన్ నెలలలో శ్రీ నాగులపల్లి కోదండరాంరావుగారు శ్రీ మం. రామచంద్రరావుగారు మహబూబునగరు మెదక్ జిల్లాలలో పర్యటనము గావించిరి. స్థాయిసంఘ ప్రచారకులగు శ్రీ మంత్రిప్రగడ వేంకటేశ్వరరావుగారు కూడ బహమన్, ఇస్ఫందారు, నెలలలో నిజామాబాదు జిల్లాలో ప్రచారము గావించిరి. పర్వర్దిన్ నెలలో సప్తమాంధ్రమహాసభ ఆహ్వాన సంఘములో వని చేయుటకు వెంకటేశ్వరరావుగారు పంపబడియున్నారు. వారు ఆహ్వాన సంఘము పక్షమున ఆత్రాపు బల్దా జిల్లాలో పర్యటనము గావించుచున్నారు. ఈ పర్యటన, ప్రచారము గావించుటలో ప్రభుత్వోద్యోగులు ముఖ్యముగా పోలీసు వారు చాలా ఆటంకములు కలుగజేయుచున్నారని మరియు ఆంధ్రదేశంధ్రులలో జేరగనీయకుండ లోకులను భయపెట్టుచున్నారనియు తెలిసినది. ప్రభుత్వమువారు ఇట్టివారి అక్రమ చర్యలను నిరోధించి ఇకముందిట్టివి జరుగకుండునట్లుగా కఠినమగు శిక్ష విధింపరని నమ్ముచున్నాము. జిల్లాలలో పర్యటన మగావించినప్పుడు ఆంధ్రమహాసభ కాక ఆంధ్ర మహాసభలో జేరిన ఏ సంస్థయు అక్రమ సంస్థ కాదని, వారి పై ఏలాటి నిషేధము లేదని ప్రజలకు తెలియజేయబడినది.

ఆర్థిక విషయములు

నిజామాబాదు మహాసభ జరిగిన ఒక సంవత్సరము తరువాత సప్తమాంధ్ర మహాసభ జరిపించుటకు దేశములో పరిస్థితులు బాగుగా లేకున్నందున వీలు కాకపోయెను. కాబట్టి స్థాయి సంఘమునకు గొప్ప ఆదాయ మేమియును కలుగలేదు. జిల్లాసంఘములనుండి జరిమానా రుసుము మరియు కొన్ని విరాళములు తప్ప మరేమియు ఆదాయము కలుగ లేదు: ఆదాయవ్యయవివరములు అనుబంధము చూపబడినవి. మహాసభ పక్షమున దేశములో కావలసినంత పని జరుగలేదని విచారము తెలుపవలసి వచ్చినది. ఇకముందు నిర్మాణ కార్యక్రమము అనగా బుద్ధగు ప్రచారము లోకులలో వసూలువిద్యా వ్యాప్తి జేయుట హిందూ ముసల్మానులలో ఐకమత్యము కలుగజేయుట వైతులకు సంబంధించిన సమస్యలను ప్రభుత్వమువారి యెదుట పెట్టుట మున్నగునవి బాగుగా ఎక్కువ కృషితో సాగించవలసి యుండును. దేశీయుల నుండి తగు సహాయము దొరకినచోగాని దీనిని సాధించుటకు వీలుండదు.

ఆంధ్రులందరును పట్టుదలతో కార్యదీక్షతో ఐకమత్యముతో నందుకు నడిచి రాష్ట్రములో గౌరవస్థానమును పొందుదురని ఆశించుచున్నాము.

గూడూరులో ఆర్యసమాజ ప్రతిష్ఠాపన

గూడూరు, జూన్ 1:—

నిన్నటి పాలసంగ్రహము 7 గంటలకు గూడూరు గాంధీబజారులో శ్రీ గురుదాచార్య మహారాజు అధ్యక్షతక్రింద ఆర్యసమాజ ప్రారంభమాయెను. సభా ప్రవేశపూజాకార్యక్రమము సరిగిలి శ్రీ మదన మోహన విద్యాలంకారులు గారు విశేషముగా మనవ్యాఖ్యానము చేశారు. తాత్కాలికముగా ఇంధుపురంగారు వారిని ఏర్పాటుచేశారు. (స్వ. వి.)

దైవీక వరప్రసాదము

భగవానుని యనుగ్రహంతో శాస్త్రోక్తముగా మావల్ల తయారుచేయబడు యంత్రములను ధరించి వేలకొలది ప్రజలు సుఖపడియున్నారు. మా కవచములను ధరించుటకు జాతి మత భేదాలు లేవు.

ప్రజాభిప్రాయాలు

...నేను మీ తాయెత్తును ధరించుచున్నాను. ప్రప్రథమముండియు నేను తలపెట్టిన కార్యములన్నియు సఫలత గాంచుచున్నవి., ఇపుడు నేను నిర్విచారముగా నున్నాను. నా సోదరునకు దయచేసి ఒక తాయెత్తును పంపుడు.

ఆర్. యం. రెడ్డి,
బో. బా. 34 సైన్‌టాల్. నేటాల్.

...గత 7 సం॥గ వ్యాధితో కష్టపడుతూ యుండిన నా భార్యకు తమ స్పెషల్ జయవశీకరణి కవచము ధరించిన తర్వాత సౌఖ్యము గలిగినది. ఈ వ్యాధి గుణమగునని నేను తలంపనే లేదు. తమ కృపాకటాక్షంవల్ల సౌఖ్యముగ యున్నాము. దయయుంచి నాయొక్క నమస్కారములను అంగీకరించ ప్రార్థన.

ఎ, సుబ్రహ్మణ్యం.
D.T S.POWER OFFICE HUBLI

14-6-38 తేదీని మీరు పంపిన జయవశీకరణి యంత్రం నాకు చాలా క్షేమం కలిగించినది. మీ శ్రీ ఆంజనేయుని కృపవలన నా వ్యాపారం సానుకూలమై ఆరోగ్యం చక్కబడి సర్వవిధాలా సుఖంగా వున్నాను ఇంకొకటి పంపించవలెను.

ఎన్. పి. రామలింగాచారి.
మరాబు వర్తకం,
కూలిపరపోట్టు. పుదుకోట స్టేట్.

మీరు 12 సెప్టెంబర్ 1938 ని పంపిన జయవశీకరణికి గాను నా కృతజ్ఞతా వందనములను గైకొనుడు. బి. ఏ. డిగ్రీ పరీక్షలో నేను ప్యాసు కాగలిగితిని.

జే. జి. ఆలవందర్ నాయుడు.
మల్లేశ్వరం. పి. ఒ. బెంగుళూరు సిటి.

నేను ఒక్క కార్యంలో పూనుకొనుటకు ముందు, కార్యసిద్ధియైతే మీకు కానుక సమర్పిస్తానని వేడుకొనియుండితిని. హనుమానుని కృపవల్ల నాకు జయమేర్పడింది. ఇందుతో 5 ఫోనులు పంపియున్నాను శ్రీ ఆంజనేయ స్వామి పూజచేయ ప్రార్థన.

హెచ్. జి. నాయనా నాయుడు
యంపెంపిని, జులులాండు, దక్షిణాఫ్రికా.

మీ జయవశీకరణి కవచం ధరించిన మొదలు నాకు యన్నివిధముల మేలుకలుగుటయేగాక నెలకు 5 వందల రూ. సంపాదనయు, మైసూరు సర్కారులో గొప్ప ఉద్యోగమును లభించినవి. యంత్రమునుగురించి మీరు ప్రకటించియుండు మాటలన్నియు వాస్తవ్యము.

బి. కృష్ణశాస్త్రి, సుధుగిరి,
మైసూరు స్టేటు.

సుమారు 5 ఏండ్లకు ముందు తమవద్దనుండి కొన్న "జయవశీకరణి" నెండితాయెత్తును ధరించి నేను మంచి ఫలవంతుడనైతిని.

యం. ఎ. అబ్దుల్ రహమాన్,
పెరుమనాడు, పుదుకోట పోస్టు.

మీ. కవచం జయవశీకరణ ధరించిన నాకు ఏర్పడిన ఉత్సాహము, ధైర్యము లెక్కింప నలవికాదు.

వి. అయ్యాస్వామి,
సీటాన, మదురాట, సిలోన్.

మీ జయవశీకరణి సంపూర్ణతృప్తి నిచ్చినదని తెలియజేయుటకు సంతోషించుచున్నాను.

మిసెస్ కె. రామయ్యర్,
కడవాసలో పి. ఓ. షిరూలీ.

హనుమత్సహాయం

ఆశ్చర్య ఫలితాలు

హనుమాన్ ఆరూఢ ప్రశ్న: మీ భవిష్యత్తును గురించి 5 ప్రశ్నలకు బదులు వ్రాయ రూ. 1-0-0 పై ప్రతిప్రశ్నకు 0-4-0, పి. పి. ఖర్చు 0-4-0 ప్రశ్న వ్రాయుకాలం వృత్తి వయస్సు వ్రాయవలెను నిజమైన బదులు పంపుతాము. మీకు కావలసిన ఏ విషయమైనను వ్రాయవచ్చును.

జయ వశీకరణి: ఈ యంత్రం ధరించుటవల్ల క్షుద్ర అరిష్ట క్షుద్ర శూన్యప్రయోగాది దోషాలు నశించును. దారిద్ర దురదృష్ట శత్రుబాధలు తీరి సర్వకార్యసిద్ధియు సంతోషమును సౌఖ్యమును కలుగును యంత్రం రు. 2-8-0

ప్రత్యేక జయవశీకరణి: ముఖ్యమైన కార్యసిద్ధికి తయారు చేయబడును. రూ 50-0-0 ఇది పూర్తిచేయ 48 దినములు అవును. వివరములకు వ్రాయండి.

లక్ష్మీకవచం: వెల రూ 5-0-0. ఈ కవచం ధరించినవారికి దారిద్ర్యము తొలగి ధనలాభం కల్గును. అప్పుబాధ తగ్గి మనశ్శాంతి యేర్పడును. లక్ష్మీకటాక్షమును కల్గును.

లక్ష్మీగణేశ కవచం: వెల రూ 12-8-0. యీ యంత్రం ధరించుటవల్ల కుటుంబకలతలుతీరి ఐక్యతయు సంతోషము కలుగును. ముఖ వశీకరం, ధైర్యము, గౌరవం, బంధుజన సహాయం చేయు వృత్తిలో లాభం కలుగును. తన మనోభీష్టప్రకారం పెండ్లి కుదురును. భార్య భర్తలలో యుండు మనఃకలహాలు తొలగి అనుకూల ఐక్యభావం ఏర్పడును.

హనుమాన్ కవచము: వెల రూ 10-0-0. యీయంత్రం ధరించండి. అన్ని ప్రయోగ లక్షణబాధలు నివర్తియై సౌఖ్యమునుపొంది, మనో ధైర్యముతో సకలకార్య విజయీభవులగుదురు. ఉద్యోగం, వ్యాపారం మరి మీ యావత్తు ప్రయత్నాలలో సానుకూల ఫలితములు ఏర్పడును. శత్రువులతో సమాధానం కుదురును. స్త్రీలకు, బిడ్డలకు, గ్రహ, దైవ్య, పైశాచమున్నగు దోషములు తొలగి సౌఖ్యము కలుగును. బాలారిష్టదోషాలుకూడ నివర్తించును.

మృత్యుంజయ కవచం: దీర్ఘ వ్యాధులను గండదోషములను నివర్తించును. రు. 42-8-0

మహా సరస్వతీ కవచం: తప్పక పరీక్షయందు జయం కలుగును. సంగీతం నాటకం ఇత్యాదుల యందు కూడ అనుకూలించును. రు. 27-8-0

విష్ణుశక్తి కవచం: పూర్వ జన్మలేతిగ ఏర్పడిన శాపదోషాదులను నివర్తించి సంతానసిద్ధి కలుగును. రు. 62-8-0

ధనాకర్షణ యంత్రం: ధనార్జనకు ఇంతకన్న సహాయకారి లేదు. ఈ యంత్రం గొప్ప వ్యాపారులకు అతి ముఖ్యమైనది. రు. 200-0-0

వి. పి. ఖర్చులు 7 అణాలు. కవచమునకు వ్రాయునపుడు మీ పూర్తి పేరు. తెలిసియుంటే జాతకం, లేక షుమారు వయస్సు తెల్పండి. మీ అడ్రసును విడి అక్షరాలతో వ్రాయాలి. వి. పి. పి. ద్వారా పంపించవలెనో లేక డబ్బు ముందుగా పంపిస్తున్నారో తెలియజేయవలెను.

వేలకొలదిలో కొన్ని

గత సంవత్సరం తమవద్దనుండి పుచ్చుకొన్న కవచం నాకు మిక్కిలి సహాయకారిగా యుండినది.

బి. జి. యల్. నాయుడు,
6. హోసుపత్రిరోడు, బెంగళూరు.

తాముపంపిన జయవశీకరణియంత్రం ధరించిన మొదలు, యందులో మిక్కిలి శక్తి యున్నదని తెలియుచున్నది. దయతో లక్ష్మీ కవచం వి. పి ద్వారా పంపించండి.

రా. తు. ముత్తురామలింగం,
యెల్లప్పట్టి, బోడి S. I. Ry.

తమ జయవశీకరణ యంత్రంవల్ల నా యొక్క వ్యవహారమునందు జయం కలిగింది. అందుచే మరొక యంత్రం పంప ప్రార్థిస్తున్నాను.

టి. గోవిందశెట్టి,
సేలం జవుళివ్యాపారం, బెజవాడ.

మీయొక్క జయవశీకరణయంత్రం ఒకటి నేను గత జూలై 1939 లో తెప్పించుకొనియుంటిని. అది నాకు చాలా సంతృప్తిని గలిగించినది. మరొక్కటి వీ. పీ. చేయవలెను.

ఏ. బి. మాసిలామణి,
"పొన్నువిల్లా" తెప్పకులం, ట్రిచీ జిల్లా.

మీ జయవశీకరణ యంత్రాన్ని వాడి లాభం పొందితిని. మరొకటి వీ.పీ. గా పంపవలెను. విభూది, కుంకుమ ప్రసాదములు కూడా పంపకోలెదను.

బోరా చిన్నయ్యరెడ్డి,
అసిస్టెంట్ టి.యి. పలాసా బి.యన్.వై.వ్వే
కాశీబుగ్గ పి. ఓ. వైజాగ్ జిల్లా.

మీరు పంపించిన జయవశీకరణి నాకు అనూహ్యమైన మేలు కలుగజేసినది. మీ యంత్రం ధరించిన రెండు నెలలకే నాకు వుద్యోగం లభించింది. నేను ఇప్పుడు మీ ఆశీర్వచనంవలన సుఖంగా ఉన్నాను. దయచేసి మరొక జయవశీకరణి పంపవలెను.

యన్. సదాశివం,
విజ్రరాయ నెం 43 బంగాళా గలహా,
సిలోన్.

...నేను మీ స్పెషల్ తాయెత్తునుధరించుచున్నాను. నేను క్రమముగా వృద్ధికి వచ్చుచున్నాను. వందనములు.

డాక్టర్ యన్. పరంపాలం,
విజిటింగ్ మెడికల్ ప్రాక్టిషనరు,
డిండిగల్, సిలియావాన్. ఎఫ్. ఎమ్. ఎస్.

...మీరు పంపిన రెండు తాయెత్తులు చేరినవి. ఒకటి నేను రెండవది నాపసిబిడ్డ ధరించితిమి. దీనిని ధరించుటవలన నా కష్టములన్నియు తీరెను. బిడ్డ ఆరోగ్యముగా నున్నాడు. దయచేసి ఇంకొక తాయెత్తు వి. పి. ద్వారా పంపుడు.

పి. కే. ఆర్. రావు,
14 అసంత్‌వాడి, కమాయాత్, రంగూన్.

గత సంవత్సరం 2 జయవశీకరణి యంత్రాలు కొంటిని. అవి సరిగా అదృష్ట ఫలితాలను ఇచ్చినవి. ఈ సమయం రెండు యంత్రాలు పంప ప్రార్థన.

జాగత్కిరాం,
CONTRACTOR, BALDEO.

...మీ స్పెషల్ జయవశీకరణి తాయెత్తు నాకు మంచి యుపకార మొనర్చినది.

(సంతకం) యస్. కనకసాబాయి,
స్టేషనుమాస్టర్, కార్టన్, పినాంగ్
ఎస్. ఎస్.

హనుమదుపాసి, వి. కే. శరగోపాచార్యులు,

గాంధిజోస్యులు, హనుమాన్ ఆశ్రమం, తిరుత్తణి. M. S. M.

కడపజిల్లా రైతురక్షణ యాత్ర

చెన్నూరునుండి జూన్ 1 వ తేది యాత్ర ప్రారంభమగుట

కడప, జూన్ 1:—

కడపజిల్లా రైతుసంఘ అధ్యక్షులు కె. రంగారెడ్డిగారు క్రింది ప్రకటన గావించుచున్నారు:—

ఏప్రెలు 1 వ తేదిన కంభమునుండి బయలుదేరిన రాయలసీమ రైతురక్షణ యాత్ర పలరోజులు కర్నూలు జిల్లాలో పర్యటనజేసి రైతులను తెలుసుకొనుటచే తాత్కాలికంగా ఆపబడి తిరిగి జూన్ 1 వ తేదిన చెన్నూరు నుండి బయలుదేరినది. మొదట బద్వేలి సిద్ధవటము రాజంపేట తాలూకాలు తిరిగి రాయచోటితాలూకాద్వారా చిత్తూరు జిల్లాలో ప్రవేశించును. కడప జిల్లాలో సుమారు 15 రోజులు పర్యటనము చేయుచుటకు చిత్తూరు జిల్లా హద్దుకొని అనంతపురం జిల్లాలోకి ప్రవేశించెదరు. ప్రతిజిల్లాలో కనీసం 15 రోజులైనా పర్యటనము చేయుదురు. యాత్రలో శ్రీ నరసింహారెడ్డి, శ్రీ గంగిరెడ్డి, శ్రీ చిన్నపరెడ్డి మొదలగువారు గలరు. బద్వేలులో 4 వ తేదిన బద్వేలుతాలూకా రైతు మహాసభ జరుగును. యాత్ర సంచార కార్యక్రమము ప్రకటించాము. చుట్టుపట్టుగ్రామాల వారు ఆయా కార్యక్రమానుసారంగా సభలలో పాల్గొని రైతుసంఘ సందేశాన్ని విని వారి వారి స్థానిక యిబ్బందులను మహాజర్ల ద్వారా యాత్రాదలమువారికి సమర్పించుకొందురని ప్రార్థించుచున్నాము.

కడప

జూన్ 1:— సీడెడు-డిస్ట్రిక్ట్-మెయ్యాలక్లాసు సంఘము వార్షిక సమావేశము కడప మాసాపేట ఆంధ్ర పాఠశాలలో జరిగెను. శ్రీ వై. పెంచలయ్యగారు అధ్యక్షులుగనూ వేము సుబ్బయ్యగారు ఉపాధ్యక్షులుగనూ, కేడిడి ఓబయ్యగారు కార్యదర్శులుగను ఏకగ్రీవముగ నెన్నుకొనబడిరి. (స్వ. వి.)



వాక్సు మాల్టెడ్ పాలు

సులభముగాను, త్వరగాను జీర్ణమగును, దానిలోని ప్రతి అణువు రక్తనాళములను బాగుచేసి, బలపర్చును.

వైద్యులచే శిఫార్సుచేయబడి ఆస్పత్రులందు వాడబడుచున్నది.

VAX - INSTITUTE
13, Daspara Road.,
ULTADANGA, CALCUTTA.

కామగ్నిరసాయనం

మూత్రముతో పోయుడి జిగ్లెమును నిలిపి, పలుచబడిన వీర్యమును గట్టిపరచి రక్తవృద్ధి, వీర్యవృద్ధి, కండపుష్టి, సరళులబెరి, రతి దారుఢ్యము గలిగించును. సీసా 1-3 రు. 2-8-0 పోస్టేతో.

పి. ఆర్. మెడికల్ హాల్, రామచంద్రపురం, తూర్పుగోదావరి.

గంటల పంచాంగం

శ్రీ వృష సం॥ జ్యేష్ఠ శు॥ దశమి 1941 సం॥ జూన్ 5 గురువారం సు॥ ద ఉ 6-7 ఏకాదశి తె 3 49 హస్త ప 10-16 వర్జ్యం సా 5-44 మొ 7-14 కు. శు॥ ద్వాదశి జూన్ 6 శుక్రవార సు॥ ద్వా రా 1-20 చి ప 8-42 వర్జ్యం ప 1-55 మొ 3-25 కు.

ఆంధ్రపత్రిక
1941 సం॥ జూన్ 4-వ తేది
బుధవారము

నైజాం ఆంధ్రులు

ఆంధ్రులు మహారాజాధిరాజులుగనుండి భూభాగముల నేలి యుండగా నేడు వారే ప్రాంతములనున్నను దమ ప్రాథమికస్వత్వములకే నిరంతరాందోళన జేయవలసి వచ్చుట కాలవైపరీత్యముగాని వేరుగాదు. బ్రిటిషురాష్ట్రమునందు గల ఆంధ్రమండలములను ప్రత్యేకముగ నొక రాష్ట్రముగ జేసి అందలిపాలనము ఆంధ్రోన్నతి కనుకూలముగ నుండునటుల జేయవలెనన్న వాంఛితము యీడేరక నానాటికి వెనుకకు బోవుచున్నది. చెన్నరాష్ట్రాదాయమున సగముపైగా ఆంధ్రమండలములనుండి వచ్చుచున్నను ఆ మండలము లెన్నో కాటకముల కాలవాలమై యున్నవి. వాని ఆర్థికాభివృద్ధి కాందోళనము జేయుచున్నాము. ఆంధ్రులు యితరరాష్ట్రములలో నున్నను సంస్థానములలోనున్నను స్వీయస్వత్వములకై ఆందోళన జేయుచున్నారు.

నిన్న నల్లగొండజిల్లా చిలుకూరులో సమావేశమైన నిజాంరాష్ట్ర ఆంధ్రమహాసభకు అధ్యక్షత వహించిన శ్రీ రావి నారాయణరెడ్డిగారి యుపన్యాసమును జదివిన వారు నైజాం ఆంధ్రుల యిక్కట్లెటువంటివో వారు ఆర్థికముగను సాంఘికముగను, రాజకీయముగను సర్వవిధములను యేవిధముగ సభివృద్ధి నాకాంక్షించుచున్నారో తెలియగలదు. వారి వాంఛితములను సఫలము జేయుటకు ప్రత్యేకముగ ఆంధ్రమహాసభ నిర్మాణమయ్యెను. అయ్యది యిప్పటి కేదో విధముగ ఇరువదిసంవత్సరముల క్రింద ప్రారంభింపబడినను గడచిన యేడు సంవత్సరములనుండియు ప్రత్యేకముగ ప్రజల ఆర్థిక సాంఘికాభివృద్ధికి దోడ్పడుచు జిల్లాలలోను తాలూకాలలోను సంఘము లేర్పడి నిర్మాణ మార్గమున పనిచేయుచున్నది. ఆ ప్రయత్నములు సఫలములగుననియే ఆశించెదము.

అయితే నిజాం ఆంధ్రులసమస్య లెట్టివో యొకింత పరిశీలించెదము. ఈ సందర్భమున ఒక్కవిషయము మాత్రము జ్ఞాపకముంచుకొనవలెను. ఈ రాష్ట్రమున భాషాప్రయుక్తముగ జూచిన యెడల తెలుగు మాటలాడువారి సంఖ్యయే అత్యధికముగ నున్నది. గత జనాభా ప్రకారము 69 లక్షల 72 వేల 534 మంది తెలుగు మాట్లాడువారు గలరు. తరువాత మహారాష్ట్రులు, తరువాత కన్నడులు తుదకు ఉరుదు మాట్లాడువారు వరుసగా సంఖ్యనుబట్టి స్థానములను వహించుచున్నారు. ఉరుదు మాట్లాడువారు తెలుగు మాట్లాడువారిలో నాల్గవ వంతుమంది గలరు. మొత్తంజనాభాలో మహమ్మదీయులు నూటికి 10 మంది మాత్రమే కలరు పరిస్థితి యీ విధముగ నున్నను ప్రభుత్వాదాయము అన్నిమతములవారి నుండియు, భాషల వారి నుండియు వచ్చుచున్నను ప్రభుత్వోద్యోగములందు హిందువులకు, అందు ఆంధ్రులకు గల భాగము అత్యల్పము. ఉరుదు భాష కిచ్చుప్రోత్సాహ మితరభాషలకు లేదు. సంస్థాన రాజభాష ఉరుదు అగుటచేత నిర్బంధముగ నందరును ఉరుదు నేర్చుకొనవలసి వచ్చుచున్నది. ఈ సభాధ్యక్షులు చెప్పినటుల ఉస్మానియా విశ్వవిద్యాలయాదర్శము ప్రజల మాతృభాషల ద్వారా ఉన్నతవిద్య గరపుటయైనను ఆ గౌరవము ఉర్దుకుమాత్రమే దక్కినది. ఉన్నతవిద్యమాట యెటులున్నను క్రిందితరగతులలో నైనను మెట్రికుపరీక్షవరకైనను యెవరి మాతృభాషలో వారు విద్య బడయుట కేర్పాట్లుచేయుట ధర్మము. ఇతరభాష లెన్ని నేర్చుకొన్నను రాజభాషను నేర్చుకొనవలసివచ్చినను మాతృభాషలో విద్యావిషయముల నేర్చుకొనునపు డుండు సౌలభ్య మింకొకభాష లో నుండదు. అన్నిమతములయెడలను భాషల యెడలను నిష్పాక్షికముగ నుండు నైజాం ప్రభువు యెవరి మాతృభాషలో వారు విద్య నేర్చుకొనుటకవకాశముల గలుగజేసెదరనియు, నిరక్షరులసంఖ్య తగ్గుటకు దోడ్పడరనియు నాశించెదము.

అధ్యక్షులు నారాయణరెడ్డిగారు రైతుసమస్యను గురించి చాలదూరము చర్చించిరి. వారి కనీసపు కోర్కెలను వివరించిరి. ఇవి బ్రిటిషు రాష్ట్రరైతుల కోర్కెలకు భిన్నములు గావు. పన్నులభారము, వ్యవసాయాభివృద్ధి, అడవుల సమస్య మున్నగున వన్నియును సర్వత్ర పరిష్కరింపబడవలసియే యున్నవి. రైతు పంటలవలన మంచి ధరలతో ఆదాయము అభివృద్ధియై తృప్తితో నున్నపుడే దేశమును శాంతముగ నుండును. ఈ దేశమున ప్రభుత్వ లక్ష్యము గ్రామముల మీద ప్రసరించి వాని యభివృద్ధికే వారు చేయు కార్యము లన్నియు ననుకూలించవలెను. నిజాం ప్రభుత్వము వారు అధ్యక్షులు సూచించిన రైతు కార్మిక సమస్యలను గురించి పరిశీలించి వారిపురోభివృద్ధికై తోడ్పడెదరని తలంచెదము.

నైజాం ఆంధ్రుల ఆశయములు సఫలమగుట యనగా ఆ రాష్ట్రమునందలి జనసామాన్య మంతటి ఆశయములును సఫలమగుటయే. స్వాతంత్ర్యాశయము అట్టిదే. భారతదేశమునందలి బ్రిటిషు రాష్ట్రములయొక్కయు సంస్థానముల యొక్కయు స్వాతంత్ర్యోద్యమము పరమార్థమును గురించి శ్రీ నారాయణరెడ్డిగారు చక్కగ పరిశీలించి ప్రభువులధర్మమును నిరూపించిరి. సంస్థానములందును ప్రజలలో గల్గిన ప్రబోధము నేమాత్రమును నిర్లక్ష్యముగ జూడ వీలు లేదు. ప్రజాస్వామ్య ప్రభుత్వనిర్మాణాశయము యెప్పటికైనను సఫలము కాగలదను విశ్వాసము అధ్యక్షునకు గలదు. నిజాం ఆంధ్రమహాశయులు స్టేటుకాంగ్రెసునందు స్వాతంత్ర్య సంరంభమున ప్రాముఖ్యమును వహించి పనిచేసి నిర్బంధములపాలై యుండగా స్టేటు కాంగ్రెసుపై గల నిషేధమును పూర్తిగ తొలగింపవలెనని కోరుట సమంజసముగ నున్నది. ప్రజాస్వామ్య ఆశయములను సఫలము జేయుటకై నైజాం ప్రభువు అసాఫ్‌జాహీవంశ అధ్వర్యమున బాధ్యతాయుతప్రభుత్వమును, ప్రజాప్రాతినిధ్యము గల శాసనసభలకు బాధ్యత వహించు కార్యనిర్వాహకవర్గమును నిర్మించి ప్రజల ప్రాథమిక స్వత్వములగు వాక్స్వాతంత్ర్యము నోసంగి యితర సంస్థానములకు మార్గదర్శకముగ నుండవలెననియే నైజాంరాష్ట్రమం దత్యధిక సంఖ్యాకులుగ నున్న ఆంధ్రులు కోరుచున్నారు. ఈ ఆశయము సఫలమగునట్లు ప్రభువులు దోడ్పడుట ధర్మము.

బ్రిటిషు కార్మికశవధము

బ్రిటనుపై జరుగుచున్న జర్మను విమానదాడులవలన అత్యధికముగ నష్టములకు, కష్టములకు గురియగుచున్నది ఆంగ్లకార్మికులు. వారు పని చేయు ఫ్యాక్టరీలు, నౌకానిర్మాణశాలలు, రేవులు మొదలగువానిపై ననే శత్రువులు తమ మారణశక్తిని కేంద్రీకరించుచున్నారు. లండను నందును, ఇతర పట్టణములందును, శత్రుబాంబులచే నష్టపడుచున్నది గూడ, పేదలగు కార్మిక నివాసస్థానములే అధికము. అందుచే, సంగ్రామము నెడల విసుగైనను, యుద్ధవిరామవాంఛయైనను, కార్మికప్రజలయందే మొదట జనింపవలెను.

కాని, నిన్న బ్రిటిషు కార్మికపక్షపు వార్షికసమావేశకార్యక్రమమును గాంచినయెడల, జర్మను దాడులును, ఆక్సిసు విజయములును ఇంతవరకును, బ్రిటిషు కార్మికులకృతనిశ్చయము నేమాత్రము యెటుల చలింపజాలకపోయెనో తెలియగలదు. ఆక్సిసు రాజ్యములతో సంధి యొనర్చుకొనరాదను తీర్మాన మా సభయందు ఇంచుమించు యేకగ్రీవముగ నామోదింపబడెను. 2430 వేలమంది ఆ తీర్మానమునకు అనుకూలముగ వోటు చేయ ప్రతికూలుర సంఖ్య 19 వేలకు మించలేదు. ఇట్టి క్లిష్టసమయమున, బహిరంగముగ సంధిమాటల నాడుట దేశశ్రేయస్సునకు భంగకర మను కారణముచే నూరకొనువారు గూడ కొంద రుందురనుకొనినను, ఆంగ్లకార్మికులలో సంధిని కోరువారు నూటికొకరైనను నుండ రని దెలియవచ్చును.

ప్రస్తుత విషమపరిస్థితులయందు, సంగ్రామ ఫలితములు బ్రిటిషు కార్మికవర్గముల వైఖరిపైననే చాలవరకాధారపడియుండును. ఆయుధపరికరముల సత్వరముగ తయారుచేయవలసినది వారు. విమానములను, నౌకలను వేగముగ నిర్మింపవలసినది వారు. అవి ఇవి యనవేల, కార్మికులు సహాయము లేనిది సంగ్రామయంత్రమే ముందుకు సాగదు. అట్టి కార్మికజనబాహుళ్య మిపుడు సంగ్రామమును తుదివరకును సాగించుటకు శపథ మొనర్చుటచే, బ్రిటిషు కృతనిశ్చయము నిక యెవరును శంకింపజాలరు. బ్రిటిషు కార్మికులకు నాజీ ఫాసిస్టు సిద్ధాంతముల యెడల స్వతస్సిద్ధమగు యేవగింపు గూడ కలదు. నాజీలు జర్మనీయందు అధికారమునకు వచ్చినవెంటనే ట్రేడుయూనియనులను కార్మికోద్యమమును అణచి వేసిరి. జర్మనుల విజయమువలన, బ్రిటిషు కార్మికోద్యమమునకు గూడ అట్టి గతియే పట్టును. అందుచే, నాజీల పూర్తిగ నిర్మూలించువరకు బ్రిటిషు కార్మికులు యుద్ధమును విరమించుట కేమాత్రము నిష్టపడకుండుట సహజము. బ్రిటిషు కార్మికులీ సమావేశమున వెల్లడించిన అకుంఠితనిశ్చయము, బ్రిటను సంధికి అంగీకరింపవచ్చునని తలంచుచున్న ఆక్సిసు నాయకుల కెంతయు అశాభంగముగ నుండును. అమెరికా ప్రజలు గూడ ఇదివరకు కంటె ధైర్యముతో నెక్కువగ ఆయుధసహాయము నంపవచ్చును.

పాకిస్థానువాదమును ఖండించువారికి జిన్నాగారి సమాధానం

కాంగ్రెసు మస్లింలీగుల కోరికలలో ఏవి సబబైనవను సవాలు

భారతదేశంలో రెండు స్వతంత్రరాజ్యాలు ఏర్పడవలెననుసూచన

ఉదకమండలంలో జిన్నాగారికి సన్మానము

ఉదకమండలం, జూను 3:—

నిన్నటి సాయంకాలం యిక్కడ జింఖా నాపావలియనులో యిక్కడి ముస్లిములు గొప్పసభను జరిపారు. వర్షం అధికంగా కురుస్తున్నప్పటికి చాలామంది సభకువచ్చారు. ఆ సభకు మహమదు హుసేనేటుగా రధ్యక్షతవహించారు. మొదట ప్రార్థనలు జరిగాయి. తరువాత సన్మానపత్రమును చదివి జిన్నాగారికి సమర్పించారు. ఆసభలో జిన్నాగారిలాను చెప్పారు.

పాకిస్తాను

"మీరు యీసభలో నాకు సన్మానపత్రం యియ్యడంవల్ల భారతదేశంలోవున్న సమస్త ముస్లిములకు ప్రతినిధిగా నేను మాట్లాడుచున్నాను అని నేను చెప్పేమాట నిజమయిందేగాని నిరాధారమయింది కాదని స్పష్టమయింది. అదివరకు గుడ్డగొడుగులు దేశంలో రేనప్పుడు మొట్టమొదట వకడు గుడ్డగొడుగులు వేసుకొని రాగానే అందరూ వానిని చూసి నవ్వారని వక లోకోక్తివుంది. పాకిస్తాను గురించి ఇండియాలో యిదివరకెవరూ యెన్నడూ చెప్పియుండలేదు. నేను మొట్టమొదట దాన్ని గురించి చెప్పడం వల్ల చాలామంది నన్నప్పుడు దూషిస్తున్న మాట నిజమేకాని అచిరకాలంలోనే భారతీయులందరునుకూడ దీనినామోదిస్తారని నేను చెప్పగలను.

నాయకులు దీనినిగూర్చి చర్చించవలెను

ఇండియాలో చాలామంది అసత్యప్రచారమునుచేసి ప్రజలను దురభిప్రాయములను కలిగిస్తున్నారు. దేశంలో అన్నిపక్షాలనాయకులున్ను పాకిస్తానును గురించి నిరసనభావం లేకుండా పెద్దమనిషితరహాతో సగౌరవంగాను సాకల్యంగాను చర్చించవలెను. అసత్యప్రచారం చెయ్యగూడదు. అందువల్ల యేవిధమైన లాభమూ కలగదు. చాలామంది ముఖ్యముగా ముస్లిములకే దీనిని గురించి దుర్బోధనలను చేస్తున్నారు. గనుక ముస్లిములు దీనిని గురించి సాకల్యంగా తెలుసుకోవలెను. దేశంలో పాకిస్తాను యేర్పడితే హిందూఖండంలోవుండే ముస్లిముల స్థితిగతులు యెలాగు వుంటాయి. పాకిస్తానువల్ల సాంఘిక సమస్య అంతరించదు. ఇండియాలో వాయవ్యంలోను, తూర్పునను మొత్తం 7 కోట్లమంది ముస్లిములున్నారు. గనుక ఆ ప్రాంతాలలో ముస్లిములకే మెజారిటీ వుంది.

హిందూఖండంలో ముస్లిములకు మెజారటీలేదు.

హిందూ ఇండియాలోవుండే ముస్లిములకు హిందువులు బుద్ధిపూర్వకంగా యే విధమైన అన్యాయమును చెయ్యరు. బ్రిటిషువారు ఇండియాదేశమునకు వచ్చిన తరువాత వారిదేశమునంతా వశపరుచుకోగలిగారు. అందువల్ల దేశానికంతటికి ప్రధానమైన ప్రభుత్వం వక్కటే యేర్పడింది. బ్రిటిషువారికి పైన్యాలు వుండడంవల్లనే దేశీయులందరు వారికి లొంగివున్నారు. బ్రిటిషువారు యిండియాను వదలిపోతే ఇండియా భూగోళం ప్రకారమైనా వక అఖండదేశంగా వుండదు.

రెండు జాతులు

ఇండియాలో హిందూజాతి, ముస్లిదు లనే రెండుజాతులున్నాయి. ఈజాతి జాతులు యీదేశంలో స్వాతంత్ర్యమునకలిగివుండవలెనంటే పాకిస్తానుకు అందరు అంగీకరించవలెను అని ముస్లిములలో మిక్కిలి హెచ్చుమంది నమ్ముతున్నారు. దీనివల్ల అతిశీఘ్రంగానే మన దేశానికి స్వాతంత్ర్యం వస్తుంది. దీనిని మనం నిలుపులో గలుగుతాము.

అల్పసంఖ్యాక సంఘాలు

రెండు ఖండాలలోను అల్పసంఖ్యాక సంఘాల కన్నిటికి తగిన రక్షణలన్నీ వుండవలెను. నాగరకత అన్ని దేశాలలోను ప్రభుత్వాలవారు అల్పసంఖ్యాక సంఘాలకు రక్షణలను యేర్పరుస్తూనే వున్నారు. వక ఖండం ప్రభుత్వంవారు వక అల్పసంఖ్యాక సంఘానికి అన్యాయంచేస్తె రెండవ ఖండం ప్రభుత్వంవారికి నచ్చజెప్పి యీ అన్యాయమును తొలగించవలెను. ఇప్పుడు ప్రపంచంలో ప్రతి దేశంలోను యీలాగే జరుగుతూవుంది. దక్షిణాఫ్రికాలో దొరతనం బారక్కడవున్న భారతీయులకు అన్యాయం చేసినప్పుడు ముందు ఆ దొరతనంవారికి నచ్చజెప్పకుండా వూరుకొంటాము? మన సలహాలలో దేనికో ఒకదానికి వారంగీకరించక తప్పదు. అంగీకరిస్తారు.

ప్రజాకలహం

పాకిస్తానువల్ల దేశంలో హిందువులకు ముస్లిములకు ప్రబలమైన ప్రజాకలహం కలుగుతుందని కొంద రంటున్నారు. దీనికి నాకేమీ కారణం కనబడదు. పోట్లాడవలెనని ప్రజలకు బుద్ధిపుడితే వారి నెవరును ఆపలేరు. అమెరికా ఖండంలో 43 స్వతంత్రదేశాలు (రిపబ్లికు) వున్నాయి. యూరపులో చాలా స్వతంత్రదేశాలు వుండలేదా? ఆలాగే యిప్పుడు యిండియాలో రెండు స్వతంత్రదేశాలు రెండు కుండగూడదు. శుభమస్తూ అని హిందువులు ముస్లిములను ఆశీర్వదిస్తే అల్లాహో అక్బరు అని ముస్లిములు హిందువులను ఆశీర్వదిస్తారు. ఇండియాలో మరొక దేశంవారి పరిపాలనం యెంత మాత్రం యేర్పడదు.

అల్పసంఖ్యాక సమస్యలు

పాకిస్తాను వల్ల కూడా అల్పసంఖ్యాక సమస్య పరిష్కారం కాదని వక నాయకుడన్నాడు. ఈ సమస్య యేలాగు తొలగుతుందో యితడు చెప్పలేదు. ఇండియాలో 40 కోట్లమంది ప్రజలున్నారు. వీరిలో ముస్లిములు 9 కోట్లమందిమాత్రమే గనక ముస్లిములు యెల్లప్పుడు మైనారిటీ సంఘంగానేవుండి మైజారిటీసంఘమైన హిందువులకు లోబడివుండాలని మీ అభిప్రాయమా?

కాంగ్రెసు - హిందూమహాసభ

దీనివల్ల సాంఘికసమస్య పరిష్కారమవుతుంది? కాంగ్రెసువారీ పద్ధతినే అవలంబించారు. కాంగ్రెసులో హిందువులసంఖ్యయే మిక్కిలి హెచ్చుగావుంది గాని కాంగ్రెసుతో సంబంధములేని హిందువులు దేశంలో అనేకకోట్లమంది వున్నారు. గనకనే హిందూ మహాసభ ప్రత్యేకంగా యేర్పడ్డది.

ఏది న్యాయమైనది?

"కాంగ్రెసువారు కాంగ్రెసు పద్ధతి ప్రకారం కాంగ్రెసు కోరక్షణ ఇండియాను పరిపాలించవలెను" అని కాంగ్రెసువారంటున్నారు. కాంగ్రెసు అంటే హిందువులే. హిందువుల పద్ధతి ప్రకారం హిందువులతోసం హిందువులు దేశములను పరిపాలించవలెననే కాంగ్రెసువారంటున్నారు. దేశమంతా మాస్వాధీనంలో వుండాలి." ముస్లిములందరు మాకు లొంగివుండాలి. అని కాంగ్రెసువారంటున్నారు. "ఇండియాలో మాకు న్యాయంగా రావలసిన మూడోవంతు భాగమును మాత్రమే మాకిచ్చేసి తక్కిన రెండు వంతుల భాగంలోను మీ ప్రభుత్వమును ఏర్పరుచుకోండి అని ముస్లిములీగువారంటున్నారు. కాంగ్రెసువారనేది న్యాయంగా ముస్లింలీగువారనేది న్యాయంగా వుందా? అని నేను దేశీయులనందరిని అడుగుతున్నాను. నేనీలాగు కోరడంవల్ల నేను దుర్మార్గుడనటం. నాకు దేశభక్తిలేదట దేశమంతా హిందువుల పరిపాలనకిందనే వుండాలంటూ వున్నవారు దేశభక్తులైన జాతీయవాదులట"

(స్వ. వి.)

మరివకసభలో జిన్నాగారు మాట్లాడుట

ఊటీ, జూను 3:—

ఈవాళ మధ్యాహ్నం ఆరి గౌడగారి అధ్యక్షతకింద యిక్కడ బహిరంగసభ జరిగింది. ఈసభకు హిందువులు ముస్లిములు కూడా మిక్కిలి విస్తారంగా వచ్చారు. పాకిస్తాను గురించి యీ సభలోకూడా జిన్నాగారు మాట్లాడారు. (అ. ప్రె)

బ్రిటిషువారి ముఖ్య యుద్ధ ఆశయము

హిట్లరిజమును నాశనం చేయాలి

హాలిఫాక్సుప్రభువు ప్రసంగము

లండను, జూను 4:—

కొలంబియా విశ్వవిద్యాలయమున ఉపన్యసించుచూ, హిట్లరిజమును నాశనము చేయుటే బ్రిటిషువారి ముఖ్య యుద్ధ ఉద్దేశమని హాలిఫాక్సుప్రభువు తెలిపెను. యునైటెడుస్టేట్సు, బ్రిటిషు కామన్వెల్తులోనున్న ఉత్తమ ధీమంతులు కలసి యుద్ధానంతర రాజకీయ, ఆర్థిక, ద్రవ్యసమస్యలను గురించి కలిసి పనిచేయవలెను. "మీరు, మేము కలసి పనిచేసినచోటనే ప్రపంచ భద్రతను గురించి ఏమాత్రం ఆశపెట్టుకొన వీలు లేదు." అని హాలిఫాక్సుప్రభువు గారన్నారు.

హిట్లరు ముస్సోలినీ సంభాషణలు

బాల్కనుల విభజనమును గురించి?

లండను, జూన్ 3:—

బాల్కను దేశములను ఇటలీ జర్మనీలే విధముగా పంచుకొనవలెనను విషయమును గురించి హిట్లరు ముస్సోలినీలు సంభాషించియుందురు. యుగోస్లావియా విభజన విషయమై బర్లిరిమాట ఇటలీకి తగాదా ఉదయించినది. రాన్యే అధ్యక్షుడు మా మరణగారి రాజీనామా కీతగాదాయే కారణము

★ వ్యాఖ్యలు - విమర్శలు ★

రాను రాను ముస్లిం నాయకుల్లో కూడా పాకిస్తానం మీద మోజు తగ్గుతూన్నట్టు ప్రత్యక్షమవుతున్నది. పాకిస్తానవిధాన సృష్టికర్తలలో డాక్టరు షయ్యద్ అబ్దుల్ లతీఫ్‌గా రొకరు. ముస్లింలీగువారి పాకిస్తాన విధాన మేమిటో జిన్నాసాహేబుగారింతవరకు బయట పెట్టక పోయినప్పటికీ చాలా భాగము లతీఫ్‌గారి విధానాన్నే అనుసరించినట్టు వినికిడి. జిన్నాగారొక్కరే ఇంకా "ఏక్ మార్ దో తుక్డా"ధోరణిని విడిచిపెట్టలేకుండా వున్నారు.

* * *

డాక్టర్ లతీఫ్‌గారు మాత్రం ముస్లింలీగువాదం వొప్పుకోకపోతే పొయ్యారు పాకిస్థానంయొక్క ప్రధానసూత్రాన్ని అంగీకరించండి అంటున్నారు. ముస్లిం జనాభా అధికంగావుండే బెంగాలు, పంజాబు రాష్ట్రాల అంతరంగిక పరిపాలనలో కేంద్రప్రభుత్వంయొక్క జోక్యం ఎక్కువగా లేకుండా వుండాలి అనీ, యావద్భారతదేశం యొక్క సంరక్షణకు ఆటంకం కలగనంతవరకూ ఈరాష్ట్రాలకు అత్యధికమైన స్వతంత్రం యివ్వవలెననీ వీరు కోరుతున్నారు. ఈపద్ధతిమీద ముస్లింలీగుకు తక్కినరాజకీయసంస్థలకూ రాజీసాధ్యమే నని డాక్టర్ లతీఫ్‌గారు నమ్ముతున్నారు.

* * *

డాక్టర్ రాజేంద్రప్రసాద్‌గారు డాక్టర్ లతీఫ్‌గారి జాబుకు సమాధానంరాస్తూ యావద్భారతదేశంయొక్క ఐకమత్యమూ, సంరక్షణా ఈరెంటినీ అంగీకరించింతరవాత కేంద్రానికీ, రాష్ట్రప్రభుత్వాలకు వుండే సంబంధాన్ని నిర్ణయించుకోటంలో అసాధ్యమైన ప్రతిబంధకా లేమీ వుండవంటున్నారు. కేంద్రప్రభుత్వంద్వారా దేశంయొక్క రక్షణా, ఐకమత్యాలనే ప్రధానాంశాలు స్థిరపడినప్పుడు తక్కిన పరిపాలనా విషయాలన్నిటిలోను రాష్ట్రాలకు సంపూర్ణమైన స్వతంత్రం కలగజేసేట్టు రాజ్యాంగవిధానాన్ని నిర్ణయించుకోవచ్చునని రాజేంద్రబాబుగారు గట్టిగా నొక్కి చెపుతున్నారు.

అల్లాటప్పుడిక జిన్నాసాహేబుగారు నేపట్టినకుందేటికి మూడేకాళ్లంటూ ఇండియాను రెండుతుండేలుగా చేయమనటంలో సబబెక్కడుందీ? ప్రకృతిపరిస్థితుల్నిబట్టిగాని, జాతినిబట్టిగాని భారతదేశం యావత్తూ చరిత్రపుట్టకముందునుంచీ వొకటిగానే వుండంచే చెవికెక్కించుకోరేం జిన్నాగారు? జిన్నాగారి తాతముత్తాతలు ఇస్లాంమతంలో కలిసినంత మాత్రాన జిన్నాగారు భారతీయుడు కాకుండా పోనారా? ఇండియాదాటి బెర్లిమనండి జిన్నాగారిని ఇండియన్ అంటారో మరేమైనాఅంటారో?

* * *

ఇండియాలో ఎన్నడూ జాతీయప్రభుత్వం అంటూ లేనేలేదంటారు జిన్నాసాహేబుగారు. అశోకుడుగానీ, అక్బరుగానీ రాజ్యం చేసినప్పుడు మతాలు ఒకటికిమించి లేకపోలేదు. ఐనా వెనకలేకపోతే మాత్రం ఇకముందు వుండరాదని ఏ గ్రంథంలో చదివారు జిన్నాగారు? వైనాలో బౌద్ధులున్నారు, ముస్లింలున్నారు, కన్‌ఫ్యూషియన్ మతస్థులున్నారు. అందరూ ఒకేప్రభుత్వంకింద నడుచుకోటం లేదా? మతం వేరైనంత మాత్రాన రాజ్యం వేరుకావాలనటం ప్రపంచంలో మరేదేశంలోనూ ఏ పుట్టెకూ పుట్టని బుద్ధి.

* * *

హిందూరాజ్యం, ముస్లింరాజ్యం అని చీల్చేసి తరువాత ఉభయరాజ్యాలలోనూ మైనారిటీ సంఘాలను సంరక్షిస్తామని అభయహస్తమిస్తున్నారు జిన్నాగారు. అప్పుడు ముస్లింసంఘానికి అభయప్రదానం చేసే జిన్నాగారు ఇప్పుడు ఇండియామొత్తం మీద ఏడెనిమిది కోట్లకు పైబడివున్న ముస్లిం జనాభాను గూర్చి, వారి హక్కులను గూర్చి తహతహపడటం ఎందుకూ? ఇంతకూ మూచనలన్నీ చూస్తే జిన్నాగారు తమ నాయకత్వాన్నెలాగైనా నిలబెట్టుకోటాని కిన్నిపాట్లు బడుతున్నారేమో అనిపించక తప్పదు.

* * *

బెంగాలురాష్ట్రంలో జనాభాపరిగణనం జరిగినప్పుడు రాష్ట్రం యావత్తూ వాద ప్రతివాదాలతో హోరెత్తిపోయింది. ప్రధాని ఫజలుల్‌హక్కుగారు వసతాగిన పిట్టలాగా రోజురోజూ బెంగాలు హిందువులను నిందిస్తూ ఒకేప్రకటనలు చేస్తూనేవచ్చాడు. కాని ఇన్నాళ్లయినా బెంగాలురాష్ట్రపు జనాభా వివరాలనుగురించి ఒక్కముక్కయినా బయటకానీలేదు. బెంగాలు పంజాబురాష్ట్రాల్లో జనాభాలెక్కలు పునః సరిచూచుకుంటున్నారని వదంతిగా వుందట. ముస్లిజనాభా బెంగాలులో నూటికి 32 వంతులు, పంజాబులో 34 వంతులు అని తేలినమాట వాస్తవమేనా అని సర్దార్ నర్మదా ప్రసాద్ సింగుగారు ప్రకటన చేస్తున్నారు. ఇదెంతవరకు నిజమో మనకైతే తెలియదు. ఐనా ప్రభుత్వంవారిన్ని వూహలకు, అపోహలకు అవకాశం యివ్వటం ఎందుకు? ఆలస్యం జరక్కుండా యథార్థం ఏమిటో బయటపెట్టరాదూ?

* * *

బొంబయి, అహమదాబాదు నగరాల్లో బయలుదేరిన అల్లరులు కేవల మతకలహాలు కావన్న నమ్మకము రోజు రోజుకూ రూఢి అవుతున్నది. బొంబయి ముస్లిం వర్తకులంతా చేరి ఈ అల్లరులను తీవ్రంగా ఖండించారు. కాని, ఏ సంఘంవారు గాని అల్లరులు ఖండించి వూరుకుని ప్రయోజనం లేదు. డాక్టరు ఖాన్‌సాహేబుగారు ప్రకటించినట్టు ఈ అల్లరులకు కారణమైనవారందరినీ సంఘంలోనించి బహిష్కారంచేసి, వారిని విద్రోహులుగా చూడాలి. అంతటగాని వాండ్లకు బుద్ధిరాదు.

* * *

మచిలీపట్టంలో జరిగిన ఆంధ్ర గౌడమహాసభవారు రాష్ట్రం అంతటా మద్యనిషేధశాసనాన్ని అమలుజరుపవలసిందనీ, నిషేధశాసనం అమలు జరపటంవల్ల వృత్తులు కోల్పోయినవారికి పని కల్పించవలసిందనీ తీర్మానాలు చేశారు. ప్రభుత్వంవారీ తీర్మానాన్ని బుట్టదాఖలు చేయకుండా ఆచరణలోపెట్టి ఆంధ్ర గౌడులకేగాక, ఈ రాష్ట్రప్రజలందరకూ మేలు చేకూరుస్తారని ఆశిస్తున్నాం.

ఫ్రాన్సు - జర్మనీలకు క్రొత్త ఒడంబడిక

ఫ్రెంచి నౌకాశ్రయములను సమష్టిగా ఉపయోగించు షరతు

డాకరు గూడ అట్టి నౌకాశ్రయములలో నొకటి

విచీమంత్రివర్గ సమావేశము - వేగాండుగారు హాజరగుట

లండను, జూను 8:—

విచీ మంత్రివర్గము నేడుదయం 2¼ గంటలసేపు సమావేశమయ్యెను. ఆఫ్రికాలో విచీప్రభుత్వ ప్రతినిధి యగు జనరల్ వేగాండుగారు గూడ చర్చలలో పాల్గొనిరి. విచీ ప్రభుత్వము తరపున డార్లనుగారు హిట్లరుతో సంప్రతించి, కొన్నిషరతులమీద జర్మనీతో ఒడంబడిక కుదుర్చుకొనవచ్చునని నిశ్చయించిరి. డార్లనుగారి సలహా నంగీకరించి ఇట్టి ఒడంబడికను కుదుర్చుకొనుటను గురించియే విచీమంత్రివర్గము చర్చించెను.

ఒడంబడిక షరతులు

హిట్లరు డార్లనుల కిష్టమైన షరతులలో ముఖ్యమైనది ఫ్రెంచివారికి డాకరు కసబ్లాంకా ఆల్జియర్సు బెయిరూటులలో గల నౌకాశ్రయములను ఫ్రెంచి జర్మను నౌకాదళములు సమష్టిగా నుపయోగించవచ్చుననుట. ఫ్రాన్సుదేశముయొక్క ఉత్తర పశ్చిమతీరము లిప్పటివలెనే జర్మనుల ఆక్రమణక్రింద నుండును. వెనుక ఫ్రాన్సుదేశభాగమై యుండిన ఆల్సాసి లోరేను జర్మనీభాగముగానే ఉండును.

ఫ్రాన్సు ఈ షరతుల కొప్పుకొన్నందుకు ప్రతిఫలముగా ఫ్రాన్సు ఓడినప్పటినుండి కప్పముగా తనకు చెల్లించుచున్న మొత్తమును జర్మనీ బహుశః సగమునకు తగ్గించును.

హిట్లరు డార్లనుగార్ల కిష్టమగు ఈ ఒడంబడిక విచీమంత్రివర్గము ఆమోదించి సిసలుపరచుననియే అమెరికాలో తెలియుచున్నది.

మంత్రివర్గ సమావేశ ప్రాముఖ్యము

న్యూయార్కు, జూన్ 8:—

అమెరికా రేడియో ఇట్లు చెప్పెను:—

"ఇదివరకు వేసవికాలమున పెటెయిను గారు తమ మంత్రివర్గమును సమావేశపరచిరి. యుద్ధము విరమించి జర్మనీతో యుద్ధవిరామపు టొడంబడిక చేసికొనుటకు ఆ సమావేశములో నిశ్చయింపబడెను. ఇప్పుడు జరుగుచున్న మంత్రివర్గ సమావేశముగూడ అప్పటి సమావేశముతో దీనైనదే నని విచీ ప్రముఖులు తెలుపుచున్నారు.

సిరియా పరిస్థితులను గురించి చర్చ

సిరియా పరిస్థితులను గురించి సాకల్యముగా చర్చ జరిగినది.

విచీలోని విదేశ పత్రికల విలేఖరులకు అనేక నిగ్రంథములు విధింపబడుచున్నవి.

విచీ ప్రభుత్వ వైఖరి కనమ్మతి

టర్కీలో విచీ రాయబారి (అనగా అనాక్రమిత ఫ్రాన్సు తరపు రాయబారి) యొక్క కార్యాలయములో పనిచేయుచున్న ఇరువురు ఉద్యోగులు జీన్ డెస్లెయిను, జీన్ బర్గ్నర్ అనువారు తమ పదవులకు రాజీనామా యిచ్చిరి. డార్లనుగారి మాట విని విచీ ప్రభుత్వము జర్మనీకి పూర్తిగా లొంగిపోవుచున్నందుకు తమ అయిష్టతను రాజీనామాల మూలముగా వెల్లడించుచున్నట్లు వారు చెప్పిరి.

డార్లను-వేగాండు సంభాషణలు

డార్లనుగారు వేగాండు గారితో నేడు కొంతసేపు విడిగా ముచ్చటించి,రని జర్మను ప్రభుత్వ వార్తాసంఘము ప్రకటించినది.

విచీప్రభుత్వముపట్ల టర్కీ ఆగ్రహము

విచీ మంత్రివర్గములో ప్రముఖులగు డార్లనుగారు ఇటీవల టర్కీనిగురించి ఆడిన మాటలకు టర్కీ రేడియో ఇంకను ఆగ్రహమును వెల్లడించుచున్నది. టర్కీ రేడియో నేడు చెప్పినమాటలు:—ఇంగ్లండుపై అక్కసు వెడలగక్కుటతోపాటు, డార్లనుగారు టర్కీని గురించి కొన్ని పరుషోక్తులు పలికిరి. విచీ ప్రభుత్వము తన క్రిందనున్న ఫ్రాన్సు భాగమును, ఫ్రెంచి వలసరాజ్యములను జర్మనీకిచ్చివేయుచు టర్కీకి సంబంధించిన ఆడినకానకు కావలెనని తెలుపుట చాలా విచిత్రముగా నున్నది.

అలెగ్జాండ్రెటాపెకు సంబంధించిన సమస్యల పరిష్కారమును గురించి మాట్లాడుచు డార్లనుగారు ఇంగ్లండుపై నిందమోపుట తమకుగూడ అపఖ్యాతి కలిగించునని విచీ అధికారులు గ్రహింపజాలరా?

లండను, వాషింగ్టనులో అభిప్రాయము

లండను, జూన్ 4:—

విచీ ప్రభుత్వ విధానములో ఇప్పుడు జరుగుచున్న మార్పులు లండనులో, వాషింగ్టనులో శ్రద్ధగా గమనించబడుచున్నవి.

పశ్చిమార్ధగోళము నందలి ఫ్రెంచివలస రాజ్యములు డాకరు భవిష్యత్తు ఏవిధంగా నుండునో యనియు నైటెడు స్టేట్సు ప్రభుత్వపు స్టేటుశాఖ వారు గమనించుచున్నారు. నిన్న విచీమంత్రివర్గ సమావేశము ప్పుడు ఫ్రెంచి వలసరాజ్య కార్యదర్శి హాజరగుట వాషింగటనులో శ్రద్ధగా గమనించుచున్నారు. మామూలుగా కార్యదర్శులు మంత్రివర్గ సమావేశమునకు హాజరుకారు.

ప్రకటన

విచీ మంత్రివర్గ సమావేశమైన తర్వాత వెలువడిన అధికార ప్రకటనలో, గత శనివారం అడ్మిరల్ డార్లను చెప్పిన మాటలదృష్టితో ఫ్రాన్సు-బ్రిటను సంబంధముల గురించి చర్చలు జరిగినవని తెలుపబడినది.

ఫ్రెంచివిమానములు సిరియాకు పంపబడినవి

జర్మనులఆనుమతితో ఆయుధసన్నద్ధ మొనర్పబడిన ఫ్రెంచి విమానములు రహస్యంగా సిరియాకు, టునీసియాకు పంపబడినవని విచీలో తెలిసింది.

బ్రిటిషువాడినుండి ఫ్రెంచిరాజ్యములను రక్షించుట

బ్రిటిషువారు ఫ్రెంచిరాజ్యములపై దాడి జరుపవచ్చును కాబట్టి, ఆ రాజ్యములను రక్షించడానికి విచీప్రభుత్వము నిశ్చయించినట్లు తర్వాత వార్తవచ్చినది.

వేగాండును రక్షణాధికారిగా చేయుట

మంత్రివర్గమువారామోదించిన రక్షణ కార్యక్రమము వేగాండునాని అధీనమున నుంచబడెనని ప్రకటింపబడినది.

వెటెయిను వేగాండు సంభాషణలు

ఆఫ్రికాలో డీగాలీ పక్షమునకు తావులేకుండ చేయు సంకల్పము

లండన్, జూన్ 8:—

ఉత్తరాఫ్రికాలో ఫ్రెంచి వలసరాజ్యములలో స్వతంత్ర ఫ్రెంచినాయకులగు డిగాలీగారికి తావులేకుండ జేయుటకు ఎట్టి చర్యలు గైకొనవలెను విషయమై విచీప్రభుత్వాధిపతియగు పెటెయినుగారు వేగాండుగారితో సంప్రతించిరి. ఉత్తరాఫ్రికాలో డిగాలీగారి ముఖ్యస్థావరమగు చాడ్ పరస్సువద్ద పెటెయినుగారు పంపిన సైన్యములు వచ్చి చేరియున్నవి.

ఫ్రాన్సుటర్కీలవైషమ్యం

తీవ్రమగునట్లున్నది

టర్కీ మంత్రివర్గపక్ష సమావేశము

అంకారా, జూన్ 4:—

విచీమంత్రియగు డార్లనుగారు టర్కీని గురించి ఇటీవల ఆడినమాటలకు టర్కీ మంత్రివర్గపక్షమువారు తీవ్రమగు అసమ్మతి తెలియజేసిరి. టర్కీ విదేశాంగ మంత్రియగు సారాజోగ్లుగారి అధ్యక్షతను ఈసమావేశము జరిగెను.

ఆక్రమిత ఫ్రాన్సులో పత్రికలు

లిస్బను, జూన్ 4:—

ఆక్రమిత ఫ్రాన్సులో పత్రికలన్నియు తమ పేజీలను నాలుగు నుండి రెండుకు తగ్గించుట కొప్పుకొన్నవి. అన్నీ పత్రికలకు ఖరీదు ఒక ఫ్రాంకుగా నుండును.

ప్లిమతులో నౌకానిర్మాణశాల

అన్ని ఫ్యాక్టరీలయందువలెనే ప్లిమతులోని నౌకానిర్మాణశాలయందు కూడ స్త్రీలే ఎక్కువగ పనిచేయుచున్నారు. ఇటీవల రాజదంపతులు ప్లిమతు వెళ్లినప్పుడు ఈ ఫాక్టరీని సందర్శించిరి. అచ్చట పనిచేయుచున్న స్త్రీలతో రాణిగారు ఇష్టాగోష్ఠిజరుపుటను ఈ చిత్రము చూపుచున్నది.

ఇరాకు క్రొత్త మంత్రివర్గము

జమిల్‌మిడ్ ఫాయిగారు ప్రధాని

రషీదాలీ పర్షియా ముఖ్యపట్టణమును చేరుకొనెను

టెహరను, జూను 8:—

ఇరాకులో ఇప్పుడు ప్రభుత్వము ఏర్పరచిన రీజెంటుగారితో వచ్చిన జమిల్‌మిడ్ఫాయిగారు మంత్రివర్గమును ఏర్పరచుటకు అంగీకరించిరి. వీరు పూర్వము నుండియు బ్రిటిషువారికి పరమ మిత్రులు. మంత్రివర్గములో నుండువారందరు బ్రిటిషువారి పట్ల గౌరవము అభిమానము గలవారు.

టర్కీ దిగులు తీరినది

ఇరాకులో బ్రిటిషువారు విజయమందుట వల్ల టర్కీకి దిగులుతీరినది. ఇరాకులో జర్మనులు స్థిరపడుచో అచ్చటినుండి టర్కీపై దండెత్తవచ్చును. అమెరికానుండిగాని ఇండియానుండిగాని టర్కీకి సప్లయిలు ఇరాకు ద్వారానే రావలెను. అచ్చట జర్మను లడ్డుపడుచో, సప్లయిల కాటంకము కలుగును. ఇరాకు బ్రిటిషువశ మగుటవల్ల టర్కీకి ఆ రెండు భయములు తీరిపోయినవి.

రషీదాలీగారు పర్షియాచేరుట

రషీదాలీగారు పర్షియా ముఖ్యపట్టణము చేరుకొనిరి. వారును వారిబృందమును అచ్చట ప్రయాణికుల హోటలులో బసచేసియున్నారు.

ఇరాకు పెట్రోలియము కంపెనీలోని బ్రిటిషు ఉద్యోగుల నందరిని రషీదాలీపక్షం వారు ఖైదీలుగానుంచిరి. వారిప్పుడు విడుదలయ్యెరి.

ట్రాన్సుజార్డను పాలకుని అభినందనము

ఇరాకులో విజయులైనందుకు బ్రిటిషువారి నభినందించుచు ట్రాన్సుజార్డను పరిపాలకులగు అబ్దుల్లాగారు బ్రిటిషువారి పట్ల భక్తి విశ్వాసములను ప్రకటించిరి. ఇరాకు విషయమున అబ్దుల్లాగారు బ్రిటిషువారికి చేసిన సహాయమును ప్రశంసించుచు పాలెస్టయినులో బ్రిటిషు హైకమిషనరగు సర్ హెరాల్డు మైకేలుగారు అబ్దుల్లాగారికి జవాబు వ్రాసిరి.

బాల్కనులలో జర్మను వైమానికదళాధిపతిగానున్న యతనివిమానమును ఇరాకులో బ్రిటిషుఫైటరు విమానములు కూలవేసెననియు అతను మరణించెననియు తెలియుచున్నది.

అబిసీనియాలో బ్రిటిషు విజయం

650 మంది ఇటాలియనులను చుట్టుముట్టుట

కెయిరో, జూన్ 8:—

అబిసీనియాలో సాడ్డూ ప్రాంతములో మిగిలియున్న 650 మంది ఇటాలియను సైనికులను బ్రిటిషువారు చుట్టుముట్టిరి. గొండాగులో బ్రిటిషువారు బాంబులు వేసిరి.

లిబియాలో బెనాఘాజీపై బ్రిటిషువిమానములు దాడిసలిపెను.

చీనాలో జపాను విజయము

జపాను సైనికాధికారి ప్రకటన

తమకు విజయము కలిగెనని చీనావారు తెలుపుట

లండన్, జూను 8:—

చంకింగు ప్రభుత్వమువారి సెంట్రల్ ఆర్మియందలి యోధులపై తమకు గొప్ప విజయము కలిగెనని జపానుసేనలు చెప్పుచున్నవి. అని జపాను సైనికాధికారి యనెను. షాంషీలోచీ వారికి 18 డివిజనులు అనగా 150 వేల మంది సైనికులు కలరు. వీరిని పట్టుకొను పనులు యథాపథిగా జరుగుచున్నవి. ఈ పని పూర్తియైనదనియే చెప్పవచ్చును. షాంషీలో 40 వేల చీనాసైనికులు మరణించిరని ఆయన అంచనావేసెను. 20 వేలమంది ఖైదీలుగా పట్టుకొనబడిరి. చీనాపక్షమునుండి జపాను పక్షమునకు వచ్చినవారి సంఖ్య 60 వేలు అని ఆయన చెప్పెను. ఈ ప్రాంతములో తమకు విజయము కలిగెనని చీనావారు చెప్పినట్లు పాఠకులకు జ్ఞాపకముండును.

చంకింగు విమానదాడిలో విశేషనష్టము

చంకింగు, జూను 8:—

సోమవారమునాడు చంకింగుపై జరిగిన జపాను విమానదాడిలో యిదివరకన్నదును కలుగని జననష్టము కలిగెను. 67 గురు మరణించిరి. చాలమంది కందకములో తలదాచుకొనగా దానిపై బాంబుపడి చాలమంది గాయపడిరి. బోట్లలోని వారు దాదాపు 100 మంది చనిపోయిరి.

చీనాకు 2 వేల విమానములు

కొనుటకు సూచన ఆమోదింపబడుట

షాంఘై, జూన్ 8:—

చీనా విమానదళమునకై శత్రు విమానములను వేటాడు 2 వేల విమానములను కొనుటకు దక్షిణ సముద్రములయందలి చీనావారి నుండి ద్రవ్యము వసూలు చేయు సూచన చీనా సర్వసేనాని చాంకేషేకు గారిచే నంగీకరింపబడెను అని చంకింగు నందలి విదేశాంగశాఖ సహాయమంత్రి చెప్పినట్లు పత్రికలు వ్రాసెను. ధనమునకై విదేశాంగ శాఖ సహాయమంత్రి ఫిలిప్పైనులు, నెదర్లెండు, ఈస్టిండీసు, బ్రిటిష్ మలయాలలో పర్యటనముచేయును.

(రూటరు)

షాంగేలో మరియొక హత్య

నాంకింగు ప్రభుత్వ పరిపాలకుడు చంపబడుట

షాంఘై, జూన్ 8:—

మంగళవారము యిచ్చట మరియొకహత్య జరిగెను. నాంకింగులో నేర్పరుపబడిన జపానుప్రభుత్వ ప్రచారకుడు వాంగీయూషన్ అను నతడు ఫ్రెంచి కన్సెషనులో యిద్దరు చీనావారిచే తుపాకులతో చంపబడెను. చీనావారు పారిపోయిరి.

బర్లినులో పెద్దమంటలు

(88)

సోమవారం రాత్రి బ్రిటిషు విమానదాడి

డస్సెలుడార్ఫు, రూరోర్టు వగైరా చోట్లపై బాంబులు వేసినవి

నార్వేకోస్తాలో ఒక శత్రునావ ముంచబడినది

లండను, జూన్ 8:—

సోమవారం రాత్రి బ్రిటిషు విమానములు పెద్దపేలుడు, చిచ్చుబాంబులను బర్లినులో వేసినవని జర్మనురేడియోలో తెలుపబడెను. కొంతపస్తుపాటం, జననష్టం కలిగెనని తెలుపబడెను. ఉత్తర, వాయవ్యజర్మనీపై గూడ బ్రిటిషువిమానములు దాడి జరిపెనని జర్మనురేడియో తెలిపినది.

బ్రిటిషు మంత్రివర్గ ప్రకటన

బ్రిటిషు విమానమంత్రివర్గంవారిట్లు ప్రకటించిరి:—

బ్రిటిషువిమానములు కొన్ని బర్లినులోని లక్ష్యములపై బాంబులువేసినవి. పెద్దమంటలు బయలు దేరినవి. డస్సెలుడార్ఫు, కూస్టర్గ, రూరోర్టులోపలిరేవు, రూరులోని ఇతర లక్ష్యములపై కూడ బ్రిటిషు విమానములు బాంబులను వేసినవి. ఈ క్షవహారములకు వెళ్లినవాటిలో నాలుగు విమానములు తిరిగి రాలేదు.

క్రొత్త విమానచర్యలు

నిన్నరాత్రి కోస్తావిమానములు సెయింటు నజైరుపై తమ కేమీ నష్టంలేకుండా దాడి జరిపినవి.

నావలపై దాడి

సోమవారం పగలు కీలు కాలువలోనున్న నావలపై బాంబరు విమానముల దాడి జరిపినవి. కాలువలో ఒక నావకు సూటిగా బాంబు తగిలినది.

నార్వే కోస్తా ప్రాంతమున ఒక శత్రు సరఫరానావ ముంచబడినది. పగటి దాడులకు వెళ్లిన వాటిలో రెండు విమానాలు తిరిగి రాలేదు.

రష్యాలో గ్రీసు రాయబారి

వెళ్లిపోవలెనని ఉత్తరువు

లండను, జూన్ 8:—

గ్రీసు స్వాతంత్ర్యము గోల్పోవుటచేత రెండుదేశముల మధ్య రాజ్యాంగ సంబంధములుండుట అక్రమమని చెప్పి రష్యా ప్రభుత్వమువారు గ్రీసు రాయబారవర్గమును వెడలిపోవలసినదని కోరిరి. గ్రీసునందలి సోవియటు రాయబారులను రష్యా రప్పించుచున్నట్లు గూడ తెలుపబడెను. బెల్జియము నార్వే యుగోస్లావియా అక్షిస్ - జపాను ఒడంబడికలో చేరినందుకు అసమ్మతి తెలుపుచు మార్చి ఆఖరున రాజీనామా నిచ్చియుండిన యుగోస్లావ్ మంత్రి గూడ నేడు మాస్కోనుండి టర్కీ వెళ్లిపోయెను. బెల్జియను రాయబారవర్గమువారు గూడ వెళ్లిపోయినారు.

సిరియాలో జర్మను తంత్రం

మతకలహములను పురికొల్పుట

సంపూర్ణమగు అధికారము సంపాదించు ప్రయత్నములు

ఒక్క జర్మను సైనికుడైననులేడని హైకమిషనరు ప్రకటన

బ్రిటిను సిరియా నాక్రమించవలెనని టర్కీపత్రిక సలహా

లండను, జూను 8:—

సిరియాలోనున్న ఆరబ్బు ముస్లిములలో బ్రిటిషువారి పట్ల వ్యతిరేక భావము వ్యాపింపజేయుటకు జర్మనులు చాలా గట్టి ప్రచారము చేయుచున్నారు. ముస్లిం దేశములలో యూదులను ప్రవేశపెట్టి ముస్లిములకు బ్రిటిషువారు జీవనోపాధి లేకుండజేయుచున్నారని చెప్పుచు, ఉచితముగా ఆహారము సారాయి వారికి సప్లయిచేయుచు వారి అభిమానము చూరగొనుటకు జర్మనులు ప్రయత్నించుచున్నారు. ముస్లిములలో షియాలలోమాత్రము జర్మను తంత్రము పనిచేయలేదు. సిరియను క్రైస్తవులందరు బ్రిటిషుపక్షాభిమానులు. సిరియాలో ఫ్రెంచివారిలో చాలామంది బ్రిటిష్ పక్షమును ననుసరించుటకుసిద్ధముగానున్నవారే. రయాకు విమానాశ్రయముపైన ఎగిరిన బ్రిటిషు విమానములను ఎదిరించుటకు పంపబడిన మూడు ఫ్రెంచివిమానములలో రెండు బ్రిటిష్ విమానముల పక్షముచేరి వాటితో కలసి ఎగిరిపోయెను. సిరియాలో ట్రిపాలీలో పెట్రోలు శుద్ధిచేయు యంత్రాగారమును పాడుచేసినది ఫ్రెంచివారే. విచీ ప్రభుత్వ చర్యలు సిరియాలో చాలామందికి నచ్చలేదు. బ్రిటిషువారు పోయి సిరియాను ఆక్రమించుచో అడ్డు చెప్పవారు చాలా తక్కువమంది యుందురు. మతకలహములు పెంపొందించుటమూలంగా సిరియాలో తమ అధికారమును పెంపొందింపజేసికొనుటకు జర్మనులు ప్రయత్నించుచున్నారు. కనుక బ్రిటిషువారు వెంటనే సిరియాను ఆక్రమించవలసియుండుననియు, జర్మనులు చేయుచున్న ప్రచారముమూలంగా త్వరలో సిరియాలో మతకలహములు ప్రారంభము కావచ్చుననియు రూటరువిలేఖరి తెలిపెను. సిరియాహైకమిషనరను డెంట్జ్ గారు పాలెస్టయిను సరిహద్దుదగ్గర తగినచర్యలు గైకొనుచున్నారు.

సిరియాలో జర్మనుసైనికులున్నారా?

సిరియాలో లటాకియాలో జర్మనులు దిగిరని టర్కీనుండి వార్త వచ్చినది. ఈ వార్త నిజమనిగాని కాదనిగాని ఇంగ్లండులో గ్రహింపడుటలేదు. బ్రిటిషుయుద్ధనావల విమానముల కన్నుకప్పి జర్మనుసైనికులను మోసికొనిపోవు నావలొకటి రెండు సిరియా చేరియుండుట కవకాశము లేకపోలేదు. గాని జర్మనులు చాలామంది సిరియాలో దిగిరనుటకు ఆధారములేదు.

హైకమిషనరు ప్రకటన

సిరియా నెబనానులలో ఒక్క జర్మను సైనికుడైనను దిగలేదని హైకమిషనరను డెంట్జ్ గారు ప్రకటించిరి. జర్మనీకిగాని మరియే యితర దేశమునకుగాని ఫ్రాన్సుగాని ఫ్రెంచివలసరాజ్యములుగాని లొంగవని వీరు తెలిపిరి.

విచీ (అనాక్రమిత ఫ్రాన్సు) జర్మనీతో చేరినదనియే టర్కీవారభిప్రాయపడుచున్నారు. బ్రిటెనుతో యుద్ధము తటస్థించినను భయముతో సిరియాలోని ఫ్రెంచి అధికారులు జర్మనవిమానములను యుద్ధసామగ్రిని సిరియానుండి తొలగించవలెననే పేడుకొనుచున్నారని బయలుదేరిన వార్త లక్షత్యము. సిరియాకుపోవు ప్రతినావయు శత్రునావగా పరిగణింపబడునని బ్రిటెను త్వరలో ప్రకటించవలసివచ్చెను.

సిరియాలో అలెప్పో మొదలైన పట్టణములలో జర్మను ప్రాబల్యము కనబడుచున్నది. జర్మనులు క్రైస్తవమతి విధ్వంసకులని లెబనానులో ఒక పలుకుబడిగల క్రైస్తవపత్రిక వ్రాసినది. దాని పలుకుబడిని గమనించి దానిపైన ఎట్టిచర్య గైకొనకుండ లెబనాన్ అధికారులు మానుకొనిరి.

టర్కీపత్రిక సలహా

అంకారా, జూన్ 8:-

టర్కీపత్రికయగు అక్సాములో టర్కీ పార్లమెంటు సభ్యులగు నాడెక్‌గారిట్లు వ్రాసిరి:-

"అడనానాగాని సిరియాగాని తనదనుటకు ఫ్రాన్సుకు ఎటువంటి హక్కులేదు. సిరియా స్వతంత్ర రాజ్యముగా పరిగణింపబడునను మరతులమీదనే తమ అధీనములోనున్న సిరియాను టర్కీవారు వెనుకవడలు కొనిరి. జర్మనీచేత పరాజితమైన ఫ్రాన్సు అడనా కావలెననికోరుట పిచ్చితనము. జర్మనీతో ఫ్రాన్సు సహకారముచేసిన చేయవచ్చును. కాని అందుకు అడనా కావలెనని కోరుట ఎందుకు?

సిరియాను బ్రిటిషువారు వెంటనే ఆక్రమించుట మంచిది. సిరియాలో స్థిరపడే అచ్చటినుండి పైప్రసుపై దండయాత్ర సాగించుట జర్మనుల సంకల్పము. సిరియాకు పైప్రసు చాలాదగ్గర. జర్మనులకన్న ముందుగా బ్రిటిషువారే సిరియాను స్వాధీనపరచుకొనుచో పైప్రసువిషయమై భయపడవలసిన అవసర ముండదు."

బ్రిటిషు సైనిక సన్నాహములు

సిరియా ప్రక్కదేశములను ఇరాకు పాలెస్టైయినులలోను సిరియా తూర్పు దక్షిణ సరిహద్దులవద్దను బ్రిటిషువారు తమ సైన్యమును చేర్చుచున్నారు. సిరియాలో ఇప్పుడు జర్మను సైనికులు కొద్దిమందియే ఉండియుందురు. కాని జర్మనులశక్తి సామర్థ్యముల నీతేప బ్రిటిషువారు చులకన జేయరు. వారి కపటోపాయములు నెదిరించుటకు సర్వవిధముల సిద్ధముగా నుందురు.

పెటెయిను-వేగాండు సంభాషణలు

విచీ ప్రభుత్వాధిపతియగు పెటెయిను గారు వేగాండుగారితో సిరియా పరిస్థితులను గురించి ముచ్చటించిరి. వేగాండుగారికి సిరియా పరిస్థితులను గురించి మంచి అనుభవముకలదు.

బ్రిటిషు కార్మికులు లొంగరు

దాస్యమునకు తలయొగ్గరు

బ్రిటిషుమంత్రి బెవిన్ సందేశము

లండను, జూను 8:—

బ్రిటిషు కార్మికు లెప్పటికినీ లొంగరు, అని యునైటెడుస్టేట్సులోని సాంఘికసేవకుల జాతీయమహాసభకు రేడియోలో ఉపన్యసించుచు, బ్రిటిషు కార్మికమంత్రి బెవిన్ పల్కెను.

ఈ యుద్ధం ధర్మమైనదని నమ్మినందున కార్మికులందరు హృదయపూర్వకంగా తోడ్పడుచున్నారు. మా ఆధ్యాత్మిక పవిత్రతను నిలబెట్టుకొనుటకు మేము కృతనిశ్చయులమై యున్నాము. మేము మళ్లీ దాస్యమునకు తలఒగ్గము. అందువల్ల కార్మికులు దేశంలోని యితరులతోపాటు యీయుద్ధాన్ని విజయవంతంగా ముగించేటంతవరకు సాగించవలెనని పట్టుదలతో నున్నారు.-అని అతడు తెలిపెను.



కెయిజరు మరణము

బెర్లిను, జూను 4:—

కెయిజరు రాజు మరణించెను.

బ్రిటనుపై శత్రువిమానములు

బాంబులు వేయలేదు

లండను, జూను 4:—

నిన్న చీకటిపడినది మొదలు ఇవాళ వేకువజామరకు శత్రువిమానములు ఎక్కువ రాలేదు. కొన్నిమాత్రమే బ్రిటను కోస్తాలో చాలా దూరముననున్న పట్టణాలకు వచ్చినవి. కాని బాంబులు వేయలేదు.

రుమేనియా

నియంత్రరాజ్యము కానుండుట

రోము, జూన్ 8:—

రుమేనియా ప్రభుత్వములో పార్లమెంటులేని నియంత్రరాజ్యమగునని ఇటాలియనుప్రచార ఏజన్సీకి బుఖారెస్టునుండి వార్త వచ్చినది. జనపరిషత్తు గాయకు మంత్రులు గానున్న ప్రధానాధిపతులను తొలగించి జనరల్ యాంటనెస్కుగారు రాజనీతిజ్ఞులను, యంత్రశాస్త్రజ్ఞులను మంత్రులుగా నియమించును. తరువాత ఆయన పార్లమెంటును రద్దుచేసి నాజీసహకారవిధానములపై నాధారపడ్డ ప్రతినిధిసంస్థ నేర్పరుచును అని వార్త తెలుపుచున్నది.

హిట్లరిజమును నాశన మొనర్పవలెను

(వి)

కార్మికపక్ష మహాసభలో అట్లీగారి ప్రసంగము

ప్రధాని సందేశము

80 ఏండ్ల బ్రిటిషు కార్మికనాయకుని ఈ దోబూచి

లండను, జూన్ 3—

స్వాతంత్ర్యపక్షమున నేడు కార్మికులు ఏకమై నిలిచియున్నారు. అని ఆంతర్జాతీయ కార్మిక సోషలిస్టు సంఘాధ్యక్షులైన డామిక్ హాయిల్మన్స్ బ్రిటిషు కార్మికపక్ష మహాసభలో నేటి సమావేశమున పలికెను.

కార్మికులు త్యాగానికి వెనకబడరు

ఇంకా దేశంలో ఎక్కువ త్యాగం అవసరమైనా, కార్మికులు వెనకబడరు కాని అపరిమితలాభపంపకములను త్యాగంచేయనిచో మరుక్షణంలో ఈ యుద్ధం దని ప్రేక్షకయూనియను కాంగ్రెసు అధ్యక్షుడు జార్జిగిబ్సను తెలిపెను.

నిరంకుశత్వము క్రింద యూరపుఖండమున బాధపడుచున్న తోడికార్మికుల గౌరవార్థము ప్రతినిధులు మౌనంగా లేచి నిలచుటతో సమావేశం పూర్తిఅయినది. తర్వాత అందరు జాతీయ కార్మికగీతమును పాడిరి.

హిట్లరిజం నాశనంకావాలి—అట్లీగారి ప్రసంగము

లండనులో మంగళవారంనాడు జరిగిన బ్రిటిషు కార్మికపక్ష వార్షికమహాసభలో కామన్సుసభ నాయకుడు సి. ఆర్. అట్లీగారు మాట్లాడుచూ, బ్రిటనుకు దండయాత్రోపద్రవము ఇంకా అలాగే ఉన్నదని చెప్పెగి. కేవలం రక్షణపద్ధతినే ఉన్నచో విజయము కలుగదంటూ, ఆయన ఇట్లనెను: "మనము నేడు పీటమీద నిలచియున్నాము. పూర్వంకంటె బలంగా నిలనియున్నాము. మనకు కొన్ని నష్టములు కలిగినది నిజమే. మనకు తీవ్రనష్టములు కలిగినవి. జయములు కూడ కలిగినవి. మన మింకా పూర్తిగా దీటింపబడకుండుట వింతసంగతే. హిట్లరుకు పరాజయములు, జయములుకూడ కలిగినవి. హిట్లరు ఎంతో ముందునుండి యుద్ధకృషి ప్రారంభం చేసినాడు. కాని మిత్రమండలి వారుకూడ హిట్లరుతో సమానస్థితికి చేరుచున్నారు. బ్రిటిషు కార్మికులు అద్భుతంగా పనిచేసారు.

యుద్ధం నైతిక సిద్ధాంతాలకొరకు

హిట్లరుతో ఏవో మాటలు జరుపవచ్చునని, ఒడంబడిక చేసుకొనవచ్చునని ఇంకా నిరూపిత మవబడుతున్నది. అలా అనేవారు చాలా కొద్దిమందిమాత్రమే. ఈయుద్ధం ఆధ్యాత్మిక, నీతి సిద్ధాంతాలకొరకని ఇప్పుడు గ్రహిస్తున్నారని అనుకొంటున్నాను. ఈ యుద్ధాన్ని జయప్రదంగా ముగించడానికి ప్రభుత్వసభ్యులందరూ గట్టి పట్టుదలతో నున్నారు. ఇక అనుమానము లేదు. మాకు, తేదనుము లేవు. హిట్లరిజమును నాశనముచేయుటతప్ప వేరుమార్గంలేదు.

సోవియటురష్యాగతి ఏమి?

హిట్లరు త్వరితంగా విజయం పొంది చరిత్ర పుటలలో [illegible] కాలగర్భంలో కలిసిపోయినాడు అని నమ్మి, అట్లీగారు గట్టిన్నారు. యూరపు ఇటూ అటూ అంతా హిట్లరు ప్రాకుసమయం వచ్చింది. సోవియటు రష్యా ఇంకా జర్మనీతో యుద్ధోద్యోగంగా కూర్చుటుందో, లేక జర్మనీకి తర్వాతి భోజ్యపదార్థ మవుతుందో ఎవరికి తెలుసు? జర్మనీ అంతా స్వాధీనపరిచేశము మరేదీ లేదు. యూరపులో ఎక్కడ స్వతంత్రులున్నా, వారంతా బ్రిటిషుపక్షమున నున్నారు. ఈ యుద్ధంలో ఏమిజరిగినప్పటికి అట్లాంటిక్ ఆవల యున్నైటెడు స్టేట్సులోను దక్షిణ అమెరికాలోను గ్రహించి యున్నారు. బ్రిటనుఒంటరిగ నిలబడలేదు. నాగరికత, ప్రజాస్వామ్యములకు నాయకమణిగా బర్మరత్వమును ప్రతిఘటిస్తున్న దని గుర్తించినారు. మనము గతపంతత్వమును గమనించి బయటపడవచ్చిన విషయ పరీక్షల గురించి ఆలోచిస్తే, ఇప్పట్లో రాగల అన్ని పరీక్షలనూ ఎదుర్కొని, నెగ్గి, బయటపడగల మనే నమ్మకము నాకు గట్టిగా నున్నది.

"నక్క" మనులోనీ

ఇటాలియనులపై బ్రిటిషువారికి కలిగిన విజయములను కొంచెపరచ కూడదు. హిట్లరుకు ఇటలీ సహాయంగా ఉండులకు మారుగా, అతడిప్పుడు దానికి సహాయపడవలసివచ్చుచున్నది. మాంసం ముక్కలు కొరుకుతాయని పులివెంటబడిన నక్కలలో మనులోనీ ఒకడు, అని అట్లీగారు చెప్పిరి.

ఫ్రెడ్ వాట్కిన్సుగారి దీక్ష

కార్మికనిర్వాహకవర్గమువారు తెలిపిన ప్రకటనకు ప్రత్యామ్నాయము లేదని రైల్వే కార్మికనాయకుడు ఫ్రెడ్ వాట్కిన్సు పలికి "హిట్లరిజం సిద్ధాంతప్రచారస్థానము లయ్యేదానికంటె ఈ దేశంలోని ప్రతి చర్చీకూడా బాంబులవల్ల నాశనమై పోవడం నాకు ఇష్టము" అనెను.

హోస్ రాక

కార్యనిర్వాహకవర్గ భ్యుడు నోయెల్ బేకర్ చర్చిలు జనాభిప్రాయ, జర్మనీ గూఢచర్యములో ఎప్పటికినీ నెలవనే లేదని నమ్మినందునను అనేకమంది శాంతికాంక్షలను అణగద్రొక్కినన్నారని తలచినందునను హోస్ బ్రిటనుకు వచ్చినాడని చెప్పెను. కాని హిట్లరుతో మరతులంటే ముక్కెన్నన్న దిని యెరుగని దాస్యమని మనకు తెలుసు. బ్రిటను రేపు సంధిపత్రములో సంతకముపెట్టినా, తన ఆయుధములను ఒక్క తుపాకీకూడ తగ్గించదు. ఏమినమ్మనన్నినాసరే, శాంతిని హత్యచేసినవారితో తమప్రభుత్వం దేనినీ సంధిచేసుకొన నీయకూడదని బ్రిటిషుకార్మికులు దీక్షతోనున్నారు, అని బేకర్ తెలిపెను.

వోటు

కార్యనిర్వాహక వర్గమువారు తయారుచేసిన మెమోరాండంకు అనుకూలంగా 24,30,000 వోట్లు, వ్యతిరేకంగా 19,000 వోట్లు ప్రతినిధుల కార్డులు బట్టి లెక్కచేయగా వచ్చిన పార్టీలో పెద్ద ప్రేక్షకయూనియనుల పొరుకుబడి దీనికల్ల బాగా తేలుచున్నది. వాటి వైఖరి స్పష్టమైనది.

చైన్ జేసన్ సలహా

పార్లమెంటులో చేస్సు కార్మికపక్ష ప్రభుత్వమైన చైన్ జేసన్ ఒక ఉపన్యాసం నేసాడు. దానిని శాంతిసూచనగా ప్రతినిధులు అర్థంచేసుకొన్నారు. "కడవరకు పోరాడు తామనే విధానంకంటె మరేదైనా ఉండాలని," అతడు సూచించెను. పదభ్రష్టగల స్త్రీపురుషులు [illegible] బ్రతుకుతున్నారని నమ్మలేనివని నిశ్చయించేయవలెనని [illegible] తెలిపెను.

80 ఏండ్ల ముసలివానిమాట

అనేకమంది వక్తలు జేసన్‌గారివైఖరిని విమర్శించినతర్వాత, 80 ఏండ్ల ముసలి డాకు కార్మికుల ప్రేక్షకయూనియను నాయకుడు జెఆట్లెతీ లేచేటప్పటికి 600 మంది ప్రతినిధులకు కంఠాలు నీరుక్రమ్మినవి. అతడు చాలా ఉద్రేకంగా మాట్లాడుతూ "నాజీలు ఇంతవరకు నరకంనుండి పంపించబడిన క్రూరసాంకేతికుల కెల్ల క్రూరులని" ఖండించెను. "నేనే దేవుడ్డి అయితే, యుద్ధం నిష్ఫలమైనదని గ్రహించినక తెలివితక్కువగా నున్నింగును మానవజాతిని తుడిచివేసే వాడిని- అని టిల్లెట్ అన్నాడు. "నాకంటే శాంతి కాంక్షలని తిరుద్దాపడేవా డుండెడు. అయినా దీని అంతంవరకు మనం పోరాడవలెను. నేను తుపాకికి ఎరకావడానికికి చాలా ముసలివాడినై పోయినాను. కానిస్వాతంత్ర్యం కొరకు ఇంకా పోరాడగలను."

పదిలక్షల మంది బొగ్గుగనులవారు, వారి భార్యలు ఆత్రితులు అందరు పార్టీప్రకటనను బలపరుస్తున్నారని వారి అధ్యక్షుడు విల్ లాథర్ తెలిపెను.

నౌకాపరిస్థితి విషమంగా

[illegible] ది

నౌకాపరిస్థితి అతివిషమంగా నున్నది. అని కార్మికపక్ష సభలో షిన్‌వెల్ గారు తెలిపిరి. "శత్రువుచర్యవల్ల [illegible] మనవారివలన స్వదేశంలో [illegible] చేయుటకు [illegible] పట్టపడిన నావలకు బదులు నావలను మనస్వంతకృషివల్ల అమరికా సహాయంతో చేర్చలేకపోతే, విజయం చూపు మీరలో నున్నదో అని నాకు సంశయం కలుగుచున్నది. అభిరు విజయం మనపక్షపు బలం అధికంగా నుండుటపైనే ఆధారపడి యున్నదని, పార్లమెంటు సభ్యుడు షిన్‌వెల్ తెలిపెను.

గ్రీకు ప్రధాని సందేశము

ఆట్లీగారికి గ్రీకు ప్రధాని పంపిన తంతిలో విజయం చేకూరవన్న తన నమ్మకమును తెలిపెను. యుద్ధకృషిలో కార్మికులు చేసిన సేవకు వందనము లర్పిస్తు, మూడేరాసు ఇట్లు తెలిపెను. "బ్రిటను మిత్రమండలి పాల్గొనుచున్న ధీరయుద్ధంవల్ల గ్రీకు, మరియితర ప్రజలయదుములు త్వరలో గట్టెక్కగలవని నామ్మకము. కార్మికకాదర్శములవిజయము యుద్ధవిజయంతోపాటు చేకూరునని నా ఆశ."

శాంతి ఆశయములు

(*)

బ్రిటిషు కార్మికపక్ష ప్రకటన

జాతీయ సమాలోచనావ్యాకత

లండను, జూన్ 4:

నిన్న సంగమవారం బ్రిటిషు కార్మికపక్ష వార్షికసభలో [illegible] యుద్ధానికి [illegible] అని అంగీకరించారు. ఇప్పుడు బుధవారం కార్మికపక్ష శాంతి ఆశయము లెటువంటివో కార్యనిర్వాహకవర్గం వారు ప్రకటించిన మెమొరాండం యింతో దాని మీద చర్చ ప్రారంభమైంది. ఇప్పుడు సంపూర్ణంగా జాతీయ సమాలోచన ఒకటి యేర్పడవలెననియు, పనియతీ అదే తుదకు శాంతిస్థాపనగా పరిణమిస్తుందనియు మెమొరాండంలో పేర్కొన్నారు. నిరుద్యోగులు యెంతో జనం ఉండటం గుర్తుపట్టినారు. ఆ విధంగా కష్టపడే ప్రదేశాలు లేకుండా చేయవలెనన్నారు. యుద్ధసమయంలోనైనా శాంతిసమయంలోనైనా ఉద్యోగాలలో ఉండవలసి వేతనానికాజకీయవిధానాలలో అదే యూజమాన్యము త్రం వహించగా దన్నారు.

కార్మికపరిపాలక యెన్నికలు

[illegible] యెన్నికలు జరిగినవి వాటిలో అదివరకు సభ్యులుగా ఉన్నవారు ముగ్గురు తమ స్థానాలను కోల్పోయినారు వారిలో 1929 సార్వత్రిక పాలనలో సభ్యత్వమున్న మిస్ సూసన్ లారెన్స్ ఒకరు.

కూడదని బ్రిటిషుకార్మికులు దీక్షతోనున్నారు, అని బేకర్ తెలిపెను.

వోటు

కార్యనిర్వాహక వర్గమువారు తయారుచేసిన మెమోరాండంకు అనుకూలంగా 24,30,000 వోట్లు, వ్యతిరేకంగా 19,000 వోట్లు ప్రతినిధుల కార్డులు బట్టి లెక్కచేయగా వచ్చిన పార్టీలో పెద్ద ప్రేక్షకయూనియనుల పొరుకుబడి దీనికల్ల బాగా తేలుచున్నది. వాటి వైఖరి స్పష్టమైనది.

చైన్ జేసన్ సలహా

పార్లమెంటులో చేస్సు కార్మికపక్ష ప్రభుత్వమైన చైన్ జేసన్ ఒక ఉపన్యాసం నేసాడు. దానిని శాంతిసూచనగా ప్రతినిధులు అర్థంచేసుకొన్నారు. "కడవరకు పోరాడు తామనే విధానంకంటె మరేదైనా ఉండాలని," అతడు సూచించెను. పదభ్రష్టగల స్త్రీపురుషులు [illegible] బ్రతుకుతున్నారని నమ్మలేనివని నిశ్చయించేయవలెనని [illegible] తెలిపెను.

80 ఏండ్ల ముసలివానిమాట

అనేకమంది వక్తలు జేసన్‌గారివైఖరిని విమర్శించినతర్వాత, 80 ఏండ్ల ముసలి డాకు కార్మికుల ప్రేక్షకయూనియను నాయకుడు జెఆట్లెతీ లేచేటప్పటికి 600 మంది ప్రతినిధులకు కంఠాలు నీరుక్రమ్మినవి. అతడు చాలా ఉద్రేకంగా మాట్లాడుతూ "నాజీలు ఇంతవరకు నరకంనుండి పంపించబడిన క్రూరసాంకేతికుల కెల్ల క్రూరులని" ఖండించెను. "నేనే దేవుడ్డి అయితే, యుద్ధం నిష్ఫలమైనదని గ్రహించినక తెలివితక్కువగా నున్నింగును మానవజాతిని తుడిచివేసే వాడిని- అని టిల్లెట్ అన్నాడు. "నాకంటే శాంతి కాంక్షలని తిరుద్దాపడేవా డుండెడు. అయినా దీని అంతంవరకు మనం పోరాడవలెను. నేను తుపాకికి ఎరకావడానికికి చాలా ముసలివాడినై పోయినాను. కానిస్వాతంత్ర్యం కొరకు ఇంకా పోరాడగలను."

పదిలక్షల మంది బొగ్గుగనులవారు, వారి భార్యలు ఆత్రితులు అందరు పార్టీప్రకటనను బలపరుస్తున్నారని వారి అధ్యక్షుడు విల్ లాథర్ తెలిపెను.

నౌకాపరిస్థితి విషమంగా

[illegible] ది

నౌకాపరిస్థితి అతివిషమంగా నున్నది. అని కార్మికపక్ష సభలో షిన్‌వెల్ గారు తెలిపిరి. "శత్రువుచర్యవల్ల [illegible] మనవారివలన స్వదేశంలో [illegible] చేయుటకు [illegible] పట్టపడిన నావలకు బదులు నావలను మనస్వంతకృషివల్ల అమరికా సహాయంతో చేర్చలేకపోతే, విజయం చూపు మీరలో నున్నదో అని నాకు సంశయం కలుగుచున్నది. అభిరు విజయం మనపక్షపు బలం అధికంగా నుండుటపైనే ఆధారపడి యున్నదని, పార్లమెంటు సభ్యుడు షిన్‌వెల్ తెలిపెను.

గ్రీకు ప్రధాని సందేశము

ఆట్లీగారికి గ్రీకు ప్రధాని పంపిన తంతిలో విజయం చేకూరవన్న తన నమ్మకమును తెలిపెను. యుద్ధకృషిలో కార్మికులు చేసిన సేవకు వందనము లర్పిస్తు, మూడేరాసు ఇట్లు తెలిపెను. "బ్రిటను మిత్రమండలి పాల్గొనుచున్న ధీరయుద్ధంవల్ల గ్రీకు, మరియితర ప్రజలయదుములు త్వరలో గట్టెక్కగలవని నామ్మకము. కార్మికకాదర్శములవిజయము యుద్ధవిజయంతోపాటు చేకూరునని నా ఆశ."

అత్యుత్తమమైన వజ్రములకు

[illegible]

భాగ్యలక్ష్మి

[illegible] బిల్డింగ్

[illegible] జూరు

పార్కు టౌన్, మద్రాసు

[illegible]

మధ్యాహ్నము 1 గంటవరకు తెరచియుండును.

బొంబాయిలో మతకలహములు శాంతించుట

మొత్తం మరణములు 42
గాయపడినవారు 222
అరెస్టులు 1850

రేడియోద్వారా ప్రజలకు ప్రబోధము

బొంబాయి, జూన్ 4:—

గతరాత్రియును నేటి ఉదయము 8 గంటల వరకును బొంబాయిలో అల్లరు లేదియు జరుగలేదు శాంతముగానే యున్నది.

బొంబాయి, జూన్ 3:—

నేటిసాయంకాలం అ. భా. మహమ్మదీయ వాణిజ్యసంఘ వారు సభచేసిరి. మహమ్మదీయులు అల్లరులకుగాను అభ్యర్థనవహించిరి. ఈ కొట్లాటలవల్ల బొంబాయిలో వ్యాపారం దెబ్బతింటోంది గనుక యూ అల్లరులను శాంతింపజేయుటకు ప్రభుత్వాధికారులు గట్టి చర్యలను జరుపవలెను. అన్ని భాషలలోను ప్రజలకు ప్రబోధించుచు కరపత్రములను పంచి పెట్టవలెనని యు రేడియోద్వారా ప్రబోధము చేయవలెననియు [illegible] సూచింపబడెను.

బొంబాయి, జూన్ 3:—

నేటి ఉదయము ఒక్కడు మాత్రము కత్తితో పొడుచబడెను. సాయంకాలము కూడా ఒక దౌర్జన్యము జరిగెను. 4 గురు చేరి ఒక హిందువును కొట్టిరి. వంటనే హిందువులు పోలీసువారిని పిలిచిరి. దెబ్బలుకొట్టిన వారిని పోలీసువారు పట్టుకొనిరి. ఇంతవరకు 1850 మంది యీ బొంబాయి కొట్లాటసందర్భంలో అరెస్టుచేయబడి యున్నారు. మొత్తం 42 మంది మరణించిరి. 222 మంది గాయపడిరి. (అ. ప్రె.)

బొంబాయిలో శాంతి ఏర్పడుచుండుట

గత రాత్రి, నేటి ఉదయము కొట్లాటలు జరుగలేదు

బొంబాయి, జూన్ 4:—

నిన్న అంత యెక్కువగా కొట్లాటలు లేవు గత రాత్రి నేడు ఉదయము శాంతముగా జరిగిపోయినది. కలహములు జరుగుచున్న తావులలో యిదివరకు సుకంటె యెక్కువ దుకాణములు తెరువబడియున్నవి. హిందువులు, మహమ్మదీయులు కలిసికూర్చున్న ప్రాంతములలో మాత్రము అక్కడక్కడ కొట్లాటలు జరుగుచున్నవి. త్వరలో నగరములో శాంతి యేర్పడునట్లు కనబడుచున్నది. పోలీసు బందోబస్తీ బాగుగానున్నది.

విచారణ సంఘములవలన ప్రయోజనములేదు

ప్రభుత్వ ప్రకటన

ప్రభుత్వమువారు ఈ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

బొంబాయి, అహమ్మదాబాదు నగరములలో కొట్లాటలవిషయమై బహిరంగవిచారణ జరుపవలెనని ప్రభుత్వమువారికి విజ్ఞాపనలు చేరినవి. ఇందు విషయమై ప్రభుత్వమువారు తుది నిర్ణయము గావించలేరు. బెనను, రాష్ట్రమంతట కొట్లాటలు తగ్గి, అభికారులమండి సమగ్ర నివేదికలు వచ్చినకు విచారణ జరుపబడదు. ఇట్టి విచారణ జరుపుటవలన రెండు సంఘములు ఒకరిమీద నొకరు ఆరోపణలు చేసికొందురు. మతి కలహములు పెరుగును. ఒక మతమువారు మరియొక మతము వారిపై కుట్రపన్నుచో ప్రజలు పోలీసులకు తెలుపునో, పోలీసులు విచారించెదరు. ఎప్పుడో విచారణ జరుగునని యిప్పుడు ఈ కుట్రలవిషయమైబయటపెట్టకపోవుటవిమ్పి మోజనము. కనుక ప్రజలు తాముచూచినట్టి, చెవులతో విన్నట్టివానినే పోలీసులకు తెలుపవలెనా, వదంతులనుగూర్చి చెప్పుట, ఊహించి చెప్పుటనికిరారు. పైకి స్వల్పముగా కనబడు విషయములు పోలీసులకు చాలప్రయోజనకరములుగా నుండునని మాత్రము గ్రహింపవలెను. (అ. ప్రె.)

మురికిలో ఎప్పుడూ అపాయమున్నది
క్రిమున్నిచంపే లైఫ్‌బాయ్ కుటుంబాన్నికాపాడుతుంది.

తండ్రి పనిలోను, పిల్లలు ఆటల్లోను, తల్లి వంటలోను, అందరూకూడా మురికివల్ల అపాయానికి గురౌతారు. ఎందుచేతనంటే అన్నివిధాలైన మురికిలోను క్రిములు ప్రబలంగా ఉంటై. క్రిములుతో తల్లి చీముపట్టించి, రక్కులని అపాయకరంగాచేయును. లైఫ్‌బాయ్ సబ్బును ఈ సూక్ష్మ క్రిములవల్ల మీ కుటుంబానికి కలిగే అపాయాలకి రక్షణగానుండనీయండి. ఎందుచేతనంటే లైఫ్‌బాయ్ సూక్ష్మ క్రిములని చంపే సబ్బు.

దినిసుంచి సమృద్ధిగావచ్చేనురుగు ఆరోగ్యదాయకమగు మూలద్రవ్యములుకల్గి రోగవ్యాప్తినుండి రక్షిస్తుంది.

లైఫ్‌బాయ్‌లో సుఖమైనురుగు సమృద్ధిగాఉంది. ఇంకా చర్మాన్ని బొబ్బలు, పొక్కులనుంచి కాపాడేశక్తి ఉంది. దీన్ని మీ కుటుంబానికి ఆరోగ్యమిచ్చే సబ్బుగాచేసి, రోజు నిత్యమూ వాడేట్టుచేయండి.

లైఫ్‌బాయ్ మంచి ఆరోగ్యమిచ్చే సబ్బు



LEVER BROTHERS (INDIA) LIMITED L. 23—86 TL

గ్రీకుల తిరుగుబాటు

గ్రీసులో జర్మనుల ఇబ్బందులు

కెయిరో, జూన్ 3:—

గ్రీసులోని గ్రీకులు చాలా తిరుగుబాటు భావముతో ప్రవర్తించుచున్నారు. ముఖ్య భవనములమీద నున్న జర్మను జెండాలను ఊడపీకిరి. జర్మనులకు చేరనీయకుండ చాలా ఆహార పదార్థములను రహస్యంగా నిలువ చేయుచున్నారు. బ్రిటిషు పైలీలపట్ల బహిరంగంగా సానుభూతి చెల్లడించుచున్నారు.

ఇట్టి నేరములకు మరణశిక్ష విధింపబడునని జర్మనులు ప్రకటించిరి.

గ్రీసులో కంచు విగ్రహములను జర్మనులు కరిగించి కంచు యుద్ధావసరముల కుపయోగించుచున్నట్లు తెలియుచున్నది.

సోవియట్ ప్రకటన

చెన్నపురి, జూన్ 4:—

సిరియానుండి వచ్చుపోవు లెబినాన్‌కు పోవువచ్చు తంతివార్తలు వెంటనే ఆపు చేయబడెనని, పశ్చిమతీరానికి పోయేవి ఆలస్యమగును.

రాత్రి సెంట్రలు వదలిన రైళ్లు

చెన్నపురి, జూన్ 4:—

రాత్రి మద్రాసు సెంట్రల్ స్టేషను వదలిన రైళ్లు బేసిన్ బ్రిడ్జిదగ్గర మరమ్మతుచేయుట వల్ల అరగంట ఆలస్యముగ పోయినవి.

శ్రీనివాసన్ గార్లు

బొంబాయి, జూన్ 4:

హిందూసంపాదకుడు శ్రీ. శ్రీనివాసన్ గారు, స్వదేశమిత్రన్ సంపాదకుడు, సి. ఆర్. శ్రీనివాసన్‌గార్లు, నేడుమద్రాసు ఎక్స్‌ప్రెస్‌లో మద్రాసుకు బయలుదేరిరి.

గూడవర్గభూములు తిరివలిక్కేణి:—

గూడవర్గభూములకు జూన్ 1 వ తేదీన జరిగిన ఎన్నికలో శ్రీ కే. రామకృష్ణపిళ్ల, శ్రీ పి. రాజగోపాలపిళ్ల గారలు ట్రస్టీలుగ ఎన్నుకొనబడిరి.

ఉచితము! ఉచితము!! ఉచితము!!!



దాని ఆకారము పైనున్న బొమ్మలోలాగుననే యుండును. అది చూచుటకు నిజమైన రివాల్వరులాగుననే భయంకరధ్వని జేయును. 15 ఔన్సులు బరువు 7 అంగుళములు పొడవు. దాని మేగజైను వంటవెంటనే 6 తూర్లు ప్రయోగించును. దాని భయంకరధ్వని అడవిమృగములకు సైతము భీతికల్గించును. ఇది శత్రువులు, దొంగల బారినుంచి కాపాడుటకు మంచి రక్షకభటుడు. లైసెన్సు అక్కరలేదు. వెల నెం. 7777 రూ. 4/8. 35 గుండ్లు ఉచితము. నెం 8888 రు, 45 గుండ్లతో రూ. 5/13. నెం 9999 రు, 55 గుండ్లతో రూ 6/12. విడిగా 700 గుండ్లు రు. 5/-లు. కేసు, బెల్టు రూ. 1/12. ఆయిల్ అణాలు 12/- పోస్టేజి అధికము.

ఉచితము. ప్రతి ఒక్కరివాల్వరుతోను "పారిస్ న్యూగోల్డు" ఒకతులము ఉచితముగా యివ్వబడును. ఈ బంగారము స్వచ్ఛమైన బంగారమువలెనే యుండును. దీనిని తీగగా చేయవచ్చును. పళ్లెముగాను జేయవచ్చును. అన్నివిధములైన ఆభరణములను దీనితో తయారుచేయవచ్చును.

మరా:—వస్తువులు మీకు నచ్చనిచో తిరిగి బాపసు చేయబడును. ఒకే పర్యాయము రెండు రివాల్వర్లు కొనువారు ఉచితముగా రెండుతులములు పారిస్ న్యూగోల్డును పొందుదురు. పోస్టేజి ఉచితము. ఇప్పుడే ఆర్డరు యివ్వండి. ఈ తరుణము మించిపోవచ్చును.

M/s. LONDON COMMERCIAL CO.,
P. O. Box No. 27 (A. P. W.) AMRITSAR, (INDIA).



త్రాగి ఆనందింపుడు
టోష్ టీ
ఇండియాలో శ్రేష్ఠమైన టీ
ఎ. టోష్ అండ్ సన్సు,
కలకత్తా అండ్ రంగూన్.

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY, Ltd.

ది బాంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.

(స్థాపితము 1871)

భారతదేశమున అనాదిగానున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు

గత 70 సం॥ నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది

హెడ్ ఆఫీసు:

బొంబేమ్యూచుయల్ బిల్డింగు, ఫోర్టు, బొంబయి

వరసమైన షరతులకు ఏజంట్లు కావలెను.

ఈ దినపత్రిక అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:

యస్. వి. రామస్వామి అండ్ బ్రదర్సు,

మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:

378, హైనాబజారురోడ్, మదరాసు.



ఏజంట్లు కావలెను

మా బొమ్మల క్యాలెండర్లకు ఆర్డర్లు సంపాదించుటకు ఏజంట్లు కావలెను. ఆధునికమైన పోలులలో సుబ్బులక్ష్మి, అశ్వద్ధమ్మ, సర్దార్ అక్బర్, బాంతా హుల్లేకర్, సలిలాదేవి, నసీమ్, దేవికారాణి, శాంతా ఆప్టే మొదలగు సుప్రసిద్ధ సినీమా తారల యొక్కయు నాయకుల యొక్కయు బొమ్మలుగలవు. పారాణిక, చారిత్రాత్మకమైన డిజైన్లు గలవు. పెట్టుబడి, నష్టము లేక వెలకు రు. 100 ల సంపాదించుడు. మా ఉచిత కాలెండర్ పెట్టుటకు మరతులకు వ్రాయుడు.

THE FINE CALENDER MFG. CO.,
(Sec. 58) Post Box 11202, Calcutta.

లండను మార్కెట్టు

(యూ. పి. కేబిల్)

లండను, జూన్ 3:—

సామాన్య వ్యాపారముతో స్టాకు ఎక్సు ఛేంజి స్థితింగానుండినది. బ్రిటిష్ సెక్యూరిటీల ధరలు మారలేదు. పారిశ్రామిక షేర్లు అంత చురుకుగా జరగలేదు. బట్టల నియమమువల్ల స్టోర్లు మందంగా నుండినవి. కాని ఇనుము, ఉక్కు, మోటారు దృఢంగా నుండినది. నాకాషేర్లు, రబ్బరులు, తగరములు అప్పుడప్పుడు కొద్దిగా హెచ్చుగా నుండినవి. ఆంగ్లో ఇరేనియనుమాత్రం కిటుకుబారెను. వాల్ స్ట్రీటు మందముగా నుండెను.

విదేశధరలు

(మూటరు ప్రత్యేకసర్వీసు)

లండను బెండి బంగారము

లండను, జూన్ 3:—

	కడపటి ధర	నేటిధర
బెండి హాజరు	23-7/16	23-7/16
వాయిదా	23-7/16	23-7/16

కొన్సుమర్ బంగారు పౌ. 8-0-0 8-2-[illegible]

లండను స్టాక్ మారకము

లండను, జూన్ 3:—

	కడపటిధర	నేటిధర
రూపాయి పత్రములు 3½%	పౌ 69⅝	69⅝
కాన్సోలు	2½%	పౌ 78⅞	78⅞
కన్వర్షనులోను 3½%	1961	104⅝	104⅝
యుద్ధపత్రములు 3½	1952	పౌ 103¾	103¾
ఫండింగులోను 4%	1960/90	112⅝	112⅝
ఎక్చెకరీబాండ్లు 4%	పౌ	111½	111½
వార్టర్జుబ్యాంకి ఐ. ఎ. అండ్, సి.		8-7/8	8-7/8
శాశ్వతపు బ్యాంకు	పౌ	4¾	5/-
లండన్ బ్యాంకు		76/-	76/-
కేనడా బ్యాంకు ఆఫ్ ఇండియా		31/-	31/- ex-div

న్యూయార్కు డాలరు

న్యూయార్కు, జూన్ 3:

	కడపటిధర	నేటిధర
లండను	18.08	18.22
అక్టోబరు	18.25	18.35
డిసంబరు	18.32	18.45
జనవరి 1942	18.28	18.40
మధ్యరకము బోజరు	18.59	18.71

July (Highest) 18.24 at 2.51 P. M.
,, (Lowest) 18.10 at 10.03 A. M.

న్యూయార్కు డాలరు

న్యూయార్కు, జూన్ 3:

	కడపటిధర	నేటిధర
పనమకటి నుగింపు		
కె. టి. న్యూయార్కు లండను మీద	4.03½	4.03½

కలకత్తా మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

కలకత్తా, జూన్ 3:—

స్టాకుఎక్సుచేంజి దృఢంగా ప్రారంభమై ఆఖరున వెనకకుతగ్గింది. జూటు, టీ, ప్రత్తి షేర్లధరలు మారకుండా ఉండినవి. స్వేకు లేమ భాగము నెమ్మదిగా ఉండినది. గవర్నమెంటు సెక్యూరిటీలు మారలేదు.

బొంబాయి మార్కెటు

(అసోసియేటెడ్ ప్రెస్)

బొంబాయి, జూన్ 3:—

మార్కెటు చురుకుగా దృఢంగానుండినది. అన్నిజాతుల ధరలుబాగా హెచ్చినవి. దూదిమిల్లుల షేర్లకు ఎక్కువగిరాకి ఉండినది. ప్రభుత్వపత్రములు అమ్మువారు లేనందున స్థిరంగా నుండినవి.

బొంబాయి పత్తిధరలు

బొంబాయి, జూన్ 3:—

బొంబాయి పత్తిమార్కెటులో మంచి పురోగతి కన్పించినదనగా ఈ క్రింది ధరలు నిర్ణయింపబడినవి:

		రూ. అ.
బ్రోచ్	(జూలై-ఆగస్టు)	264-0-0
,,	(క్రొత్త ఏప్రిల్-మే 1942)	231-0-0
ఉమ్రా	జూలై	279-0-0
,,	(డిసంబరు-జనవరి)	294-8-0
బెంగాల్	జూలై	335-8-[illegible]
,,	(డిసంబరు-జనవరి)	342-8-[illegible]
బ్రోచ్	(జూలై-ఆగస్టు) అత్యధికధర	264-4-0
,,	(జూలై-ఆగస్టు) అత్యల్పధర	256-8-0

దూది మార్కెటు సరసంగా ప్రారంభమై లాభాల పంపకంమీద తొలుతత్రిగినప్పటికాని కొనేబృందము గొప్పహడావుడిచేయడంవల్ల ధరఎక్కువనది. సాయంత్రం 4.16 దృఢంగా ముగిసినది.

బంగారు ధరలు

బొంబాయి, జూన్ 3:

నోదుములు	(స్పెషల్)	4-5-0
అలంకరించుట	(స్పెషల్)	5-11-0
వేలుపెనగలు	(ఆగస్టు)	31-12-[illegible]



(5-6-1941)

మదనపల్లి స్టేషను

(ప. యు. టం. 211 మరియు 41.27 మీటర్లు) ఉదయం: 7-30 గం. తెలుగులో వార్తలు. 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. ఫిలింపాటల 8 కార్డులు. 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. శ్రీ మన్నార్గుడి యస్. ఆర్. రామమూర్తి అయ్యంగార్ (గాత్రం) 9-0 గం. ముగింపు.

2 వ ప్రసారం. మధ్యాహ్నం: 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ మన్నార్గుడి యస్. రామమూర్తి అయ్యంగార్ (గాత్రం) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. తెలుగులో వార్తలు 2-10 గం. నాటిల పాలనంగూర్చి ఆంగ్లమున నాటిక. 2-35 గం. వాద్యసంగీతం. 3-0 గం. ముగింపు.

(211 మీటర్లు.) సాయంకాలం: 4-0 గం. పిల్లలకై ప్రసారం (తమిళం) 4-30 గం. యూరోపియను సంగీతపు 8 కార్డులు 5-0 గం. శ్రీమతి నరసమ్మ (వీణ, గాత్రం) 5-45 గం. జంత్రప్రసన్నేశ్వరం. 6-0 గం. ఆంగ్లమున వార్తలు. 6-5 గం. శ్రీమతి యస్. డి. సుబ్బులక్ష్మి 8 కార్డులు. 6-30 గం. నాగరికం (తమిళనాటిక) 7-0 గం. ప్రపంచవార్త లమార్చి - శ్రీ సామి వెంకటాచలం చెట్టిగారితో తెలుగులో సంప్రదింపు. 7-15 గం. వాణిజ్యవార్తలు. 7-20 గం. తెలుగులో వార్తలు. 7-35 గం. తమిళమున వార్తలు 7-50 గం. తిరుచినాపల్లిలో వలె. 7-50 గం. తిరుచినాపల్లిలో వలె. 8-55 గం. ఆంగ్లమున నాటిక. 9-15 గం. స్థానికవార్తలు, ప్రకటనలు. 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 9-45 గం. వర్తమాన విశేషాలు. (బి. బి. సి. ప్రసారం.) తదనంతరం 60-98 మీటర్లలో వలె. 10-30 గం. ముగింపు.

(41.27 మీటర్లు.) సాయంకాలం: 4-0 గం. నుండి 5-45 గం. వరకు 211 మీటర్లలో వలె. 5-45 గం. విరామం.

(60.98 మీటర్లు.) 6-0 గం. నుండి 6-5 గం. వరకు 211 మీటర్లలోవలె. 6-5 గం. గ్రామీయులకై ప్రసారం. (తెలుగు) 6-30 గం. నుండి 9-30 గం. వరకు 211 మీటర్లలో వలె. 9-30 గం. శ్రీమతి నరసమ్మ (వీణ, గాత్రం) 10-0 గం. ఆంగ్లమున ప్రసంగం. 10-30 గం. ముగింపు.

* * *

తిరుచినాపల్లి స్టేషను

1-వ ప్రసారం. (896 మీటర్లు.) ఉదయం: 7-30 గం. సంగీతం 7-40 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ హెచ్. వి. రామరావు (ఫిడేలు) 8-15 గం. ఆంగ్లమున వార్తలు. 8-25 గం. గ్రామఫోను 8 కార్డులు. 9-0 గం. ముగింపు.

2-వ ప్రసారము. మధ్యాహ్నం: 1-0 గం. గ్రామఫోను 8 కార్డులు. 1-30 గం. ఆంగ్లమున వార్తలు. 1-35 గం. శ్రీ హెచ్. వి. రామరావు (ఫిడేలు) 2-0 గం. తమిళమున వార్తలు. 2-5 గం. వేసంగి పాఠశాల. 2-30 గం. ముగింపు.

3 వ ప్రసారం: సాయం. 5-0 గం. వాద్యసంగీతం. 5-15 గం. టాకీపాటల 8 కార్డులు. 6-0 గం. ఆంగ్లమునవార్తలు. 6-5 గం. శ్రీ కే. సి. త్యాగరాజన్ (గాత్రం) 6-30 గం. గ్రామీయులకై ప్రసారం. 7-0 గం. వార్తావిమర్శ. 7-15 గం. తమిళనాటిక 7-50 గం. ప్రకటనలు. 7-35 గం. తమిళమున వార్తలు. 7-50 గం. శ్రీ టి. ఆర్. మహలింగం (మురళి), శ్రీ యం. గోపాలకృష్ణయ్యరు (ఫిడేలు), శ్రీ టి. వి. యస్. వైద్యనాథయ్యరు (మృదంగం) 9-20 గం. ఆంగ్లమున వార్తలు. 9-30 గం. బి. బి. సి. వార్తలు. 10-0 గం. ముగింపు.

[illegible]

చెన్నపురి, జూన్ 4:—

[illegible] (బ్రోకెన్)	28-12-3
[illegible] (విజ్జరధర)	28-12-9
[illegible] 2-3 (కడ)	42-4-0
[illegible] (గా)	42-7-0
[illegible] 2-3	41-13-0
[illegible] 2-3 (కడ)	63-8-0
[illegible] (జాబు)	62-12-0
[illegible] 2-3	0-10-6

తీపి పెనగలు

చెన్నపురి, జూన్ 4:—

[illegible] 1-3 ఎన్నకోస్తాగిడ్డంగులు)	
[illegible] ఆఫీసుధరం	24-10-0 24-14-0
స్థానిక రకం	
గ్రామకొనుగోలు	
[illegible] 500 పౌనులు	
[illegible]	40-0-0
[illegible]	51-0-0 51-8-0
[illegible] పెనాంగ్	
500 పౌనులు కలది	
[illegible]	63-0-0 64-0-0
[illegible] ఎక్సు పిల్లరు	
[illegible] 500 పౌనులు కలది	
1-వ రకం	65-0-0
2-వ రకం	62-0-0
3-వ రకం	

నూనె ధరలు

చెన్నపురి, జూన్ 4:

[illegible]	27-6-9
[illegible]	1-3 స్థానికలేదు
[illegible]	27 2 9
[illegible]	
[illegible]	27-2-9

[illegible] రబ్బరు

[illegible], జూన్ 3:

[illegible]	59½
[illegible]	59¼
[illegible]	59¼
[illegible]	
[illegible]	59
[illegible]	59¼
[illegible]	
[illegible]	
[illegible]	27/00
[illegible]	15/03

(అ. ప్రె.)

వుయ్యూరు షుగరు కేస్ గ్రోయర్సు కో ఆపరేటివు సొసైటి

సొసైటి అస్తిదుర్వినియోగ పరచినట్లు ఆరోపణలు

వుయ్యూరు, జూన్ 2:—

చెరకుమిల్లు ప్రారంభించిన తర్వాత యీ సొసైటీ మిల్లు భాగస్థులతోను ఇతరులతోను రిజిస్టరుగాబడెను. చెరకుతోటల రైతులకు మంచి ఎరువులు తక్కువధరలకు సకాలములో అప్పుగా సప్లయిచేయుటయే దీనిపని. దీనికి శ్రీ యార్లగడ్డ వెంకటకృష్ణయ్యగారు ప్రెసిడెంటు సజ్జా రాఘవయ్యగారు సెక్రటరిగా యుండిరి. లక్షలపైగ వ్యాపారము జరుగుచున్నది.

ఈ సంఘములోని ఎరువులు వందలాది బస్తాలు మిల్లుపెద్దలు జమాఖర్చులు లేకుండానే హాడుకొన్నట్లు శ్రీ బెజవాడ డిప్యూటి రిజిస్ట్రారువారికి తెలుపగా వారి ఉద్యోగులు మున్నువచ్చి యీ సొసైటికి తాళాలు వేయించి సరుకులు నిరిపై చేయించుచూ విచారణ చేయించుచున్నారు. కొంతమంది పద్దులుండి స్టేటుమెంటులు తీసికొనిరి. (స్వ. వి.)

ఆంధ్రరత్న జయంతి

బెజవాడ

మే 31:— శ్రీ శ్రీ గుడిగాల గోపాలకృష్ణయ్యగారి జయంతి గాంధిపార్కునందు పాణుగుపాటి వెంకట నాగభూషణంగారి అధ్యక్షతన ప్రజామండలివారు అతివైభవముగా జరిపిరి. పి. వి. రాఘవరావు సుస్తాగారు గోపాలకృష్ణుని జీవితమును గురించి ఉపన్యసించిరి. ఈ దినపు తీర్మానములు అంగీకరించబడెను.

అఖిలభారత నాయకులను ఆంధ్రరత్న గుడిగాల గోపాలకృష్ణయ్యగారి జయంత్యుత్సవ సందర్భమున వారిసందేశములు ఆ సందేశములు ఆమోదించుచూ వాటిని ఆచరణలో పెట్టుటకు కృషి సలుపవలెననియు, వారి స్మారకనిధికై సలకొల్పుట చాలా అవసరమనియు ఆంధ్రనాయకుల హెచ్చరించుచూ తీర్మానించిరి. (స్వ. వి)

* * * *

గుడివాడ

మే 31:— శ్రీ శ్రీ ఆంధ్రరత్న గుడిగాల గోపాలకృష్ణయ్యగారి జయంత్యుత్సవము నిన్నటి దినము స్థానిక ఆంధ్రరత్న నాట్యమందిరి యందు మధ్యాహ్నమున పరమపూజ్యులగు శ్రీ డాక్టరు సుబ్బరాయుడు గుడిరాజు గారి అధ్యక్షతను సభ్యులు చిత్రపటముతో ఊరేగింపుటకన్న మున్నగు జరుపబడెను. సాయంకాలము జరిగిన బహిరంగ సభలో శ్రీ తెడిసాన రామమోహనరావు బి. ఏ. యల్. యల్. బి. గుడిగాల బలరామకృష్ణయ్యగారలు మరికొందరు ఆంధ్రరత్న జీవితమును గురించి విపులముగ నుపన్యసించిరి. మండలాధ్యక్షులగు శ్రీ వారణాసి లక్ష్మీనారాయణగారి వందన సమర్పణతో సభ సమాప్తిజెందెను. రాత్రి శ్రీ బుద్ధిరాజు శ్రీరామమూర్తిగారిచే రచింపబడిన "తెలుగు జెండా" నాటకములోని కొన్ని రంగములు ప్రదర్శింపబడెను. (స్వ. వి.

సెషన్సులకోర్టు:

ఉరిశిక్ష తొలగించుట

న్యా॥ వార్డునవర్తు, న్యా॥ సోమయ్యగార్ల ఎదుట

చెన్నపురి, జూన్ 2:—

నేలంపిల్లా పరాయిక్ కుట్టివశను అనే గ్రామంలో 22-11-40 తేదీన రామయ్య అనువానిని హత్యజేసిరనునేరమునకు కందప్ప గౌండన్ మారిముత్తుగౌండన్ అనువారలకు ఉరిశిక్షయు, పోరిమన్నన్, మరియిరువురకు ద్వీపాంతరవాసశిక్షయు నేలంపిల్లా సెషన్సు విధించిన సందర్భమున రిఫర్డు ట్రయిలులో న్యాయమూర్తులు నేడుతీర్పునిచ్చిరి.

అప్పెలెంట్లు, మరినలుగురకలని రామయ్య నిద్దురపోవుచుండగా అతని గుడిసెలో దూరి అమాంతముగ ఎత్తుకొనిపోయి కందప్ప మారిముత్తు కత్తితో పొడిచిరను నేరము ప్రాసిక్యూషనువారిచే మోపబడెను. ఇందులకు కారణము. భూసంబంధ మనిరి. నేరస్థులను సెషన్సు జడ్జి శిక్షించుచు ఇతరులను విడచి పుచ్చిరి.

న్యాయమూర్తులు అందరిప్రైనను ఒకే సాక్ష్యమున్నదనియు, శిక్ష విధించిన వారిపై అదనపు సాక్ష్యము చూపలేదనియు, గొంతమందిన విడచిపుచ్చి గొంతమందిని శిక్షించుట అసంబద్ధ మనియు, సాక్ష్యము తిన్నగా లేదని క్రిందికోర్టు తీర్పును రద్దు గావించిరి. శ్రీయుతులు ఎస్. సోమసుందరం, ఎస్. వి. రామస్వామి, పి. ఎస్. కైలాసం, వి. ఎస్. కుమారవేలుగారలు ముద్దాయిల తరపునను పబ్లిక్ ప్రాసిక్యూటరు క్రౌన్ తరపునను వాదించిరి.

* * *

చంద్రాల హత్యకేసు

ముద్దాయిలకు

జామీను అంగీకరింపబడెను

(న్యా॥ సోమయ్యగారి ఎదుట)

కృష్ణాజిల్లా చంద్రాల వాస్తవ్యులైన అడుసుమిల్లి గంగాధరరావు, నీలాచలం అనువారలు దాఖలుచేసుకొన్న జామీనుదరఖాస్తుకు న్యాయమూర్తి అనుమతినిచ్చిరి.

చంద్రాలగ్రామం, మాలపల్లిలో సుబ్రహ్మణ్యం అను వానిని కర్రలు, బల్లెం, కొడ్డలి పుచ్చుకొని పిటిషనర్లు, మరి 7 గురు హత్యగావించిరని నుడివాడ సబ్ మేజస్ట్రేటుఎదుట 304, 149 ఐ. పి. సి. క్రింద చార్జిషీటు దాఖలుచేయబడెను. ముద్దాయిలు సెషన్సుకు కమిటు చేయబడిరి. ముద్దాయిల జామీను దరఖాస్తుకు సబ్ డివిజనల్ మేజస్ట్రేటు అంగీకరించిరి. ఆయనకు జ్యూరిస్ డిక్షనులేదని సెషన్సుజడ్జి దగ్గర జామీను సరిగాదని ప్రాసిక్యూషనువారు దరఖాస్తు పెట్టుకొనిరి. సెషన్సుజడ్జి జామీనును కొట్టివేసిరి. దానిపై హైకోర్టులో పిటిషనర్లు రివిజను దాఖలుచేయగ, కేసు పూర్తిఅగు వరకు న్యాయమూర్తి జామీనుకు అంగీకారమిచ్చిరి.

శ్రీ పి. చంద్రారెడ్డిగారు పిటిషనర్ల తరపునను ఎ. శివకామినాథన్ గారు పబ్లిక్ ప్రాసిక్యూటరుస్థానే వాదించిరి.

* * *

రివిజను పిటిషను

కొట్టివేయబడెను

(న్యా॥ వార్డునవర్తు గారి ఎదుట)

తిరుకోయిలూరు సబ్ మేజస్ట్రేటు పిటిషనరు కేసును స్టేషనరీ సబ్ మేజస్ట్రేటుపైలు నుండి ట్రాన్సఫరుచేయుటకు నిరాకరించిన ఉత్తర్వుపై పిటిషనరు టి. రామదాసు దాఖలుచేసిన క్రిమినల్ రివిజను పిటిషనును న్యాయమూర్తి కొట్టివేసిరి.

కళ్ళకురిచి, సేలం మెయిన్ రోడ్డుపై 3-5-41 తేదీన పిటిషనరు యుద్ధస్వతిరేక కేకలువేసినందులకు అరెస్టు గావింపబడి తాను న్యూసెన్సు యాక్టుక్రింద నేరము మోపబడెను. సదరు సత్యాగ్రహి ఆ కేసును కౌన్ సబ్ మేజస్ట్రేటునుండి మరియొక చోట సమర్పణలేననియు, తన నేరము భారతరక్షణ నిబంధనలక్రిందకు వచ్చునుగాని, కౌన్ న్యూసెన్సు యాక్టుక్రిందకు రాదని సబ్ డివిజనల్ మేజస్ట్రేటు యెదుట దరఖాస్తు దాఖలు చేసెను. ఆయన అతనికి అనుకూలముగ తీర్పు నివ్వనందున హైకోర్టులో రివిజను దాఖలు చేయబడగా న్యాయమూర్తి, కొట్టివేసిరి.

పిటిషనరు తరపున శ్రీ బి. జగన్నాథదాసుగారు వాదించిరి.

వము జరుపబడెను. సాయంకాలము జరిగిన బహిరంగ సభలో శ్రీ తెడిసాన రామమోహనరావు బి. ఏ. యల్. యల్. బి. గుడిగాల బలరామకృష్ణయ్యగారలు మరికొందరు ఆంధ్రరత్న జీవితమును గురించి విపులముగ నుపన్యసించిరి. మండలాధ్యక్షులగు శ్రీ వారణాసి లక్ష్మీనారాయణగారి వందన సమర్పణతో సభ సమాప్తిజెందెను. రాత్రి శ్రీ బుద్ధిరాజు శ్రీరామమూర్తిగారిచే రచింపబడిన "తెలుగు జెండా" నాటకములోని కొన్ని రంగములు ప్రదర్శింపబడెను. (స్వ. వి.

కుష్టు, బొల్లి వగైరా

మేహమచ్చలు, సెగ, సవాయి వ్యాధులకు గ్యారంటి చికిత్స. క్యాటలాగు ఉచితము. జి. వి. రెడ్డి, ప్రొప్రయిటరు, బి. రెడ్డి & కో, (రిజిస్టర్డు) గోపాలపురం, తూర్పుగో॥ జిల్లా.

సముద్రమునుండి క్రొత్త జీవితము

క్రొత్తగా కనిపెట్టిన సముద్రపు మొక్క ప్రధానమైన ఖనిజములను, విటమినులను విస్తారముగా ప్రపంచమునకు ప్రసాదించు ఉత్పత్తి స్థానము. మీకు నూతన ధాతుపుష్టి, దేహదార్ఢ్యమును చేకూర్చును.

శరీరమున లోపించిన కొన్ని అమూల్యమైన ఖనిజములను, విటమినులను మీరు కలిగియున్న చాటును. వ్యసనము, మితిమించిన పని, నరములకు ఎక్కువ పరిశ్రమ కొసంగుట వలన గోల్పోయిన దేహదార్ఢ్యము, ధాతుపుష్టి, సంపూర్ణారోగ్యమును మరల మీరు బడయగలరు.

క్రొత్తగా కనిపెట్టబడిన అత్యద్భుతమైన సముద్రపు మొక్క మానవకోటికి వరప్రసాదము మాదిరిగా నున్నది. ఇందు అమూల్యమైన ఈ ఖనిజములున్నవి:—అయోడిను, సోడియం, గంధకము, ఫాస్పరస్, కాల్షియం, ఇంకా 4 ప్రధానమైన ఖనిజములు. ఇందు ఆహారమునకు అనుకూలించు అయోడిన్ విస్తారముగా నున్నది. విటమిన్ 'బి' గూడ యిందు చేరియున్నది. ఇవన్నియు వైకెల్పులో చేర్చబడియున్నవి. ఆరోగ్యము, బలమునకు అనుకూలించురీతిగా ఈ అమూల్యమైన ఖనిజములు, విటమినులు ఇందున్నవి. జీవితమునకి ప్రధానమైనవి.

నేటినుండియే వైకెల్పుతో మీ శరీరమునకు నూతనశక్తిని ప్రసాదింపుడు. గోల్పోయిన ఖనిజములను, విటమినులను తిరిగి చేకూర్చుడు. తప్పకకలుగు ఫలితమును గమనింపుడు. ఉత్సాహము, దేహదార్ఢ్యము మీకు చేకూరును. శరీరమునకంతకు నూతనశక్తి ఏర్పడును. జీవితయాత్రలో వివిధకార్యములను ఎక్కువ సమర్థతతో నిర్వహించుడు.

ఉచితము! "నూతనఆరోగ్యము, శక్తి, బలము బడయుటెట్లు" అను 50 పేజీలపుస్తకమునకు వ్రాయుడు. ఉచితంగా పంపబడును.

Muller & Phipps (India) Ltd,
Dept. 5327 L.
15, Sunkurama Chetty St, Madras

ఖర లేగ్గింపు 15 రోజులు మాత్రమే శాస్త్ర ప్రపంచమును దిగ్భ్రమపరచిన అద్భుతపరిశోధన

బంగారము తులము రూ. 1-8/-లు

"మినర్వాగోల్డు"ను గురించి అందరు చెప్పుకొనుచున్నారు. ప్రతి పరీక్షవల్లను మంచి బంగారము బదులు శ్రేష్ఠమైనదని విశదమైనది. బంగారమువలె కరిగి పోయి వచ్చును. ఏమాత్రము మాసిపోదు. బంగారమువలె పచ్చగా నుండును.

దేశీయమైన సుప్రసిద్ధ వార్తాపత్రికలు దీనిని గురించి కొప్ప విమర్శనలు ప్రకటించినవి. సయ్యద్ అహమ్మద్ హుస్సేన్, మేజస్ట్రేట్, అల్‌మోరా. 5-12-40 వ్రాసినది: "మినర్వాగోల్డు" పార్సిలు చేరినది. దీనితో రు. 50/-లకు ఒక చెక్కు పంపుచుంటిని, దానికిసరిపోవు ఆభరణములనుపంపవలయును."

నచ్చనిచో పైకము గ్యారంటీగా వాపసుచేయబడును.

ఒక్కతులము ఖరీదు రు. 1-8/- 3 తులాలు రు. 4/- 6 తులాలు రు. 7-8/- 40 తులాలు రు. 40/- (పోస్టేజి అణాలు 8/- అధికము) 6 తులాలపైన ఆర్డరుఇచ్చిన పోస్టేజి ఉచితం.

రెడీమేడ్ ఆభరణములు, గాజులు జత రు. 2/- చెవులపోగులు జత రు. 3/- ఉంగరములు (బొంబాయి ఫ్యాషన్) ఒక్కొక్కటి రు. 2/- ఉంగరములు (జాయల్‌డు) ఒక్కొక్కటి రు. 3/- గొలుసులు ఒక్కొక్కటి రు. 12/-లు యెల్లపుడును స్టాకులో నుండును. ఇతర యిమిటేషన్ లున్నవి జాగ్రత. చౌకధరలకు ఆకర్షణీయమైన బహుమతులకు మోసపోకుడు. "మినర్వా గోల్డు" ఒక్కటి మాత్రమే యిప్పుడున్న యిమిటేషన్ బంగారము. యేజంట్లు కావలెను. జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

Write to:—AMERICAN MINERVA GOLD HOUSE,
Post Box No. 46 (D. A. P.) AMRITSAR.

Telegrams: "GOELFRIEND" Telephone: 31449, 31680.

వ్యాపారము—ఐశ్వర్యమునకు రాజమార్గము

ఏదో ఒకవ్యాపారము చేయుచు చాలమంది ధనమును కూడబెట్టిరి. రెడీ మరియు ఫార్వర్డు యీ రెండు నవీనవ్యాపారపద్ధతులలో రెండవది కొద్ది పెట్టుబడితో యెక్కువ అభివృద్ధిగాంచును. వ్యాపారములో యీ రెండు పరస్పరాధారములు కల్గియున్నవి. మేము ప్రత్తి, అవిశవిత్తులు, గోధుమలు, వెండిబంగారము, అపరాలు, కిరానా మొదలుసవాటిలో రెడీ అండ్ ఫార్వార్డు వ్యాపారములు చేయుచుందుము. మా కంపెనీకి ఇండియాలోని ముఖ్యపట్టణములలో బ్రాంచీలు మరియు ఏజన్సీలుకలవు. మేము సామర్థ్యముగాను, న్యాయముగాను, వ్యాపారముచేయుదుము.

కావలసిన ఖాతాదారులు మా వ్యాపారమతులకు వ్రాసుకొనవచ్చును. అవి వారికి అనుకూలముగా నుండినవారు మాతో వ్యాపారము చేయవచ్చును.

ఈ కంపెనీ ఇండియన్ మరియు విదేశీయవ్యాపారవార్తలుగల "బొంబాయి వ్యాపార డైలీ రిపోర్టు" ప్రకటించుచున్నారు.

GOEL BROS. & CO, Ltd., (Importers, Exporters & Commission Agents) Navsari Chambers, Hornby Road, Fort, Bombay.

ప్రయత్నింపుడు, పూర్తిచేయుడు, గెల్వుడు.

గ్యారంటీ చేయబడిన మొత్తము వైజు రూ. 2000/-లు

ప్రతివారు గెల్వగల్గునది యీపోటీ ఒక్కటే

మిగతావివరములకు యీ ప్రకటన జాగ్రతగా జదువుడు.

కాంటెస్టు నెం. 22



అన్నిసరియైన 15 బహుమతులకు పంచబడును

బొంబాయిలో ఒక సుప్రసిద్ధ బ్యాంకులో డిపాజిట్టు చేయబడిన మా సీల్డు సొల్యూషనుకు సరిపోవు అన్ని సరియైన సొల్యూషనుపంపు ప్రతివారికి రూ 2000-లు.

రెండు వరుసలు - సరియైన బహుమతులు: మా సీలుచేసిన జవాబులోని రెండువరుసలతో వారి జవాబులో అదే రెండు వరుసలు సరిగా పంపువారికిఒక్కొక్కరికి రూ 100/- లు బహుమతి.

ఒక వరుస - సరియైన బహుమతి: మా సీలుచేసిన జవాబులోని ఒక వరుసతో వారిజవాబులో అదేవరుస సరిపోవునట్లు పంపిన ప్రతివారికి రు 20/-లు బహుమతి.

కన్సోలేషన్ బహుమతులు: మా సీలుచేసిన జవాబులోని మొదటి అడ్డపువరుసలో మొదటి రెండు అంకెలతో అదే ప్రకారము సరిపోవునట్లు పంపు ప్రతివారికిరూ 5/- బహుమతి.

7 నుండి 22 వరకు అంకెలను, యీ చౌకములో ప్రతికాలం వరుసయున్ను, హైమూలగానుండు రెండు వరుసలున్ను 58 మొత్తము వచ్చునట్లు ఏర్పరచుడు. ఒక్కొక్క అంకె ఒకేసారి ఉపయోగింపవలెను.

ఆఖరు పోస్టింగు తేది 16—6—1941

పోస్టుచేయవలసిన ఆఖరు తేదీనగాని లేక ముందుగానగాని పోస్టుచేసిన ఎంట్రీలు 1941-వ సం॥ జూన్ 20-వ తేదీ వరకు తీసుకొనబడును. తర్వాతవచ్చిన యే యెంట్రీలు విచారింపబడవు. ఫలితములు 1941 సం॥ జూన్ 27-వ తేదీన కాంపిటీటరులకు పంపబడును.

ప్రవేశరుసుము:— 1 జవాబుకు 1 రూపాయి, 3-కి రూ 2/-లు. 8-కి రూ 5/-లు.

నిబంధనలు:—పైన చెప్పిన రేటుప్రకారం తెల్లకాగితంమీద ఎన్ని జవాబులైననుపంపవచ్చును. రుసుము, మనిఆర్డరు లేక ఇండియన్ పోస్టలు ఆర్డరుద్వారాగాని పంపియు, ఓ. రసీదు చౌకముతో పంపవలెను. అంతా సరియైన జవాబు పంపువారి సంఖ్యనుబట్టి పంచిపెట్టు మొత్తము రూ 30000/-లు ఎక్కువగాని, తక్కువగాని కావచ్చును. Write your name, address and entry ifgures clearly in English only ఫలితములకు ఎంట్రీలతో చీటి అంటించిన మీ అడ్రెసు కవరును పంపవలయును. ఈ పోటీకి సంబంధించిన విషయములన్నిటిలో మేనేజరు నిర్ధారణే కటపటిది. అదే న్యాయకర్తృత్వ బద్ధమైనది. ఇది ప్రవేశరుసుము ముఖ్యమైన షరతు. మీ జవాబులను, రుసుమును పంపువిలాసం.

Sealed Solution to Contest No. 20.

1st Row	17	11	6	16
2nd Row	8	14	19	9
3rd Row	15	5	12	18
4th Row	10	20	13	7

The Manager,
THE NATIONAL DISTRIBUTING CO.,
199, (A. P. M.) Hornby Road, Fort, BOMBAY.

బొంబాయి కలెక్టరుగారినుండి యీ కాంపిటీషనుకు లైసెన్సు పొందబడినది.

సిరియా పరిస్థితి - టర్కీ ఆందోళన

ఆంధ్రపత్రిక

1941 సం జూను 4 తేది బుధవారము

ఎండ వానలలో ఎల్లప్పుడు
సూర్యుడుమార్కు గొడుగులు
సేట్ సాగ్‌జీ పురుషోత్తం & కో. మద్రాస్.

మహిళాఉద్యమ ఆవశ్యకత

పురుషులవై ఆధారపడక స్త్రీలే ఉద్యమాన్ని నడపవలెను

(నిజాంరాష్ట్ర) ఆంధ్రమహిళాసభలో సన్మానసంఘాధ్యక్షురాలి ప్రసంగం

చిలుకూరు, జూన్ 4:—

నేటిదినం చిలుకూరులో సమావేశమైన నిజాంరాష్ట్ర ఆంధ్రమహిళాసభ అష్టమ సమావేశపు అధ్యక్షురాలికి ప్రతినిధులకు స్వాగతమొసగుచు సన్మాన సంఘాధ్యక్షురాలు శ్రీమతి పులిగుండ్ల కమలాభాయిగారు గావించిన ఉపన్యాసమునందలి ముఖ్యభాగము లీ దిగువ ప్రకటించుచున్నారు: —

స్త్రీని మాతృస్వరూపముతో ప్రేమించి పూజించిన దేశము మనభారతదేశమే. ఒకపుడు సంఘంలో ఆమెకు అత్యున్నత స్థానం వుండేది. దాన్ని తిరిగి పొందటానికి కృషి జేయుట ప్రతి స్త్రీయొక్క ముఖ్యధర్మము కనుకనే దాదాపు 25 సంవత్సరాలకు పూర్వము సరోజినీదేవిగారు మహిళోద్యమమును మన దేశమున ప్రారంభించిరి. దానినే దృష్టియందుంచి మన తెలంగాణా మహాసభలతోపాటు మన మహిళాసభలు గూడా జరుపు అవకాశాలు గల్గింపబడుచున్నవి. అయితే ఇప్పటికే నిజంగా ఆలోచిస్తే మహిళాసమాజాల అభివృద్ధికై పనిజేసే వాళ్లు మెగవాళ్లే. అట్లాకాకుండా ఈవుద్యమాన్ని మనమే నడిపించవలసియున్నది. మనకు శక్తిచాలదని అనుకొనినంతకాలము మనము వెనుకకే నడుస్తువుంటాము కాని ముందడుగు వేయలేము. స్వాతంత్ర్యము ప్రతిమనిషికి జన్మహక్కు. అది ఎవరికి వారే సంపాదించుకోవాలి. మనము ఏదేశంలో పుట్టాము? ఏసంఘానికి, జాతికి చెందినాము? ప్రపంచమంతటా స్త్రీలు వున్నారుగదా వారుగూడా మనస్థితిలోనే వున్నారా? వారిలోగల మంచి చెడ్డలేమిటి? అని ప్రశ్నించుకొనినట్లు లైతే కొంతైన తెలిసిపోతుంది. కొద్దిగాఅయినా తెలిసికొంటే ఏర్పాటరబడిగా మనలను వెంటాడుచున్న అజ్ఞానము, దాసితనమూ, ఆర్థిక దారిద్ర్యమూ, సాంఘికరురవస్థలూ, ఎట్లా మనలను వదలిపెట్టుతావా అనే ఆలోచన తట్టుతుంది.

ఉద్యమపు ఆవశ్యకత

ఈ ఆలోచన వ్యక్తిగతంగా కలిగినదానికన్న, మనమంతా సంఘంగా కలిసి ఆలోచిస్తేనే ఏదైనా మార్గం గనుబడుతుంది. కాని ఇలా సంఘంగా కూడటానికిగూడా ఎన్నో ఆటంకాలున్నవి. కొన్ని మనము దెచ్చిపెట్టుకొన్నవి. కొన్ని యితరులనుండి వచ్చినవి. సంఘాలన్నా, సమాజాలన్నా, తామే ఆత్మీయులుచేస్తారు. సోదరీమణులు చాలమందితమసంఘానికిసేవజేసేస్వాతంత్ర్యం గూడా లేనివారు మరికొందరున్నారు. కాని వాటినన్నిటిని జయించి మనకు మనవ్యక్తిత్వాన్ని స్థాపించవలసిన అవసరమున్నది.

విద్యావ్యాప్తి

కనుక అన్నివిధాల మనకుపుపకరించే విద్య నేర్చికొనవలసి వున్నది. ప్రస్తుతము మన విద్యావిధానము ఏమీ బాగులేదని మీకందరికి తెలిసిన విషయమే. మనశక్తి, బుద్ధి, మనసునుండివికసిస్తుందో, దేనివలన మనకు మన పాదాలపై నిలబడేశక్తి గలుగుతుందో, దేని సహాయమువలన నితరులపై ఆధారపడకుండ, మన సమస్యలను మనమే పరిష్కారముజేసికోగలుగుతామో, అదియే నిజమైన విద్య. ఆలాంటివిద్య మనకు మనమాతృభాషద్వారా మనలనుగూడా గ్రహించేట్లు నేర్పబడాలి. విద్యవలనగాని మనస్థితిని మనము తెలిసికొనలేము.

చర్చనీయాంశములు

ఆశ్చర్యమైన ఈ సంఘటనను, మనకు మేలుకై ఉపయోగించుకొనవలసిన బాధ్యత మనయందుగలదు. మనసంఘము, ఆర్థికము, శరీరము, మనస్సు, సమాజముయొక్క స్వతంత్ర సేవను గురించియు, పాఠశాలలు, అనాథరక్షణాలయములు, వితంతు శరణాలయములు, శిక్షణాపరిశీలన, లలితకళలు, వారసత్వపాఠశాలలు, గురించియు, ఇల్లాంటివి, ఇంతకన్నా మంచిన మరెన్నో విషయములు మన సమావేశములలో చర్చింపవలసియున్నవి.

యుద్ధపరిస్థితులు

ప్రపంచచరిత్రలో ఎప్పుడూ లేనంత యుద్ధము జరుగుచున్నది. ఇలాంటి విషమపరిస్థితులలో మనము సమావేశమగుచున్నాము. ఆ యుద్ధశాలలోను, మనశేష మగుచున్న, మనపోరాటము యుద్ధకాలమున మనకిష్టులపోతున్నారు. వారికి మన శక్తికొలది సహాయముచేసే బాధ్యతగూడా మనయందు గలదు.

అధ్యక్షురాలి నిష్క్రమణ

ప్రాంతశక్తికల ప్రతిజాతి పదవిక కోరుకుంది. శక్తిని పెంపొందుచే జీవితరక్షణం కనక మనఆశయాలన్నింటికి మార్గదర్శినిగా వుండి మనవుద్యమాన్ని సక్రమంగా నడుపగల శక్తిమంతురాలైన అధ్యక్షురాలు మనకవసరము. శ్రీ సంయుక్తరెడ్డిగారు, ఈ పదవికి తగినవారు. యింగ్లీషు, ఉర్దూ, తెలుగు భాషలలో వారు మంచి ప్రవీణులు. పైగా వారు ఆంధ్ర మహిళాసంఘపు ముఖ్యస్థాపకురాలు. నాకన్నా నాకిష్టమైన సంవత్సరాలనుండి అధ్యక్షురాలుగా వుండి, తమయాజమాన్యమున వారు ఎన్నో సమస్యలకు సాంఘిక జీవనమునందు అగౌరవము గల్గింపకేసిరి. వారి నేతృత్వము, కార్యదీక్ష, మనల ముందుండేవ్యక్తులు. మీరంతా వారి యధ్యక్షపదవిని అంగీకరింపవలయునని కోరుచున్నాను.

తిరుపతి మునిసిపాలిటీ వ్యవహారములు

రాజీనామా ఇవ్వవలనని కాంగ్రెసు సభ్యులకు తాఖీదు

జిల్లాకాంగ్రెసు ఏజెంటు ప్రకటన

(స్వకీయవిలేఖరి)

చిత్తూరు, జూన్ 3:—

తిరుపతి మునిసిపల్ కాంగ్రెస్ పార్టీ సభ్యులు మైనారిటిలోనుండియు రాజీనామాలనియ్యక యుండినందువల్ల ఆంధ్రరాష్ట్ర కాంగ్రెస్ సంఘమువారు 13-5-41 తేదీలో సదరు పార్టీవారందరున్ను తక్షణం కాస్సి లర్సు పదవులకు రాజీనామాల నియ్యవలెననియు ఆ తేదివర కట్లు రాజీనామాల నియ్యనలేనివిన్ని యాజ్ఞాపించి యుండిరి. అట్లుండియు నిటీవల సదరు పార్టీవారు తమ తరఫున చేర్మను పదవికి శ్రీ యమ్. శ్రీనివాసాచార్యులుగారిని నిలిపి, యింతవరకు కాంగ్రెసు పార్టీనుంచి వదలి పోయిన నలుగురితో కలిసి వీరిని చేర్మనుగ ఎన్నుకొనియున్నారు.

సదరు పార్టీ సభ్యులలో శ్రీ యమ్. శ్రీనివాసాచార్యులుగారు తప్ప మిగిలినవారెవ్వరున్ను సత్యాగ్రహ ప్రమాణ పత్రము నింతవర కియ్యలేదు.

ఈ సందర్భము లన్నింటిని విచారించి పార్టీయొక్క బలము సందేహాస్పద మనియు, అందులోని మెంబర్లు సత్యాగ్రహ పత్రములనిచ్చువారు కారనిన్ని గ్రహించి కాంగ్రెసుపార్టీ సభ్యులెల్లరున్ను తక్షణమే తమ పదవులకు రాజీనామాల నియ్యనిచో క్రమశిక్షణ చర్య తీసుకొనబడునని ఆంధ్రరాష్ట్ర సంఘమువారు జిల్లా కాంగ్రెస్ సంఘమువారి ద్వారా తెలియపరచి యున్నారని చిత్తూరు జిల్లాకాంగ్రెసు సంఘం ఏజెంటు శ్రీ టి. కె. టి. ఎస్. ఆర్. తాతాచారిగారు తెలుపుచున్నారు.

బెజవాడలో బట్టలకొట్ల గుమాస్తాలసమ్మె

యజమానులకుగుమాస్తాలకు రాజీ కుదురలేదు

(స్వకీయవిలేఖరి)

బెజవాడ, జూన్ 2:—

బెజవాడలో బట్టలవర్తకులకు వారి గుమాస్తాలకు కొంతకాలముండి ఘర్షణ జరుగుచుండి యుద్ధకాలమునకరవు అలవన్నను ఇవ్వవలెనని గుమాస్తాలు కోరడం, బట్టలవర్తకులను శ్రీ కోటా జ్వాలానరసింహంగారు ఇందులకు అంగీకరింపక ఒక గుమాస్తాను తీసివేయడం ఆ కొట్టుదగ్గర పికెటింగు, ఇరువురు అరెస్టులు మున్నగు విషయములు పత్రికాపాఠకులకు తెలిసియే యున్నవి.

నేటిదినం బట్టలవర్తకుల గుమాస్తాలందరు పనులకు పోక సమ్మెకట్టిరి. గోప్పవర్షము కురియుచున్నను బెజవాడ పురవీధులలో గొప్ప ఊరేగింపు జరిపిరి. యజమానులతో రాజీ కుదురువరకు గుమాస్తాలు సమ్మె చేయుదురని తెలియుచున్నది.

శైవ మహాపీఠ వర్ధంతి ఉత్సవములు

గుంటూరు, జూను 2:—

శ్రీశైవ మహాపీఠం 24 వ వర్ధంతి ఉత్సవములు గుంటూరులో చలమయ్య శ్రేష్ఠిగారి సత్రమున మహామహోపాధ్యాయ శివయోగి ముదిగొండ నాగలింగశాస్త్రిగారి అధ్యక్షతను జూన్ 5 మొదలు 8 వరకు జరుపబడును.

రోహిణికార్తెలో వర్షాలు

(88)

ఉభయగోదావరిజిల్లాలలో కుంభవర్షములు

రైతులకు ఇబ్బంది కలుగవచ్చునను సూచన

[మా విలేఖరులవద్దనుండి]

ఏలమంచిలి

ఏలమంచిలి, జూన్ 2:—

రోహిణికార్తె అయినప్పటికి ఇచ్చట కొద్దిగ వర్షము కురియుచున్నది. (స్వ. వి.)

విశాఖపట్నం

ఈపట్టణమున యిటీవల యెండలు తీవ్రముగా నుండినను గత మూడుగోజులనుండి ఆకసము రాత్రిబగళ్లు మేఘావృతమై వర్షించుచున్నది. (స్వ. వి.)

రాజమండ్రిలో కుంభవర్షము

రాజమహేంద్రవరము, జూను 2:—

శుక్రవారము రాత్రి రాజమండ్రిలో ఎడతెగని వర్షము కురిసెను. నిన్నసాయంత్రము కొంచముసేపు వర్షము తగ్గెను. ఈనెల 1, 2, 3 తారీఖులలో మొత్తము కొలత 0-62, 3.98, 2.7 అంగుళములని తెలియుచున్నది. (స్వ. వి.)

కాకినాడలో కుంభవర్షము

కాకినాడ, జూన్ 2:—

శనివారం రాత్రి 2 గంటలకు ఆకాశము కారుమబ్బుపట్టి ఉఱుములు మెఱుపులతో పెద్ద ఆర్భాటముగా వర్షము ధారాపాతముగాపడినది. నిన్న (ఆదివారం) ఉదయమునకు రెండు అంగుళములన్నర వర్షము పడినట్లు తెలిసినది. నిన్నటి నుండియు ఏకధారగా నేటి యుదయమువరకు కురిసిన వర్షము సుమారు 20 అంగుళములు. యీ మధ్యాహ్నము 12 నుండి తిరుగుతుపారుపు వర్షము ప్రారంభమై కురియుచున్నది. ఆకాశము తెరపి లేకుండ మబ్బులు చేరుచున్నవి. రోడ్లుకోసుకుపోయినది. తారురోడ్లు గుంటలయిపోయినవి. (స్వ. వి.)

పాలకొల్లు

జూన్ 2:— ఈ సంవత్సరము రోహిణీ కార్తె రెండవ పాదంలోనే జిల్లాప్రాంతములలో అమిత వర్షాలు కురిసినవి. 31-5-41 తేదీ సాయంత్రంనుంచి యిప్పటివరకూ ఆకాశము కారుమబ్బులతోవుంటూ సూర్యరశ్మి ఏనా కాన్పించక ఎడతెగని వర్షము కురుస్తూంది. ఇంతవరకు దాదాపు 10 దుక్కుల వర్షము పడినది. ఇప్పటికే వరిపండించేపొలములో వర్షపునీరు బాగా నిలిచివది. ఈ వర్షపు నీరుతోనే పొలములుదున్ని ఊడ్పులు ప్రారంభించుకొనడము రైతులకు ముఖ్య తరుణము.

కాని జూన్ 15 తేదీలోగా ఊడిస్తే పినాట్టీపన్నులకు లోనుకావలసి వస్తుందని రైతులు భయపడుచున్నారు. ఈ తరుణము దాటపెట్టుకొన్నచో పొలములు మురుగెత్తి పోవడము పంట నష్టము కలగడము సంభవించవచ్చునను చున్నారు. (స్వ. వి.)

భీమవరం

భీమవరం, జూన్ 3:—

యీమండు వేసవిలో యీచుట్టుపట్ల నిన్నరాత్రినుండియు కనరుపట్టి అమితవర్షం కురిసి జలమయముజేసి వైచినది. వర్షము యింకను కురియుచునేయున్నది. యిప్పటికీ తెరిపిని కలుగజేయు సూచనలు ఏమాత్రము అగుపించుటలేదు. ఇప్పటికి సుమారు 4 దుక్కుల వర్షము కురిసింది.

నరసాపురము

నరసాపురం, జూను 2:—

నిన్నసాయంత్రము మధ్యాహ్నమయము అయిన తోడనే మబ్బుకారుకమ్మి పెద్దవాన కురిసినది. తిర్గి ఆమబ్బు విడకుండా మరొక రాత్రివేళ పెద్ద వానకురిసినది. ఈరోజు ఉదయమునకు కూడా మబ్బులద్గలేదు.

బెజవాడ

బెజవాడ, జూన్ 3:—

బెజవాడలో నిన్నటి దినమంతయు పెద్ద వర్షము కురిసినది. (స్వ. వి.)

గుంటూరు

గుంటూరు, జూను 2:—

గుంటూరులో నిన్నటినుండి వానలు కురియుచున్నది. యిప్పుడుకూడ ఆకాశము మేఘములచే ఆవరింపబడినది. ఈ రాత్రి కూడా వర్షము రావచ్చునని చోచుచున్నది. (స్వ. వి.)

శ్రీ విస్సా అప్పారావు పంతులుగారు

యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాలు పదవికి రాజీనామా

విశాఖపట్నం, జూన్ 2:—

ఆంధ్రాయూనివర్సిటీ కాలేజిల ప్రిన్సిపాలుగారగు శ్రీ విస్సా అప్పారావుపంతులు యమ్. ఏ. యల్. టి. గారు ఇటీవల ఏవో కొన్ని వ్యక్తిగత కారణాలవల్ల తమపదవికి రాజీనామా నొసంగినట్లును, సదరు రాజీనామాను సిండికేట్ మీటింగులో ఆమోదించినట్లును, యూనివర్సిటీలో ఫిజిక్సుప్రొఫెసర్‌గానైన శ్రీ యస్. భగవంతం, యమ్. యస్. సి. గారిని తాత్కాలిక ప్రిన్సిపాలుగా నియమించినట్లును, యూనివర్సిటీలో ఇండియన్ హిస్టరీ రీడర్‌గారగు శ్రీ గుత్తి వెంకట్రావు, యమ్. ఏ, యల్. యల్. బి. గారు, ప్రిన్సిపాల్‌గారి అసిస్టెంటుగా నియమింపబడినట్లును యాధీయైనవార్త తెలియుచున్నది. (స్వ. వి.)

నాపెళ్లాముచేత నాకు మనోవృత్తి నిప్పించండి

నాభార్య నన్ను చావగొడుతువుంది

కొలంబోకోర్టులో పిటిషను

కొలంబో, మే 31:—

సింహళంలో కొలంబోలో ఎస్. హెచ్. ఎల్. పెరేరా అనే అతడు తన భార్యచేత తనకు మనోవృత్తి నిప్పించగోరుతూ యీవాళ కొలంబో విజ్ఞప్తుల కమిషనరుకోర్టులో యీలాగు పిటిషను పెట్టారు.

"నేనిదివరకు సిటీక్లార్కుగా పనిచేశాను. నాకు నెలకు 125 రూపాయలు జీతమిచ్చేవారు. నా కిప్పు డాపనిపోయింది. నా పని పోయినరోజు నాభార్య నాదవడ వాచేలాగు నిక్కిలి గట్టిగా లెంపకాయలు కొట్టింది. అప్పటినుంచీ నాపెళ్లాం నన్ను కొడుతూనే వుంది. నా పెళ్లాంచేత నేను దెబ్బలు తింటున్నానని కోర్టులో చెప్పుకోవడం చాలాఅవమానకరమని నేనెరుగుదును. నాకీ దెబ్బలు తప్పేదారి కనబడనందున విధిలేక చెప్పుకుంటున్నాను. నా భార్య చాలాధనవంతురాలు. ఆమె వక వీలునామాసింది. దానిలో నాకు పదివేలరూపాయ లియ్యవలసిందని వ్రాసింది. నాకిప్పుడు నాభార్యచేత నా జీవనోపాధికి మనోవృత్తి నిప్పించగోరుతాను. (అ. ప్రె.)

చీరాలలో సూర్యరశ్మిలేదు

చీరాల, జూన్ 2:—

నిన్న ఈరోజు చీరాలలో మబ్బుగా యున్నది. సూర్యరశ్మిలేదు. వర్షపు చినుకులుపడుచున్నవి. గతరాత్రి పెద్దగాలితో కూడిన వర్షముకురిసినది. రోహిణీ కార్తె ఈ విధముగా నడుచుచున్నది. (స్వ. వి)

ఒంగోలు

జూను, 3:— ఈ సంవత్సరం రోహిణీ కార్తె 3 వ పాదమంతయు అనగా గత 4 రోజులు ఆకాశమంతయు మేఘావృతమై రాత్రింబగళ్లు సన్నని వర్షపుతుంపరలు పడుచు కాలము చల్లగడిచిపోయినది. (స్వ. వి.)

వర్షంవల్ల ఎస్. ఐ. రైల్వేలో గళ్లు పడుట

రైల్వే అధికారుల ప్రకటన

మదరాసు, జూన్ 3:—

వర్షాలు మిక్కిలి హెచ్చుగా కురియడం వల్ల సౌతు యిండియను రైల్వేలో మోట్టపాలెం పోరనూరు రైలుస్టేషనులకు మధ్య నలుబాటుకు గళ్లుపడ్డాయి. రేపటినుంచి యీ గళ్లవద్ద 13, 14 మలబారు ఎక్స్‌ప్రెసు రైలుయినుల ప్రయాణికులను 701, 702 రైలుయినుల ప్రయాణికులను గళ్లకు ఆవలనున్న రైలుబళ్లలోకి మారుస్తారు. పోరనూరు కొచ్చి హార్బరు జెంక్షనులో పోల్లూరుకు పుదుకడుకు మధ్య కలిగినగండిసద్దకూడా మలబారు ఎక్స్‌ప్రెసుతో సంబంధంగల రైలుయిను ప్రయాణికులను కూడా యీలాగు మారుస్తారు" అని తిరుచునాపల్లి జంక్షను నుంచి ఎస్. ఐ. ఆర్. ఫీఫు ట్రాన్సపోర్టు మను సూపరింటెండెంటు యీ వాళ్ల తంతి వార్తను పంపాడు. (అ. ప్రె)

విశ్వమత సమ్మేళన సభ

విశ్వమానవప్రేమ విశ్వమానవసేవ

అలహాబాదు, జూన్ 3:—

నిన్నను షోలాపూరు బర్సీలో పండిత సుందరలాలుగారి అధ్యక్షతక్రింద అఖిలమతాల ప్రతినిధులసభ జరిగింది. భారత సాంఘిక్యసమాజంవారు దీనిని యేర్పాటుచేశారు. "ప్రపంచంలో అనేక మతాలు వున్నప్పటికి వాటికన్నిటికి మూలాధారమైన సత్యం ఒక్కటే అని ప్రజలందరు తెలుసుకోవలెను. అన్ని మతాలను సమానంగా గౌరవించవలెను. విశ్వమానవ ప్రేమ, విశ్వమానవ సేవ పీటినే అన్ని మతాలూ ముఖ్యంగా బోధిస్తూవున్నాయి. పూజావిధానాలు, ఆచారాలు, పద్ధతులు మొదలైన వాటిలో మాత్రమే తేడాలు వున్నాయి. ఇవన్నీ అప్రధానములు ఆయాదేశాల పరిస్థితులను బట్టి ఏర్పడ్డవి. హిందూమత గ్రంథాలలోను ఇస్లాం మత గ్రంథాలలోను ఏకాభిప్రాయమునే వెల్లడించే వాక్యాలు చాలా వున్నాయి.— అని సభలో సుందరలాలుగారు చెప్పారు. (అ. ప్రె.)

పౌరీ నాయకుల సభ

బీహారు నాయకులకు ఆహ్వానం

పాట్నా, జూన్ 3:—

జూలైనెలలో జరుగనున్న పార్టీ నాయకుల సభకు ముఖ్యంగా రావలసిందని సర్ జగదీశప్రసాదుగారు బీహారులో సర్ సుల్తాను అహమదు, పి. ఆర్. దాసు, డా॥ సచ్చిదానందసింహా, కె. పి. ఎస్. సింహ, ఎం. ఎల్. ఏ, రాయిబహదరు శ్యామనందనసాహీ, ఎం. ఎల్. సి. గార్లు మొదలైనవారికి ఆహ్వానాలను పంపారు. (అ. ప్రె)

ఆచార్యనరేంద్రదేవుగారికి జయిలులో జబ్బుగావుండుట

బొంబాయి, జూన్ 4:—

"ఆచార్యనరేంద్రదేవుగారికి ఆగ్రాజయిలులో జబ్బుచేసింది. అతనిని ఎక్స్‌రేపరీక్ష నిమిత్తం వకహాస్పిటలుకు మార్చారు. అతని స్థితి ఆందోళన కరంగా వుంది." అని భారతి కాంగ్రెసు సోషలిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి పురుషోత్తమదాసు త్రికందాసుగారు మాకు వ్రాశారు. (యు. ప్రె.)

మాతృభూమిపత్రిక ప్రకటింపబడదు

బొంబాయి, జూను 3:—

బొంబాయిలో మాతృభూమి అనేపేరుతో సుజరాతీభాషలో ఒక దినపత్రిక వెలువడుతూవుంది. బొంబాయిలోను, అలహాబాదులోను జరుగుతున్న హిందూముస్లిం కొట్టాటలకు సంబంధించిన వార్తలను యీపత్రికలో ప్రకటించగూడదని యీ మధ్యనే రాష్ట్రీయ దొరతనంవారు ఉత్తరవుచేశారు. అందువల్ల రేపటినుంచి యీ దినపత్రిక వెలువడదని పబ్లిషరు తెలియజేశాడు. (అ. ప్రె.)

రత్నగిరిలో వర్షసూచనలు

రత్నగిరి, జూన్ 3:—

బొంబాయి రాజధానిలో రత్నగిరిలో ఆకాశం మబ్బులతో నిండివుంది. ఆగ్నేయం నుంచి తీవ్రమైన తుఫానుగాని వీస్తూవుంది. సముద్రం మిక్కిలి వడిదుడుకుగావుంది. ఈ వాళ ప్రొద్దున్న కొద్దిగా చినుకులవాన కురిసింది. గాలి స్తంభించింది. ఉక్కదనం అధికమయింది. (అ. ప్రె.)

రూ 4/8 ఆఖరుతరుణము—ఒక్కొక్క గడియారము రూ 4/8.



క్రొత్తడిజైనులు, 6 సంలు గ్యారంటీ. క్రోమియం కేసులో రూ 4/8. 10 సంలు గ్యారంటీ. 7 జూయల్సు గోల్డుగోల్డు ప్లేటెట్ గడియారం రూ 6/8 లు. ప్యాకింగు తపాలాఖర్చులు రూ 0-10-0. 1 Safety razor, 1 Brush and 1 Soap will be given as free with each watch. ఒకసారి 3 గడియారములకు పోస్టేజి ఉచితము. 6 గడియారములకు ఒక చేతిగడియారం ఉచితము. గడియారం నెంబరును వ్రాయుడు. పనిచేయనట్లు 7 రోజులలో నిరూపించిన ఖరీదువాపసు. క్వాటలాగు ఉచితము.

Calcutta Clock Co. P. B. No. 12203 Calcutta. (S.CE 396)

నెలకు రు 350/- లు సంపాదించుడు

అదృష్ట దేవత మిమ్ము పిలచుచున్నది

నెలకు రు 350/- లు సంపాదింపవలెనని మీకు కోరికయున్నచో మా శుద్ధమైన అమెరికన్ న్యూగోల్డు యేజన్సీ తీసికొనుడు. ఈ బంగారము గీటురాయి మీద అసలు బంగారువలె నుండును. అసలుబంగారువలె బిళ్లలుగాను తీగెలుగాను సాగకొట్టవచ్చును. రంగుమారదు. దీనితోచేసిన ఆభరణములు మార్దవగలవు. ఏజన్సీకి ఆభరణముల క్యాటలాగునకు వ్రాయుడు. 4 తులాలు అమెరికన్ న్యూగోల్డు, ఒకజత గాజులు, ఒకజత చెవుల పోసులు, ఒక బొంబాయి ఫ్యాషను నమూనాగా పంపబడును. చురుకుదనము పలుకుబడిగల యేజంట్లకు అన్ని సౌకర్యములు సంగబడును. వెంటనే యేజన్సీ మరతులకు వ్రాయుడు.

AMERICAN NEW GOLD COMPANY
Post. Box. 61 (A. P. D.) LAHORE.

ROYAL INDIAN NAVY

రాయల్ ఇండియన్ నేవీ

రాయల్ ఇండియన్ నేవీలో యీక్రింద తెలుపబడిన బ్రాంచీలలో ఖాళీలు కలవు. బ్రిటిష్ పౌరులు మాత్రమే దరఖాస్తు చేయవలయును.

యోగ్యతలు, జీతములు.

నీమెన్ మరియు స్టోకర్లు: వయస్సు 17½–24 సంలు. అభ్యర్థులు పర్సంటేజీలలోను, యావరేజీలలోను మరియు యేరియాలలోను, చిన్నలెక్కలను చేయగల్గి ఇంగ్లీషుగాని హిందూస్తానీగాని వ్రాయను జదువను నేర్చియుండవలయును. జీతము నెలకు రూ 20/- లతో ప్రారంభించి రూ 85/- ల వరకు హెచ్చింపబడును. (దిగువ గమనింపును చూడుడు.)

రైటర్లు: 17½–26 సంలు. మెట్రిక్యులేషన్ గాని లేక సీనియర్ కేంబ్రిడ్జి గాని లేక వీటికి సమానమయిన పరీక్షయందుగాని ఉత్తీర్ణులయి యుండవలయును. నిముసమునకు 40 మాటలు తప్పులులేకుండ టైపు చేయగల్గియుండవలయును. జీతము నెలకు రూ 40/-లతో ప్రారంభించి రూ 100/-ల వరకు హెచ్చింపబడును. (దిగువ గమనింపును చూడుడు)

స్టూవార్డ్సు: వయస్సు 17½-26 సంలు. అభ్యర్థులు ఇంగ్లీషులో 6-వ తరగతియందు ఉత్తీర్ణులయి యుండవలెను. జీతము నెలకు రూ 20/- లతో ప్రారంభించి రూ 100/- ల వర్కు హెచ్చింపబడును.

ఆఫీసర్ల వంటవాడు: వయస్సు 17½-26 సంలు. అభ్యర్థులు చదువుకొనియుండవలయును. యూరోపియన్ ఆహారములను తయారుచేయగల్గునట్లు యోగ్యతాపత్రములను చూపవలయును. జీతము నెలకు రూ 30/- లతో ప్రారంభించి రూ 85/- ల వరకు హెచ్చింపబడును.

గమనింపు – వారంటురాంకు: నిర్ణయింపబడిన అభ్యర్థులు వారంటురాంకువరకు ప్రమోషనుకు అర్హులై యుందురు. జీతము నెలకు రూ 130/- లు మొదలు రూ 270/- ల వరకు యివ్వబడును. మరియు రోజునకు రూ 2/-లు బత్తె మివ్వబడును.

అలవెన్సులు: పైన తెలిపిన జీతములేటు మాత్రమేకాక క్రింద చెప్పబడిన అలవెన్సులుకూడ నివ్వబడును.

(1) మంచి నడతకు: (4 సంలు మొదలు 12 సంల వరకు సర్వీసు చేసినవారికి) నెలకు రూ 2/- మొదలు రూ 4/- ల వరకు యివ్వబడును.

(2) కొన్నినిబంధనలమీద పనిచేయుచున్న రేటింగులకు మరియు వారంటు ఆఫీసర్లకు బయటపనిమీద వెళ్లినగాని, బత్తాక్రిందగాని, ఎక్స్ట్రా డ్యూటీ చేయవలసివచ్చినప్పుడుగాని, బత్తెములకుగాని నెలకు అధికముగా రూ 2/- లు మొదలు రూ 40/-ల వరకు యివ్వబడును.

(3) ప్రత్యేకముగా అర్హతలుసంపాదించిన రేటింగులకు నాన్‌పబ్ స్టాటిటివు పేర్కింది దిగువ తెలిపినప్రకారము యివ్వబడును.—నీమెన్ రూ. 14/- స్టోకర్లు రూ. 4/-

మామూలు షరతులు

ఎక్‌రోల్‌మెంటు కాలపరిమితి 10 సంలుము.
యూనిఫారం ఉచితముగా నివ్వబడును, అప్‌కీప్ అలవెన్సు యివ్వబడును.
మాంసాహారము ధారాళముగా నివ్వబడును.
కెలవులు బాగా యివ్వబడును.
మిగతా వివరములకు ఉత్తరములద్వారాగాని లేక స్వయముగాగాని, యీ క్రింది అడ్రెస్సునుండి తెలుసుకొనుడు.

THE COMMANDING OFFICER,
R. I. N. Depot,
BOMBAY.

జన్మనిగ్రహం

స్త్రీ పురుషులు అమెరికా రబ్బరు తొడుగులు వాడుదు. సుఖజాడ్యములు అంటవు. గర్భంకాదు. సౌఖ్యానికి లోటులేదు. స్త్రీలకి రు.1/8/- పురుషులకు 6 పెట్టెరు 2/-
Dr. A. కనకరాజు, చికాకోల్.

ఆంధ్రబ్యాంకు లిమిటెడ్

సీజన్ డిపాజిట్లు

సం॥కు 3¾%
వడ్డీ చొప్పున 3 నెలలకు తీసుకొనబడును.
ఇతర వివరములు
హెడ్ ఆఫీసుకుగాని బ్రాంచీలకుగాని వ్రాసిన తెలుసుకొనగలరు.

ఇరాకు యాత్రికులు

చెన్నపురి, జూన్ 4:—

ఇరాకులో పరిస్థితులు క్రమముగ చేదమగు ఇరాకుబోవు యాత్రికులు తమ యాత్రను ప్రస్తుతము విరమింప వలసినదని కోరుచున్నారు. శాంతిపరిస్థితులు నెలకొనుటతో ప్రజలకు తెలియజేయబడును.

గవర్నరు యుద్ధనిధి

చెన్నపురి, జూన్ 3:—

గవర్నరు యుద్ధనిధి నేటివరకు 1,11,78,424-9-0 వరకు చేరినది.

Printed & Published by S. Sambhu Prasad, at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty St., Madras.